ధ్రువజ్యోతి

★

శరచ్చంద్ర చట్టోపాధ్యాయ్

★

వెరైటి ఏజన్సీస్ వారి
అరుణ ప్రచురణలు
గవర్నరుపేట : బెజవాడ

2

ప్రథమ ముద్రణ 1917

బెంగాలీ మాతృక

అనువాదం

సూరి

వెల రు. **1—8—0**

శ్రీ అజంతా ఆర్టు ప్రింటర్సు Q. H. K. 58-500 Copies.

బెంగాలీలో ఇంకను పుస్తకాకృతిలోకి రాక పత్రికల్లో సీరియల్ గా ప్రచురితమయిన ఈ నవలపేరును మాకు సూచించిన బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రి గారికి కృతజ్ఞుడను.

కంభంమెట్టు సత్యానారాయణరావు
ప్రకాశకుడు

41

అరుణ ప్రచురణలు

సంపాదకుడు

కంభంమెట్టు సత్యనారాయణరావు

5

ప్రియురాలిచెంత తియ్యటి చిటికెడు [illegible] కన్న [illegible] మనసు పక్షం వహించినా దేనికైనా ఉంటుందంటే శ్రీనాథ్ ఒప్పుకోడు. అందుకనే [illegible] చేసినప్పుడు మాధవి గదిలోకెళ్ళగానే, నవ్వుతోనో అరాంగానో ఆమెను కోపం రప్పించకుండా విడిచిపెట్టేవాడు కాదు. మళ్ళీ దానికి మాధవి అనుభవాలతో సహా ఏ పనులున్నా బదులు తీర్చుకునేది. తన భార్య ఎప్పుడూ శృంగారంగా అందంగా అలంకరించు కుని కనిపిస్తూఉండాలని అభిలాషపడేవాడు శ్రీనాథ్. అందుకే మాధవి ఒక ప్రొద్దుటిగానే తన అలంకరణ విషయంలో మరీ అశ్రద్ధ కనబరుస్తున్నాడేమో? చక్కగా ఉతికి తెచ్చిన చీరెలయినా — పనికోసం [illegible] తీసు కుని ధరించేది కాదు. ఇలా వాదోపవాదాల్లో ఆ [illegible] సుఖంగానే గడిచిపోతున్నాయి.

ఇలా [illegible] ఒకనాటి ఉదయం [illegible] ఆమెను [illegible] ప్రవర్తించినప్పుడు, శ్రీనాథ్ — భార్యకు పనుల్లో కాస్త సహాయంగా ఉండేందుకు — ఒక వంటమనిషిని, ఒక దాసీదాన్ని కుదిర్చాడు. మాధవి ఒక్కరోజులోనే వాళ్ళని వెళ్ళగొట్టింది. తర్వాత ఒక్కతే చెమటలు కార్చుకుంటూ, జుట్టు పడిపోతున్న ముడివేసుకొంటూ, పొయ్యి దగ్గర పని చేస్తున్నప్పుడు గది ఎదురుగావచ్చి నిలబడ్డ శ్రీనాథ్ సహజంగా కొంచెం విస్తుపోయి, "ఇదేమిటి నువ్వా? నువ్వు ఎందుకు? వంటవాడు ఎక్కడికెళ్ళాడు?" అని అడిగాడు.

మాధవి మరికొంచెం పెంకితనంగా "ఎందుకండీ? నాకేం జాతి పోయిందనుకున్నారా?" అన్నది.

[illegible] ఆమె బుగ్గమీద ఒక్క చిటికెవేసి, [illegible] కంఠస్వరంతో "అంతే — లేకపోతే జనం ప్రొద్దుటనే వంట బ్రాహ్మణ్ణి పెట్టటం దేనికి?" అన్నాడు.

మాధవి కొంచెం అమాయకురాలిగా "అదేమో నాకు తెలియదు! అయితే మనకి చేసేవారెవరో చెప్పండి. ఇవాళికి ఎలాగో అలా [illegible] రేపు ఓ పాతికరూపాయలు అపరాధం చెల్లించుకుని, మళ్ళీ పోయిన జాతిని తెచ్చుకోండి!" అంది.

నిశీథ్ నవ్వుతూ—"అలా చెప్పు, నువ్వే అతణ్ణి వెళ్ళకొట్టావు. కాని ఇంత శ్రమ ఎలా పడగలవు? విశేషించి నువ్వు ఆ పాకలోకి ధూళిలోకి వెళ్లటం నా కేమాత్రం ఇష్టంలేదు" అన్నాడు.

"ఓహో! నల్లపడిపోతానేమో అనా? అంతేకదూ?"

నిశీథ్ నవ్వుతూ—"అవును అదే. నువ్వు కదలకుండా కూర్చుందూ! నా ప్రక్కన విసనకర్ర తీసుకుని విసురుతూ" అన్నాడు.

మాధవి త్వరితకంఠంతో — "అయితే చూడండి. మీరూ ఒక పని చెయ్యండి. నౌకరును ఒకణ్ణి పెట్టుకున్నారంటే మీ బదులు అతడే ఆఫీసుకు వెళ్లి వస్తూ ఉంటాడు" అంది.

" ఊఁ ఇంకా?"

"మీరు నా ప్రక్కన కథలూ, కబుర్లూ చెబుతూ కూర్చోండి. రోజల్లా ఎండనకా, వాననకా శరీరాన్ని శ్రమపెట్టాల్సిన అవసరం ఉండదు."

"ఛా, పిచ్చిదానా! నేను మగవాణ్ణి!"

"నేను ఆడదాన్నన్న సంగతికూడా కొంచెం గుర్తుంచుకోండి మహాశయా! ఎవరికి ఎందులో ప్రవేశం ప్రావీణ్యం ఉంటుందో, అందులో ఇతరులు జోక్యం కలిగించుకోవటం అన్యాయమే కాదు—పాపంకూడా"

"నాది పొరపాటయింది దేవిగారూ! మీకెంత సరదాగా వున్నా ఆ పాకలోకివెళ్లి ఎక్కడ రోగం తెచ్చుకుంటారో అని నా మనవి" అన్నాడు.

భోజనమయాక భార్య చేతిమీద నీళ్లుపోయటం చూసి, "అసలు సంగతేమిటి? ఆ దాసీముండనికూడా వెళ్లకొట్టావా ఏం?" అని అడిగాడు.

మాధవి నవ్వుతూ "ఆ మొద్దుముండ చాకిరీ చెయ్యలేని భయంతో పారిపోయింది" అంది.

నిశీథ్ తువాలా అందుకుని, చేతులూ, మూతీ తుడుచుకుని పక్కమీద కూర్చుని తాంబూలం నములుతూ "సరే కాని అసలు ఏం జరిగిందో చెప్పు ముందు. ఇవన్నీ తర్వాత—" అన్నాడు.

"ఉండండి, భోంచేసి వస్తాను" అంటూ భర్త వేసిన ప్రశ్నకు సమాధానం ఎగగొట్టి పారిపోయింది మాధవి. కాని మళ్లీ అయిదునిముషాలకల్లా ఎఱ్ఱబడ్డ ముఖంతో దగ్గరకువచ్చి నిలబడింది. నిశీథ్ ముఖంమీదికి గాంభీర్య

మేసూ ఒకటి తొంగిచూచిపోయింది. "భార్యను ఇంత దాసీభావంతో చూడ లేను మాధవీ ! క్షమించు" అన్నాడు నిశీథ్.

మాధవి ముఖం చిన్నబుచ్చుకుని మెల్లగా అక్కడినుంచి వెళ్ళిపోయింది. ఒకగంటపోయాక మళ్ళీవచ్చి చూసేసరికి నిశీథ్ కలవరంగా ఒకచోటనే కూర్చోక గది నాలుగువైపులా తిరుగుతున్నాడు. భార్య దగ్గరకురాగానే అత్యంత కరుణతో—"కాదు కాదు మాధవీ ! నిన్ను ఇంత హీనదృష్టితో చూడలేను" అన్నాడు.

మాధవి ముఖంతిప్పుకుని—"ఏమయితే యేం? బుర్ర బాగా వేడెక్కిన మనిషి" అంది.

నిశీథ్ చంచలకంఠంతో "నువ్వు గ్రహించలేవు మాధవీ! ఇందువల్ల నాకు—"

మాధవి ఆ మాటకు అడ్డువచ్చి, "నేనూ నా మనస్సులోని సంగతి చెబుతా వినండి. మన ఇద్దరి సంసారం మధ్యలోకి ఇతరు లెవరైనావచ్చి తల యెత్తుకుని నిలబడితే నేను సహించలేను. దాసీదీ వద్దు, నౌకరూ వద్దు. నేను మిమ్మల్ని సంపూర్ణంగా నావారిగానే కనిపెట్టుకునిఉంటా" అంది.

భర్త నిరుత్తరుడై భార్య ముఖంకేసి కాస్సేపు అలానేచూస్తూ నిలబడి, "కాని ఇది మరీ చాదస్తం మాధవీ ! నీమల్లైన దాసీలూ, నౌకర్లూ మన లాగా జేపిల మధ్యకువచ్చి తలయెత్తుకుని నిలబడతారా?" అన్నాడు.

మాధవి కంఠంలోకి దార్ఢ్యంతెచ్చుకుని, "నిలబడగలరు. మీ ప్రతి చిన్న పనుల్లోనూ జోక్యం కలిగించుకునేవాళ్ళు—నా ఎదుటికివచ్చి సవతిపోరు పెట్టగలరు. అది ఇతర - ఆడవాళ్ళెలా సహిస్తారో నాకు తెలియదు. కాని నేను మాత్రం సహించలేను" అన్నది. నిశీథ్ ఈసారి నవ్వాడు. "అన్నిపనులూ తను చేతిమీదుగానే చేసుకోవాలని ప్రయత్నిస్తుంటే - మానవుడికి ఇక ప్రాణాలు దక్కవు."

మాధవి "పురుషులింత అసమర్థులన్నమాట నిజమే" అన్నది.

2

"సరేకాని మీరిటీవల క్లబ్బునుంచి ఇంటికివస్తూనే తప్పించుకుని తప్పించుకుని తిరుగుతున్నారు; దాని అర్థమేమిటో చెప్పండి?"

"చిన్నప్పటినుంచీ ఉంటున్న సఖుడికి ముసలితనంవచ్చినా వెగటుపుట్టకుండా మరింత ఆదరం కలుగుతూవుండటానికి దాన్లోవున్న అంతర్యం ఏమిటో చెప్పు మాధవీ?"

మాధవి ముఖంచిన్నబుచ్చుకుని "పోండి; అలా అంటా రేమిటి? మీరు ముసలివారయ్యారా యేం మహా?" అంది.

నిశీథ్ నవ్వుతూ "నీ భర్తకు ముసలితనాన్ని అంటకట్టడం నీ కేమాత్రం ఇష్టం లేకపోయినా—వయస్సు ఊరుకుంటుందా మాధవీ! జీవితంలో ఒక్కొక్క అడుగే ముందుకుపడినకొద్దీ వయస్సూ పెరుగుతోంది" అన్నాడు.

మాధవి ముఖంతిప్పుకుని, "ఆఁ అవేంమాటలండీ? ఈ వయస్సుకే ముసలివాళ్ళవుతారా మానవులు?" అంది.

"అవుతారు మాధవీ! మన జీవితాలముందర ప్రపంచం ఇలా క్షణక్షణమూ ముందుకుపోతూంటే—దాని చంచలగమనం చివరన నిలబడి మానవుడు తానింకా యువకుణ్ణే అని అనుకోకూడదు" అన్నాడు మాధవి ఈ అప్రియమైన సంభాషణను కప్పిపుచ్చటానికి—"ఆ మనీష్ చేసే గందరగోళంతో నాకు మహా గంగ వెర్రులెత్తుతున్నాయి. శూన్యగృహానికి గృహిణిని అయిన నేనే మీకు ప్రతిదానికీ అడ్డుపడుతున్నానని అంటూవుంటారు. ఇంట్లోవాళ్ళే ఇల్లా అంటున్నప్పుడు ఇక మీ బంధువులుమాత్రం ఇలా అనరాయేమిటి—నాకు తెలియక అడుగుతాను?" అన్నది.

నిశీథ్ గంభీరంగా "ఈ మాటల్లో యథార్థం ఎంతో లేదని వాళ్ళతో వాదించి ఒప్పించగలనులే" అన్నాడు.

"పూర్తిగా నిజం లేకపోయినా—ఇందులో కొంతయినా నిజంవుందని అందరూ ఒప్పుకుంటారు. చూస్తున్నానుగా! మీ మేనత్త వెళ్ళిందగ్గర్నుంచీ

మీరు ఇక ఆనందంలో మునిగి తేలుతూ, మీరు స్వయంగా సాధించిన స్థానం ఇంక మరి ఏ పాతాళానికి పోయిందో - దాన్ని గురించి తెలుసుకోవాల్సిన అవసరమున్నదా అయినా ఆలోచించటం మానేశారు"

నిశీథ్ ప్రఫుల్లమైన చిరునవ్వు పెదవులమీదికి తెచ్చుకుని, "అందుకనేగా నిన్నిప్పుడు ద్వారపాలికా ఉద్యోగంలో నియమించాను" అన్నాడు.

ఆంతర్యంలో ఉన్న సంగతేమిటో బయటపడలేదు - కాని కళ్లలోనూ, ముఖంలోనూ మాత్రం కోపమయితే వ్యక్తమయినమాట నిజమే - కాని ఈ అసలు - నటనలమధ్య ఆత్మగోపన ఎంతవరకు సఫలమయిందో మాత్రం తెలియలా.

"బంధుకోటిదగ్గర ఈ సంగతులన్నీ ఎత్తి మీరెంతైనా ఆనందించవచ్చు. కాని, నా దృష్టితో చూసేటట్టయితే అంత వ్యథా రక్తం పైకి ఉబికి వస్తుందని కూడా తెలుసుకోండి"

ఆమాట అక్కడితో ఆపేసి, ఆమె గబగబా అక్కడనుంచి వెళ్లిపోయింది. ఒక్కక్షణం ఆశ్చర్యంతో ఆమె వెళ్లిపోయిన శూన్యస్థానం వైపుకే కళ్లార్పకుండా చూస్తూ ఉండిపోయి, తర్వాత మెల్లిమెల్లిగా వీధివాకిట్లోకవచ్చి నిలబడ్డాడు నిశీథ్. తమ సంఘంలోని కొంతమంది సహచరులను వెంటబెట్టుకొని వచ్చి మనీష్ సరీగ్గా ఆసమయంలోనే వీధివాకిట్లోంచి "నిశీథ్ అన్నయ్యా! ఇట్లో వున్నావా?" అని పిలుస్తున్నాడు.

నిశీథ్ నెమ్మదిగా తలుపు గడియతీసి, ఫిర్యాదుచేస్తున్నట్లు "నీ ఉద్వేగం ఏమిటి మనీష్! నన్ను చివరకు ఊళ్లోంచి వెళ్లేట్లుచేసి వదిలి పెడతావా ఏం?" అన్నాడు.

"అదెటూ నీ చేతులు మీదుగానే జరుగుతోంది అన్నయ్యా! నా సాహాయ్యం తీసుకోవాల్సినంత అవసరం ఉండదు. ఎటువంటిదైనా చూడు. ఎంతటి చిన్న అన్యాయమయినా ఉండేది అది నీ యుక్తికి లొంగిపోవాల్సిందే. చెబుతున్నాముగా - ఒకవేళ ఇదే నీమనస్సులో ఉంటే నిరపరాధులైన ఇంత మంది అమాయకులమీద పెత్తనం చెలాయించటంలో సిగ్గెందుకు?"

నిశీథ్ నవ్వుతూ "ఇంట్లో బయట కూడా మీరిలా ఫిర్యాదు భారం నెత్తిన వెయ్యాలనుకుంటే - నా తల కాపాడుకోవలసివస్తుంది" అన్నాడు.

మనీష్ సమాధానంగా ఒకటి రెండు సార్లు దగ్గి, "మంచిది; ఆమాత్రం గ్రహించావంటే నేచెప్పేదంతా విను బుద్ధిమంతుడిలాగా. ఈసారి గంగా సాగరోత్సవభారం నువ్వు మీద వేసుకుంటావా?" అన్నాడు.

నిశీథ్ విరక్తితో "ఆ తుక్కువాళ్లంతా నాకెప్పుడంత నచ్చరు లేపోనిద్దూ" అన్నాడు.

మనీష్ గంభీరంగా "నువ్వు ఇప్పుడు ఊఁ అన్నావంటే వాళ్ల సంఘాన్ని ఇప్పుడిక్కడికి లాక్కువచ్చి సమావేశపరచు. మరి మేజిస్ట్రేట్ స్వయంగా పిలిచి ఈ ఉత్తరం ఇచ్చాడు; ఉపాయమేమిటి దీనికి?" అన్నాడు.

"ఈ సంఘీయులమీద సంపూర్ణమైన విశ్వాసముంచటంవల్ల ఇతఃపూర్వంలాగానే ఈసారికూడా ఈ సంఘం మాకు సహాయంగా ఉండాలని కోరుతున్నాను. అపరిమిత ధైర్యసాహసాలతో వీళ్లు చేసి చూపిన పనులకు అధికారులు వీరి విషయంలో ముగ్ధులైనారు. భగవత్కృపవల్ల వీరి సంఘం అచిరకాలంలోనే పరిణత సాఫల్యపథాన నడిచి దేశదేశాలా ఆదర్శప్రాయమై భాసించాలని ఆశిస్తున్నాను' అని రాసి ఉన్నదా ఉత్తరంలో.

చదవటం పూర్తి అయ్యాక నిశీథ్ వ్యంగ్యంగా నవ్వి "అయితే సర్టిఫికేట్ ఏం తక్కువది రాలేదని ఒప్పుకోవాలి" అన్నాడు. మనీష్ తలపంకించి, "నువ్వు కీర్తికి కన్న పనికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని వాంఛిస్తూ ఉంటావని తెలుసు అన్నయ్యా! కాని తలవని తలంపుగా ఎవరైనా ఏదైనా ఇస్తే కనీసం దాన్ని సహించవలసిన ఓర్పుకూడా మనకు ఉండటం అవసరం" అన్నాడు.

నిశీథ్ ధీరకంఠంతో – "మంచిదే – మీరు మాత్రం ఆగండి వెళ్లొద్దు" అన్నాడు.

"మంచిది, నువ్వు వీళ్లను ఒప్పించగలిగితే నాదేం అభ్యంతరం లేదు. సంఘంలో వాళ్లంతా ఆదుర్దాతో ఎదురుచూస్తూ కూర్చున్నారు. నిన్ను తీసుకురానిదే వాళ్లు యింక ఏ పనిలోకీ దిగరు"

నిశీథ్ తల పంకిస్తూ "అయితే ఏం చెయ్యాలి —"

అతడు వద్దనటానికి కారణం నోటిమీదుగా స్పష్టంగా చెప్పకపోయినా అందరి అంతర్యాల్లోనూ ఉన్న విషయం ముఖాల్లో కనిపించే వ్యంగ్యపూర్వక

మయిన స్వరంతో స్పష్టమవుతుంది. నిశీథ్ ఆ సంగతి లోపల్లోపల గ్రహించాడు. కనుకనే తన మాటలకు తానే సిగ్గుపడి, ఆ దౌర్బల్యాన్ని కప్పిపుచ్చటానికి తెచ్చిపెట్టుకున్న ఉదాసీనంతో మరోవైపుకు ముఖం తిప్పుకున్నాడు.

మనీష్ పరిహాసపూర్ణమైన గొంతుతో "ఇంక చెప్పవలసినదేముంది? వదిన ఏకాంతం త్యాగంతో ఉండలేకుంది. దానిసంగతి ముందు తెలుసుకోవటం అవసరం" అన్నాడు.

నిశీథ్ తన చిన్నబాటుతనాన్ని తగ్గించుకుని చటుక్కున "అది కాదురా! ఇంట్లో ఆమె ఒక్కర్తె. నేను వెళితే ఎవరి దగ్గర ఉంటుంది? అదికూడా ఆలోచించాలి చూడు!" అని అనేశాడు.

చప్పున లోపలి తలుపు దగ్గరనుంచి "మరిదీ!" అని పిలిచింది వర్షిణి. నిశీథ్ సంతోషంతో "బ్రతికిపోయాం. వెళ్ళటం వెళ్ళకపోవటం విషయం ఆమె ఏం చెబుతుందో వినరా?" అన్నాడు.

మనీష్ గుమ్మం దగ్గరకు వచ్చి, రెండు నిమిషాలు చెవి ఒగ్గి, మంచి ఉత్సాహంతో "నువ్వు కాదన్నదానికి మొత్తానికి వత్తాసు రాలేదు నిశీథ్ దా! హైకోర్టునుంచి తీసుకువెళ్ళమనే సలహా వచ్చింది. ఇంక ఈసారి ఎక్కడికి వెళతావు?" అన్నాడు.

నిశీథ్ ఆశ్చర్యంతోనూ, వ్యాకులపాటుతోనూ వదిన కేసి చూస్తూ ఉండిపోయాడు. మనీషుని స్థిరమైన కంఠస్వరం సంతోషంతో ఉబికిపోయింది. "ఇక నువ్వు చెప్పిన చివరి అభ్యంతరం కూడా నిలబడలేదు అన్నయ్యా! ప్రస్తుతం పదిరోజుల పాటు ఆమె నీకు విడుదల కలిగించి తన తండ్రిగారి ఇంటికి వెళుతోంది" అన్నాడు.

3

నదీప్రవాహమూ, విముక్తమైన మనసూ ఇంచుమించు రెండూ ఒకటే. కర్మ శృంఖలాలవల్ల ఆ మనస్సు ఉన్నతమైన కర్తవ్యమార్గాన్ని పరుగిడుతుంది. అప్పుడు సూటిగా ఏకోన్ముఖంగా ప్రవహించే నదికిలాగానే దానికీకూడా దక్కులు-

విలువలు అస్తిత్వం లేకుండాపోతుంది. మార్గాపమార్గాలను లెక్కచెయ్యదు. స్వార్థాన్ని ప్రత్యేకించి చూపుకోలేదు. ఎదురుగా అభిలషితమైనకర్మ నూత్న స్వరూపంతో ప్రత్యక్షమై మానవుని అన్నీ విస్మృతుణ్ణి చేస్తుంది.

మనస్సును చుట్టూ ఉన్న మోహజాలాన్ని తెంచుకోలేనంతవరకే స్వార్థం. ఆ జాలాన్ని తెంచుకోగలిగితే స్వార్థమే అన్నమాటేమిటి? పరాన్ని కూడా దానిముందర కాంతిహీనమవుతుంది. అప్పుడు నిస్వార్థప్రేమ మాధుర్యమైన పిలుపు చెవికి సోకితే అతడిని వెనుకకు లాగలేరు ఎవరూ. అందుకనే అందరి కష్టాలూ నెత్తిన వేసుకుని తీరని సంతానం జగత్తులో కల్యాణమూర్తిగానే పరిగ్రహిస్తుంది. మన నిశీథ్‌నాథ్ ఇప్పుడా మహాప్రేమ అనే నావలో సాగరసమీపానికి వచ్చి చేరుకున్నాడు.

విభిన్నమైన రెండు మనోవృత్తుల సంయోగానికి మధ్య మజిలీలాగా ఉన్నదా సాగరద్వీపం. త్యాగలాలసలను ఇచ్చిపుచ్చుకోటాలతో గందరగోళముగా ఉన్నదొక చోటు. శుభ్రనిష్కర్షమైన మనస్సుతో ఇస్తున్న దానం గ్రహిత పోట్లాడి లాక్కుంటున్నవల్ల శుభ్రోజ్జ్వలమయిన పుణ్యస్వరూపాన్ని మలినపరుస్తోంది. ఒక ప్రౌఢయువతి అందగత్తెలైన ముగ్గురు యువతులనూ, చతురుడూ, చలాకీ అయినవాడూ యువకుడూ అయిన కుమారుడితో సహా ధన్యవ్యాపారంలోకి వచ్చి పడింది. వ్యాపారం పెట్టేవారికిలాగా ఆమెకు పణ్యాభావం పూర్తిగా ఉన్నప్పటికీ కొన్ని నేర్పుగుణం మాత్రం అక్కడే మరీ ఎక్కువగా ఉంది. దాతల తరళమనస్తత్వాలను మాటలతో ఇచ్చే పుణ్యకాంతితో మోహితంచేసి వ్యాపారం చేయుటలో వీరేం తీసిపోలేదు.

ఆ యువకుడు పురోహితవేషం వేసుకున్నాడు. ఆ యువతుల ముగ్గురిలో ఇద్దరు సధవలూ—ఒకామె వివాహం కాని యువతి. ఇంతవయస్సు వచ్చేంతవరకూ ఆమె అవివాహితజీవితం గడపటానికి కారణం ఏమిటో తెలుసుకుందామనే ప్రవృత్తి ఎవ్వరిలోనూ కొంచెమయినా కన్పించలా. పైగా ప్రక్కనే ఇంతసహజంగా ఈ ముగ్గురి సమ్మోహనమూ అందరికీ సంతృప్తినీ సంతోషాన్నీ కలిగిస్తోంది. ఆ ప్రౌఢ స్త్రీ అన్ని వైపులకూ దృష్టిసారించి పోటు మరి జారిపోయేలోపునే వీలైనంతగా ఆదాయం వచ్చే మార్గాన్ని సుగమం చేస్తోంది.

పురోహితుడు అమాయకుడైన యజమానిచేత మంత్రోచ్చారణ చేయిస్తూ—"మునగండి; మునగండి, చెప్పినట్టుగా స్నానం చెయ్యండి. ఎవరి మనస్సులో ఏముందో చెప్పుకోండి" అంటున్నాడు.

వయోవృద్ధుడు ఉండి ఉండి ఒక ప్రశ్న లేవదీశాడు. "ఏమండీ పురోహితుడుగారూ, ఇదేదో శ్రాద్ధ మంత్రంలాగా ఉందే?"

యువకుడైన పురోహితుడు నవ్వుతూ తలఊగించి_"శ్రాద్ధాలదే_ వీళ్లంతా తీర్థస్నానాలకువచ్చి తాతముత్తాతలు ఏడుపురుషాంతరాలవాళ్లకూ పిండాలువేస్తారు... కాని తమకు కాదు వేసుకునేది" అన్నాడు.

వృద్ధుడు తల ఆడించి తెలిసినవాడిలాగా "అలాగే; వేయవలసిందేమరి ఆఁ ఇంకా బాగాచదవండి" అన్నాడు.

ఇంతలోకే మహాగందరగోళం ప్రారంభమయింది. ఆ యువతులు ఆ గందరగోళంలోంచి బైటపడేలోపునే ప్రౌఢ స్త్రీ, బిగ్గరగా అరుస్తూ "బ్రాహ్మణ్ణి ఇంత ఎగతోస్తున్నారు, దక్షిణ ఎన్నిరూపాయలిస్తారో చెప్పండి చూస్తాం - ఏదీ ఎవరి మనస్సులో ఉన్నది వారు బైటపెట్టరేం? బ్రాహ్మడిగొంతు చించుకుని రక్తం వచ్చేట్లు చేయటం మీకు మంచిదా?" అంది.

ఈ అగ్రజాతియువకునికి ఆకస్మికంగా ఈ ఆపదకూడా ఎక్కడినుంచి వస్తుందో అని ఖంగారుపుట్టింది. ఫలితంగా సంచీతీసి ఎవరిమనస్సులో ఏ అపరాధముందో దాన్ని పరిహారంతో సహా ఈ బ్రాహ్మణ దేవతచేతిలో సమర్పించుకుని దేవతాఋణం తీర్చుకున్నామనేభావనతో ఒక పెద్దభారాన్ని తొలగించుకొన్నారు. ఒక స్త్రీ మాత్రం ఆ పని చెయ్యలేకపోయింది "నేనేమీ కొని తీసుకురాలేకపోయానమ్మా! ఏమిటి జరగాల్సింది?" అన్నది.

ఆ ప్రౌఢ స్త్రీ కొంచెం సానుభూతి చూపుతున్నట్లు_ ఆమె ఏమీ తీసుకరాలేకపోయిన బాధ్యతను వీలైనంత తగ్గించి; "తీసుకు రాలేకపోతే దానివల్ల ఇంక ఒరిగేదేమిటి? దానికయ్యే ఖరీదు ఇయ్యి. మేమే ఏదో పూర్తిఅయ్యే యేర్పాటు చేస్తాం" అంది.

ఆమె కొంచెం శంకితదృష్టితో చూసింది.

ఆ ప్రౌఢ పళ్ళన్నీ బైటపడేట్లు నవ్వింది_బహుశా ఈ అమాయకురాలు మళ్లాగాదేదో పేచీ తను పెట్టాలని ఊహతోనేమో! తర్వాత తగ్గుకంఠంతో "ఎందుకమ్మా? మేమూ బ్రాహ్మణ స్త్రీలమే. ఎక్కడెక్కడినుంచో ఇక్కడికి వచ్చినవాళ్లకు ఎక్కడ దొరుకుతాయి ఇవన్నీ. వాళ్లకోసమే మేము ఇలాంటివన్నీ తీసుకురావటం. మీరుపాపంచేస్తే అందులో కొంతభాగం మాకూ చెందుతుంది గా!" అంది.

ప్రభవ జ్యోతి

పురోహితులు తలఊగించి "అం. 'మూల్యాన్ని ...' అన్నారు. బాహ్యప్రపంచంలో వస్తువులకు ఖరీదు ఇవ్వాలనే దోషంలేదు. ఏమేము కావాలనే వాటికన్నిటికీ డబ్బు ఇచ్చుకోనక్కర్లేదు. స్వర్గారోహణకు తాళాలు తెరిచి ఉంచబడ్డాయి ... ఉండేది. మేము చేసిన యేర్పాటును కాదనగలవా?" అన్నారు.

ఆ పేద యువకుడు ఒప్పించి ఏ తరగతులలోనూ వచ్చిన నిర్దిష్ట సంభావనను దేనికి రీతి యాత్రికులలో కొనగల సామర్థ్యం ఉన్నవాళ్లకి ఇచ్చే ఏర్పాటు చేసేది. కూడా దానమిచ్చినవాళ్లు తాము తెచ్చిన పదహేను రూపాయలు విలువగల వస్తువులకు మాత్రం అయినా పొందలాలే ప్రతిఫలం. ఇలాంటి పనికి హరికారి సహాయం తెలియక పోవటమువల్ల తమ అక్షరాన్ని నిర్ణయించుకుని సహాయంగా పాలరాతి పెరిగిపోయిన తమ పాదాలకు మళ్ళీ పారాణి పెట్టు కోసం మిగిలేటట్లు.

నేనాపట్టిచారీ – వాలంటీరుగా అధికారం చెలాయించుకొనేక వచ్చిన సత్యా ఈ కన్యకాంత అంతా ప్రత్యక్షంగా చూశాడు. తన్నెదుట జరుగు తున్న ఈ అకృత్యానికి ఒళ్లు మండినా – దానికి విరుద్ధంగా తన నోటి మీదుగా ఒక్క మాటయినా మాట్లాడలేకపోయాడు. ఎందుకంటే శాంతి రక్షణ భారం నెత్తిన వేసుకున్న తనే అశాంతి కల్లోలాన్ని రేపటానికి ప్రాణం ఒప్పలా. చెప్పాలంటే విశేష మేమిటంటే – ఎక్కడ మొగుతే తెలిసి తెలిసి మోస గిస్తున్నారో అక్కడే వారి ఆ మోసపు టానందానికి అడ్డుపడి మోసాన్ని జరగనీయకుండా శిక్షించాలి. అది వీళ్ల దృష్టిలో అపరాధం అవుతుందని తెలుసుకున్నాడు. అలా తెలుసుకున్నాడు కనుకనే సిగ్గుతోనూ విచారంతోనూ తల వంచుకుని ఆ ప్రదేశం వదిలి వెళిపోయాడు.

కాని కర్తవ్యం ఒక్క క్షణంలోనే మళ్ళీ అతణ్ణి అక్కడికి లాక్కొచ్చింది. ఈసారి పురోహితవర్గంలోని కాంట్రాక్టర్లలోనూ – అచిరకాలంలో తన దృష్టి పానీయకుండా ప్రయత్న పూర్వకంగానైనా దృష్టి మార్చు కోవాలని ప్రతిజ్ఞ చేసి కొంత దూరం వచ్చాడు. కాని దగ్గరకు రాగానే అతను చేసు ... నవ్వులతో ... పురోహితుడు ... "... ... ... అంటారా ఏమిటి నాయనా?" అని అడిగాడు. ఆ పెద్ద మనిషి గద్దన స్వరంతో "నీతో ఏ కంట్రాక్టు అయితే ఉందో అంతే చేసుకో, కరుకు డబ్బులు చేతులో పడేసరికి తల తిరుగుతోందా ఏం?" అనె.

యువకుడు పళ్ళు బిగపట్టి "ని కన్యాశ్రీగు సంగతి అలావుంచు. నాకు దక్షిణగా వచ్చిన సొమ్ము అతడికి కన్యాశ్రీకి నాకేం సంబంధం అనుకున్నావా? అట్టే గందరగోళం చేశావంటే నీ తప్పుడు పనులన్నీ ఇప్పుడే బైట పెడతా" అన్నాడు. ఆ ప్రౌఢ [illegible] మాదిరిపడి "చూపించు ఒకి! ముఖం బొట్టు [illegible] కొన్నాళ్ళదాకా!" అని [illegible]ంది.

ఆ యువకుడ్ని యిలాగే ఒకసారి చటుక్కున [illegible] "ఏ! మెట్టు [illegible] - ఎటువంటి బాధ్యతేగా అయ్యో! అలా [illegible] నువ్వు?" అంది.

ప్రౌఢ ముఖం చేతులలో తిప్పుకుంటూ _ "ఆఁ, నువ్వింత [illegible] మాటాడుతున్నావు. నాకు కడుపుమండిపోతుంది. పో వంటింట్లోకూడా. నువ్వు లేపోయినా గడుస్తుంది నాకు" అంది.

[illegible] లోపలికి వెళ్ళిపోయాడు.

[illegible] ఆ [illegible] [illegible] గాఢంగా [illegible] అప్రదేశమంతా. [illegible] లోపలకు వెళ్ళిపోతే [illegible] సరిగా అమ్మోరికి [illegible] [illegible].

4

హాస్పిటల్ క్వార్టర్సులో [illegible] కన్పిస్తోంది మూడు [illegible] [illegible] ఒకటిరెండు [illegible] ఆమె ముఖంలోకి [illegible] మెల్లగా [illegible] డాక్టరు. అపరిమితమైన అలసటతో [illegible] [illegible] ఆమె మళ్ళీ కళ్ళు మూసుకుంది.

నిశీత్ గబగబా లేచి నిలబడి _ "ఈమెకు మళ్ళీ స్మృతి వచ్చిందన్నట్లే ఉంది మధుమ! నువ్వు కాసేపు ఈమెదగ్గిర కూర్చో. నేను ఒకసారి అలా అలా తిరిగివస్తాను" అని కేకేశాడు [illegible].

ధ్రువ జ్యోతి

రోగి మళ్ళీ కళ్ళు తెరిచింది. వెంటనే చెయ్యవలసిన పనులేవో ఒకటి రెండు పురమాయించి నిశీథ్ బైటికెళ్ళిపోతూ ఉండటం చూసింది. సంతృప్తి-కృతజ్ఞతలతో నిండినదృష్టితో అతను వెళ్ళినవైపే చూస్తూ ఉండిపోయింది. మనీష్ దగ్గరకువచ్చి నిశీథ్ లేచివెళ్ళిన కుర్చీలో కూర్చుంటూ "ఇప్పుడెలా ఉన్నారు?" అని అడిగాడు.

"బాగానే" అంది.

కాని 'బాగానే' అన్నమాటను నోటిమీదుగా ఉచ్చరించటంలో ఆమెకు దడ వచ్చింది. గబగబా గ్లాసెడు పాలుతీసుకుని అందులో మందు కలుపుతూ మనీష్ మరింత దగ్గరగా జరిగి "ఈ కాసినీ తీసుకుని తాగుతారా? బాధ చాలాతగ్గుతుంది" అన్నాడు.

రెండుమూడు గుక్కలుతాగి రోగి కొంచెం తేరుకుంది. కాస్సేపు నిశ్శబ్దంగా గడిచాక ఆమె ఆర్ద్రకరుణ స్వరంతో వణుకుతూ "మీరు నన్ను బ్రతికించారు" అంది.

మనీష్ చిరునవ్వు నవ్వుతూ — "కేవలం నేనే బ్రతికించానంటే నిశీథ్ అన్నయ్యమీద అత్యాచారం జరిపినట్లు అవుతుంది. కాస్సేపు అలా తిరిగివస్తానని బైటికి వెళ్ళలా? ఆయనే రక్షించింది. ఆయన ఎలాంటి వాడంటే, ఏవంత ఉపచారం చేద్దామని ఎంతటి హేమాహేమీలు వచ్చినా — ఆ కాస్త కూడా చెయనీయడు వాళ్ళని" అన్నాడు.

ఆ యువతి కాతరకంఠం చలించింది. "ఎక్కడికి వెళ్ళారు వారు?"

"ఎండలోకి. మా సంఘంలో కుర్రాళ్ళంతా ఎవరెలా పనిచేస్తున్నారో కనిపెట్టిచూడటానికి"

"ఎంత దూరంవరకు వెడతారు వారు?"

"ఆం. ఈ దీవింతంతా చుట్టివస్తారు. ఎక్కడెక్కడైతే జనసంచారం ఉంటుందో అక్కడక్కడల్లా మావాళ్ళూ ఉంటారు. వాళ్ళకు ఏమేమి కావాలో, వాళ్ళ ఫిర్యాదులూ, ఆవేదనా వినటంతోపాటు వాళ్ళకి తియ్య తియ్యని కబుర్లు చెబుతూ ఉండటానికి ఇంచుమించు అందరిదగ్గరకూ వెళతాడాయన"

ఆ యువతి నిరుత్తరురాలై ఒక్క క్షణం స్థిరంగా అలాగే ఉండిపోయింది. ఒక స్త్రీ ప్రక్కన ఇలా మెదలకుండా కూర్చుని ఉండటం మనీష్‌కు ఏదో

ఆపదలో ఉన్నట్లుతోచి_ఏమయినా ఏదో మాట్లాడాలికదా అని _ "చాలా బాధగా ఉన్నదా?" అని అడిగాడు.

ఆమె తనముఖంలోని నీరసమైన నవ్వును కళ్ళు నులుముకుంటున్న నెపంతో చేతులతో కప్పిపుచ్చి "లేదు. ఇతరుల కోసమని ఇంతకష్టాన్ని మానవులు ఏ ఆశతో నెత్తినవేసుకుంటారా? అని ఆలోచిస్తున్నా. క్షమించాలి; స్వార్థపరులైన నాలాంటివాళ్లు స్వార్థాన్నే బాగా గ్రహించగలుగుతారు" అంది.

మనీష్ సమాధానం కొంచెం ఉత్సాహంగానే చెప్పాడు. "ఎందుకని? మీలాంటి సోదరిని సంపాయించటం స్వార్థదృష్టితో అయితే మాకు కేవలం నష్టమే అని చెప్పదలచుకున్నారా?"

"అంతకాక మరేమిటి?"

"కాని అదే పొరపాటు. జీవితపథం సేవాతత్పరతలో సుగమమూ సరళమూ అయినంత మరింక దేనివల్లా కాదు; కాజాలదు కూడా"

ఆ మాటను అక్కడితో తుంచేసి, దానికి దృష్టాంతంగా పురాణాలలోంచీ ఉదాహరణాలు తీసుకువచ్చి తన అభిప్రాయాన్ని సమర్థించుకోటంలో నిమగ్నుడైనాడు మనీష్. సరిగ్గా ఆ సమయానికే అతడి సహచరుడు మనసిజుడు వచ్చి "ఏమిటోయ్! మహోపన్యాసం దంచేస్తున్నావ్? కాని ఎవరు వింటున్నారు? శ్రోత నిద్రపోతున్నది!" అన్నాడు.

మనీష్ ఈ పెద్దపొరపాటుకు సమాధానంగా చిరునవ్వు తరంగాన్ని ప్రవహింపచేసి "ఈ ఆడజాతి స్వభావ మేమిటో నేనేమీ అర్థం చేసుకోలేక పోతున్నాను మనసిజ్! ఎంతో ఉత్సాహంతో పెద్ద పెద్ద ప్రశ్నలైతే మాత్రం లేవదీస్తారు_కాని జవాబు వినేలోపునే అంతలో మళ్ళీ నిద్రపోతారు. ఇంటా బయటా ఎక్కడైనా అంతే!" అన్నాడు.

"దీనికి చెప్పవలసిన సమాధానం ఆమెకు తెలిసేఉంటుంది. పాపం బుద్ధిపూర్వకంగా తన అజ్ఞాతవాసాన్ని వెల్లడించుకోటానికి ప్రయత్నించదు. పురోహితుడు కర్పూరా కరాన్నొక్క ఆమెకుతగిన సహాయమే చేశాడు"

మనీష్ ఒక్క గంతేసి "అంచేతనేనా ఏం!...వెధవ! బూట్! ఈ కపట నాటకం ఆడటానికి మరో చోటు దొరకలేదు వాడికి" అన్నాడు.

"అప్పుడే గంతులెయ్యకు సోదరా! ఇంకా కొంచెంవిను. జాతికి అసలు బ్రాహ్మణులు కారు; కల్లు అమ్ముకునేవాళ్లు. వాళ్లకసలు పౌరోహిత్యం కూడా చెయ్యరు"

మహేష్ వికటంగా ఓ వెకిలినవ్వు నవ్వి, "మన హిందూజాతికి అనేకులు కలిసి భ్రష్టం చేశారు. అయితే ఏమున్నాయ్? కానీ; కొందరికైనా కొంత చైతన్యం కలుగుతుందేమో!" అన్నాడు.

"చైతన్యం కాదు, బావా! ఈనంగాతి ఆ రోజు నేను పోయి యాత్రికుల చేతులు పట్టుకున్నాను. సమాధానంగా వాళ్లేమన్నారో తెలుసా? వాళ్లి పాపం వాళ్లే అనుభవిస్తారు. దానివల్ల మనకేం మహాశయా! ఊపరాయి ఊళ్లో స్నానం చేయించాల్సినవాళ్లు కావాల్సిందేగా!" అన్నారు. వాళ్లు ఇలా అన్నాక కూడా నువ్వేమిటి ఇంకా సహా చెయ్యాలనుకుంటావ్?" అన్నాడు మాధవుడు విసుగుతో.

"యాత్రికుల శ్రాద్ధం చేస్తా. వాళ్లతో కూడా నేనే వెళ్లి ఈ గుడి కట్ట కిక్కిరిసి పిండాలువేస్తా. అదేం నన్ను ఇంకేమిటి?"

ఉత్తేజితులై ఇద్దరూ అక్కడినుంచి బైటికి వెళ్లారు.

ఆ యువతి నిద్రపోలేదు. నీరసంగా పడుకుంటుంది, వాళ్ల మాటలన్నీ విన్నది. మెల్లిగా లేచికూర్చుందామనే ప్రయత్నంలో చెయ్యి కాక అంటే ఏమీ చేయలేక కింద పడిపోయింది మళ్ళీ తెచ్చుకోవటానికి ప్రయత్నించింది; కానీ తెచ్చుకోలేకపోయింది. ఆమె కళ్లలోనూ, ముఖంలోనూ మళ్ళీ మరింత నిస్సత్తువ కనిపించింది. నిస్సహాయంగా మళ్లీ మంచంమీదనే పడుకున్నదామె.

ఇంకొంచెం ఓ అరగంట పోయాక మహేష్ ఏమీ ఎరుగనట్టు నవ్వుతూ లాగా తిరిగివచ్చి, నవ్వుతూ "... అన్నయ్య ఏమన్నాడు మరి?" అన్నాడు.

ఆమె నవ్వటానికి ప్రయత్నిస్తూ "ఏమన్నానో చెప్పండి; నాకూ తెలిసింది అలాంటి సందేహమే!" అంది.

"కాకపోతే...!_మంత్రాలు చదవటానికి తనే పోయి కూర్చున్నాడు. డబ్బులూ దబ్బులూ ఏమైనా వస్తే ఆ బ్రాహ్మణుడి చేతిలో పోస్తున్నాడు._ఇలాంటి మనిషి మరెక్కడైనా చూశారా?"

ఆమె తన నాలుగు నేత్రాలను [illegible] పెద్దవి చేసి అతనికేసి చూసింది. [illegible]గా ఒక్క క్షణమైనా [illegible].

మనీష్ చెప్పుకుపోతున్నాడు: "సాక్షాత్ [illegible] చూస్తే [illegible] [illegible] ఎందుకు? [illegible] మీరు, కాని ఆ '[illegible]?' [illegible]? [illegible] ఆ [illegible]! ఎక్కడైతే ఒకరికోసం [illegible] లతో [illegible] ఆయన [illegible] గా [illegible]. ఇవన్నీ [illegible] మేము కలిసి [illegible] నాకు"

"[illegible] అనిపిస్తున్నారా?"

"[illegible] ఎందుకు? చిరునవ్వుగా [illegible]! [illegible] 'పదక్క' లాగా [illegible] అంటే – ఆయన [illegible] ఎక్కడో"

ఒక్క [illegible] సాగుతున్న [illegible] మనీషుకు [illegible]. తర్వాత [illegible] తో – "[illegible] ఇక్కడికి ఇక్కడే [illegible] అయింది. [illegible] విషయాలు చెప్పకుండా [illegible]. మీ [illegible] ఇప్పుడది కలలో లేదేమో అనుకుంటూ బహుశా" అన్నాడు.

ఆమె [illegible] తో [illegible] "సాక్షాత్కారంగా [illegible] ఎక్కడ [illegible] తీసుకున్నారు. [illegible] గా [illegible] చేసుకోండి. ఆ భాగాన్ని నేను [illegible]" అంది.

మనీష్ ఆ మాటలు పూర్తిగా వినిపించుకోకుండానే – "[illegible] ఆ మాట! [illegible] సాక్షాత్కారంగా. వచ్చారా అంటే – [illegible] ఆనందంగా [illegible] ఏమిటి? లేస్తున్నారెందుకు?"

"స్నానం చేస్తాను"

"అదేమిటి? ఈ పనుల [illegible]?"

ఆమె నవ్వుతూ "ఇంతమంది స్నానం చేస్తున్నారే–వాళ్లకేదయినా పుణ్యం వస్తుందా అని చూస్తున్నాను. అథవా రాకపోయినా అంతవచ్చే నష్టమేమీ లేదు. శరీరమయినా చల్లపడుతుంది" అన్నది.

"వాహ్! చూస్తున్నాగా, మీరూ మా అన్నయ్య కోవకు చెందినవాళ్లే"

ఆమె మాట్లాడలేదు. హాసోజ్జ్వలమయిన కటాక్షం ఒకటి మనీష్ ముఖంమీదకి విసిరి డేరాలోంచి బైటికి వెళ్ళిపోయింది.

... ...

రెండు గంటలు పోయాక నిశీథ్ తిరిగివచ్చిచూసేసరికి ఆమె 'స్టౌ' వెలిగించి వంటచేసే ప్రయత్నంలో ఉంది. మనీష్ ఆమె ప్రక్కనే కూర్చుని, ఏమిటేమిటో అనర్గళంగా వాగేస్తున్నాడు – ఆ వాగుడులో చాలాభాగం నిశీథుని పూర్వగాథ. డేరా లోపలికివచ్చి ఆ చిన్న కాండంతా ఒక్కసారి కళ్లారా చూసి, నిశీథ్ కొంచెం కోపంతో "ఏమయినా నువ్వు భలేవాడివి మనీష్! రోగికి ఉపచారం చెయ్యటమంటే ఇదేకాబోలు!" అన్నాడు.

మిన్ను విరిగి మీదపడటయింది మనీష్‌కు. అయినా ఏమాత్రం ఉత్తేజితుడు కాకుండా "మనలాంటి బ్రాహ్మలను కొంతమందిని తన చేతిమీద పరితుష్టులను చెయ్యాలని–అమలదీదీకి కోరికగా ఉంది. దానికి అడ్డుతగిలి పాపాన్ని ఎలా మూటకట్టుకోమంటావో నువ్వేచెప్పు అన్నయ్యా?" అన్నాడు.

"కాని ఆమెకింకా ఒంట్లో సత్తువ రాలేదన్న సంగతి ఆలోచించటం కూడా ధర్మం"

"ఆ సంగతి ఆమెకు కన్న ఇంకెవరికి తెలుస్తుంది? ఆమె చేతిమీదుగా పెట్టిన భోజనంతో మనం ఆమెను ధన్యురాలినిగా చేయగలమా లేదా అన్న సంగతే తెలుసు మనకు. నావిషయమై నిరభ్యంతరంగా అనుజ్ఞ ఇచ్చాను నేను. ఇక నీవిషయమై నువ్వేచెప్పు"

నిశీథ్ ఉదాసీన కంఠంతో "ఎటూకానివేళ నేను అవన్నీ ఏమీ తినలేను" అన్నాడు.

అమల కాతరకంఠంతో – "కాసిని పళ్లూ అవీ తెచ్చి ఇచ్చినా కూడా—"

నిశీథ్ నవ్వుతూ "ఎబ్బే! అందుకోసం కాదు. మిమ్మల్ని ఇప్పుడే పంపించి వెయ్యాలి. వాళ్ళంతా వెళ్ళేందుకు ప్రయాణాలు అవుతున్నారు" అన్నాడు.

"నేను వాళ్ళతో వెళ్ళను"

"అలా వీల్లేదు. వాళ్ళతో కలిసి వచ్చినప్పుడు—మళ్ళీ వాళ్ళతోనే కలిసివెళ్ళటం మంచిది."

మనీష గాబరాగా — "దారిలో గొంతుపిసుక్కొని ప్రాణాలు సముద్రంలో వదలటంకూడా మంచిదే అనికూడా చెప్పెయ్ అన్నయ్యా!" అని అనేశాడు.

"ఆ భయం ఏమీ లేదు. ఈ స్టీమరు పోలీసుల అధీనంలోనే ఉంటుంది. అయినా మరీ ఒకవేళ అంటే___"

"కొంచెం ఆగండి. నేను వెళుతున్నాను. కాని ఒక్కమాట. ఈనాటి నా పాపానికి ప్రాయశ్చిత్తమేమిటో చెప్పగలరా?"

"పాపం అనే అనిపిస్తోందా మనస్సుకు?"

"అనిపిస్తోంది"

"అలా అయితే నన్ను అడిగేకంటే మీ మనస్సునే ప్రశ్నించుకోండి. సమాధానం కూడా అక్కడినుంచే లభిస్తుంది" అన్నాడు నిశీథ్.

5

"వదినా! వదినా!"

"ఏమిటంటున్నావు మనీషా?"

"అన్నయ్య ఎక్కడ?"

"దుకాణానికి వెళ్ళారు, వస్తుంటారు"

"అదికాదు కాని, నిశీథ్ అన్నయ్యను నువ్వు ఒక నౌకరుగా తయారుచేసి కాళ్ళు పిడిచి పెట్టలేదు వదినా!"

మాధవి సహజమయిన వేళాకోళంతో _ "అనుమానంమీద తెలుసుకుంటావు మరదీ! కళ్ళెం ఇలా వెనక్కిలాగి పట్టుకోకపోతే ప్రతీ బాధ్యతా నెత్తిన వేసుకుంటారుకూడా" అన్నది.

"పోనీ కాని; నిజం చెప్పు. అన్నయ్యను ఇలా ప్రతి చిన్న పనిలోనూ అడ్డుపడుతూంటే నీకు మాత్రం ఏమిటి సుఖం?"

"ఉంది. దైవమే సాక్షి. నేనయినా వారిమాటను అతిక్రమించటంలేదు. నేను కేవలం దాసీనీ, వంటకత్తెను మాత్రమే"

"సరిసరి! ఇలా హీనపరుచుకోవటంవల్ల లాభం?"

"లాభం లేకపోవటమేం మరదీ? పెళ్ళిచేసుకున్నప్పుడు తెలుస్తుంది. స్వయంగా నెలకొల్పుకున్న సంసారంవల్ల నాలుగుచేతులతోనూ ఎంతసుఖమూ, ఎంత తృప్తీ అనుభవించగలవో; పరులకు అనవసరంగా సేవచేయటంలో అందులో నూరోవంతయినా అనుభవించగలవా లేదా అన్నది సందేహమే"

మనీష్ నవ్వుతూ "కాని లోకులేమంటార్లో చూడు!...అదంతా నిష్ప్రయోజనం. కృపణతకు అమ్ముడుపోయి కూర్చుంటావా నువ్వు?" అన్నాడు.

మాధవి వికసించిన ముఖంతో _ "ఒకవేళ అన్నా నేను ఏంచేయగలిగాను చెప్పు?... కాని దానికీ ఒక ప్రయోజనం ఉంది. తమ చేతులమీదుగా చేసుకోవాల్సిన పనులు _ బద్ధకంవల్ల మరొకరికి అప్పగించటాన్ని మీరేమంటారో తెలియదు; కాని అలా అప్పగించటాన్ని అపవ్యవహారం అంటాను నేను. పోనీ _ కాని ఈ అసమయంలో అన్నయ్యను వెతుక్కుంటూ వచ్చావెందుకు? సంబంధం ఎక్కడయినా దొరికిందా ఏం?" అంది.

"అలా అంటావేమిటి వదినా! అన్నయ్య విషయమై నీదగ్గర ఫిర్యాదు చెయ్యడానికి వచ్చా"

"ఏమిటా ఫిర్యాదు?"

"ఈసారి సముద్రానికి వెళ్లి సముద్రగర్భంలో ఒక ధనాన్ని వెతికి పట్టుకున్నాడు వదినా!"

మాధవి ఉత్సుకతతో "చటుక్కున మెడపట్టి వేళ్ళాడకట్టుకో మరదీ! _ ఆలస్యమయితే ఎదురుతిరిగి వెళ్ళిపోతుంది" అంది.

"నాలికను సంబాళించుకుని మరీ మాట్లాడుతూ ఉండు వదినా! ఆమె నాకు దీదీ (అక్క) అవుతుంది.

"అక్కడి మురుగు పరిస్థితి మీకు చెప్పలేదు కదా!"

"ఏమిటది?"

"ఇదే బాడీ (వదిన) అలాంటిది"

సరిగ్గా ఈ సమయానికే నిరీక్ బజారునుంచి తిరిగివచ్చి "ఏమిటది మనీషా?" అన్నాడు.

"ఒక యెక చిక్కొచ్చింది అన్నయ్యా – క్షయరోగంతో బాధపడుతున్న ముసలి హేమతాకిహాన్ ఇవాళ ఉదయం చచ్చిపోయాడు. ప్రాయశ్చిత్తం కాలేదనే నెపంతో అతడి బంధువులంతా వెనక్కి తగ్గారు. శవాన్ని ఇక మనమే తీసుకెళ్ళి ఖననం చెయ్యాలి"

మాధవి కౌతుకంతో నిండిన స్వరంతో ఆ గదినంతా ప్రకాశవంతం చేస్తూ "అవును ఇలా ప్రతిఫలాపేక్ష లేకుండా శవాలను చేరేసేవాళ్ళింక ఎక్కడున్నారు?" అంది.

వ్యథాకరంగా నిరీక్ ఏదో చెప్పబోయి ఆగాడు. మాధవి స్వరంలో ఈ భావపరమైన స్వనం గమనించి "హేమతాకిహాన్ కొడుకు–అతనూ వెనక్కి తగ్గాడా?" అంది.

మనీష ఉద్రేకపూరితంతో. "వాడికింకేం గతి ఇంకెవరు వదినా? తండ్రి మృత్యురోగం కబళిస్తుంటే ఎప్పుడూ పట్టించుకోని, అతడి జేబులోంచి తాళాల గుత్తి తీసుకుని ఎటుపోయాడో–ఇంతవరకు అయిపులేడు" అన్నాడు.

మాధవి ఉగ్రంగా– "నేనయితే జవాబేమిచ్చేదాన్నో తెలుసా మరిదీ! అక్కడి శవాన్ని అక్కడే పాతేసి; సంఘంలోకి వాళ్ళెవరూ వెళ్ళటానికి వీల్లేదు అనేదాన్ని" అన్నది.

"కాని వదినా–"

"ఇందులో ఇక 'కాని' అనేదేమీ లేదు. వాళ్ళు మీలాంటి మెత్తని దయాళువులైన ప్రాణులను పట్టుకు పీల్చుతున్నారు. ఇందులో మీరు దయను దుర్వినియోగం చెయ్యటమే కాక, లోపలు వాళ్ళకు కర్తవ్యపథంనుంచి భ్రష్టులు కావటానికి కూడా సహాయపడుతున్నారు"

మనీష ఒప్పుకున్నట్లు తలఊపుతూ "నువ్వు చెప్పింది నిజమే వదినా. అంత గొప్పవాళ్ళు, ఆ రాత్రి ఇంట్లోంచి ఎవ్వరూ బైటికి రాలా. ఆ బాధ్యత మామీద వదిలి వెళ్ళిపోయారు. ఇంటిగుమాస్తా కూడా ఇంట్లో ఈ పరిస్థితి చూసి

పారిపోదామనుకున్నాడు. మళ్ళీ తిరిగొచ్చి—'మీరెలాగ ఎటూ వచ్చారు కనుక నే
నింక వెళ్ళకుండా చేసేది మాత్రమేమిటిబాబూ!' అన్నాడు. శవదహనానికి
తోడ్పడ్డారని ఊరంతా పాక్కటానికి కారణముందని ఇందులోనే తెలుస్తోంది
విరుద్ధంగా ప్రతివాదం లేవతీయాలని మాత్రం ఏమీ కాదు" అంది.

"ఆడబ్బుతో వారికంత రక్తసంబంధం ఏమాత్రం లేదు. అంచేతనే
వాళ్ళు రాకపోవటాన్ని నేను ఎక్కువ తప్పుపట్టను" అంది మాధవి.

మనీష్ కంఠస్వరంలో కోపం వెల్లువుతూ "అంత సంబంధం మాతో
లేనా యేం వదినా! ఇంకా విను. ఆ పక్కఇంటి మలిక్ ఫటర్జీని దహనంచెయ్య
టానికి వెళ్ళినప్పుడు అతడి స్వంతతమ్ముడు ఏమన్నాడో తెలుసా? 'ఏంచె
య్యను భాయీ. మేము ముట్టుకోటానికి వీల్లేదు. లేకపోతే అన్నయ్య
దహనక్రియకు బెంగాలీవాళ్ళని పిలుస్తానా?' అన్నాడు. చూడు ఆ దురహంకారం!
తను ఎటూ చేసేది లేకపోయినా అతిశయంమాత్రం పోనీయడు" అన్నాడు.

నిశీథ్ ఇంతసేపటిదాకా ఎంతో ఓర్పుతో ఇద్దరి సంభాషణా వింటు
న్నాడు. ఈసారి కొంచెం చలించి "పనిచేసుకు పోయేప్పుడు చర్చపెట్టుకు
కూర్చుంటే—ఫలితం చర్చమిగులుతుంది—కాని పనిమాత్రం సాగదు మనీష్!
నది ప్రవాహంగా పారుతున్నప్పుడు అది గట్లనుకూడా కోసుకుని ప్రవహిస్తుంది
కాని, ఇది మంచిగంధం అడివా? లేక ముళ్ళచెట్ల అడివా అని ఎన్నడూ
ఆలోచించదు. పరోపకారం చేద్దామనుకొని ఎప్పుడైతే దిగుతావో అప్పుడిహ
నిర్వికారంగా చేసుకుంటూ పోవల్సిందే. ఇతరులను పోల్చి చూడటమే సాగించ
దలుచుకుంటే దాన్ని త్యాగాలచిత్రాలోంచి తొలగించి పారెయ్" అన్నాడు.

మనీష్ తగ్గిపడుతున్న ముఖంతో "అదికాదు అన్నయ్యా! ఇతరులవ్యవ
హారం చూస్తూంటే ప్రాణం ఎలాగో పీకుతుంది" అన్నాడు.

మాధవి నవ్వుతూ "అయినా అన్యవ్యక్తిని దృష్టాంతంగా ఉండి తీరా
ల్సిందే నువ్వు — అదే మీ అన్నయ్యలాగా—" అంది.

నిశీథ్ నిష్కర్షతతో "మృత్యువు ఎప్పుడైతే సాదరంగా తన ఒళ్ళోకి
తీసుకుంటుందో — వాళ్ళకు అందంతో పాటు మంచి కూడా ఒకవేళ వదిలేసి
ఆ పనికి వెయ్యటం వాళ్ళకే చెందుతుంది అని అనుకుంటావా? కాదు కాదు జీవితా
నికి ఎదురు తిరిగి నడుస్తే మనకు మనమే తెలిసివస్తాం" అన్నాడు.

మాధవి కళ్ళ నీళ్ళు తిరిగాయి. మనీష్ ఉద్వేగంతోనే నిశీథ్ కాళ్ళు పట్టుకుని_"క్షమించు అన్నయ్యా! క్షమించు. క్షణికమయిన నా ఈ పొరపాటు ఎంత పెద్దదో నేను స్పష్టంగా తెలుసుకున్నాను" అన్నాడు.

నిశీథ్ అతడ్ని చటుక్కున చేతులతో లేపనెత్తి "ఎక్కడి పిచ్చివాడివిరా! ఇలాంటి పొరపాటు రానిదెవరికి?_నిజమే, ఇతరులు తమ కర్తవ్యాన్ని వదిలిపెట్టడం చూస్తే ఎవరి మనస్సు రగులదు?" అన్నాడు.

మనీష్ గబగబా అతడి నోటికి చెయ్యి అడ్డుపెట్టి "ఇంక ఆమాట ఎత్తకు అన్నయ్యా? ఇప్పుడు మళ్లీ ఉద్వేగం తెచ్చుకొని ఆఫీస్ వదిలేస్తావేమో! అయితే హేమంతాకూర్ కోసం నలుగురు మనుష్యులను పంపనా?" అన్నాడు.

"ఆగు నేనుకూడా వెళతా. ఇవాళ ఆదివారం శెలవు"

మాధవి కోపంతో "అయితే ఇహ పొయిలో నీళ్లోయనా ఏం?" అంది.

నిశీథ్ నవ్వుతూ _ "అంత అవసరం లేదు. ఇది రెండు మూడు గంటల పని, అంతకన్న మరేమీ కాదు. నువ్వు వంట ప్రయత్నంలోనే వుండు. చూడు _ ఇంకా వేడి చల్లారకుండే వచ్చి భోంచేస్తాను" అన్నాడు.

ఇంతూ పైటికివచ్చి దానిని సవరిస్తుండగా "నిన్న ఆపుల దేవి నిన్ను వెతుక్కుంటూ వచ్చింది అన్నయ్యా!" అన్నాడు మనీష్.

నిశీథ్ సర్పదష్టుడిలాగా చటుక్కున వెనక్కి తిరిగి నిలబడి _ "నా సోదరులు ఎవరూ, నన్ను ఇలా ఇతర ఆడవాళ్ళ మోజుల్లో ఇరికించటం _ నాకే మాత్రం అభిలషణీయం కాదు. ఈ సంగతి నీకెప్పుడో తెలిసి వుండాల్సిందసలు" అన్నాడు.

మనీష్ ముఖం చిట్లించుకుని "నాకిందులో జోక్యమేమీ లేదన్నయ్యా! నువ్వు నమ్ముతావో నమ్మవో తెలియదు _ దారే వస్తూ వస్తూ నన్ను చూసి విడిచిపెట్టలా. అసభ్యంగా ప్రవర్తిస్తుందేమో అన్న భయంతో ఈసారికి ఆమెతోకూడా ఇంటిదాకా వెళ్ళాల్సి వచ్చింది" అన్నాడు.

"ఇకనుంచి ఆమే ఇలా 'ఒళ్లెక్' చేస్తుందనుకుంటా_"

"కాదు అన్నయ్యా? నిన్ను వెతికి పట్టుకోవాలని ఆమెకు ఒక్కటే స్మరణ అయింది. అందుకే ఆమె ఒట్టువేసుకొని ఈ ఒక్కసారి తన ఇంటికి తీసుకువెళ్ళింది. నేను నీపాదాలు ముట్టుకుని ఒట్టు వేసుకుంటున్నాను"

"అలా చెయ్యకు. ఎందుకంటే నువ్వు అని నిలబడలేవని తెలుసు నాకు" అన్నాడు నిశీథ్.

6

తడిజుట్టును వీపుమీద ఆరవిడుచుకుని, తాళపుచెవులు ముడివేసిన పమిటచెంగును ఆ జుట్టుమీదనుంచి ముందుకు లాక్కుని, సవినయంగా భర్త ఎదుట తమలపాకుల ఈనెలు తీస్తూ కూర్చుంది మాధవి. నిశీథ్ భోజనంచేసి, ఇంక వీధిలోకి వెళదామని మేజోళ్ళు తొడుక్కునే ప్రయత్నంలో ఉన్నాడు. సరీగ్గా ఆ సమయానికి మనీష లోపలకొస్తూ, "నేను వచ్చాను వదినా! అన్నయ్య ఉన్నాడా?" అన్నాడు.

మాధవి నవ్వుతూ, "బాగుంది, బాగుంది, మీ ఈ నాగరికమర్యాదల్ని చూస్తే నాకు మహాచికాకుపుట్టుకొస్తోంది మరిదీ!" అంది.

ఇంచుమించు ఆమె మాటలతోపాటు — "ఏంకబురా మనీష?" అని అన్నాడు నిశీథ్.

ఎవర్ని కలుసుకోటానికి వెళతామో — వాళ్ళదగ్గరనుంచి తప్పించుకుందామని అంతర్యంలో ఉండటం తరచు జరుగుతూ ఉంటుంది. అంచేత ఒకవేళ కర్తవ్య ప్రోద్బలంవల్ల ముందుకు వెళ్ళినా — ఆక్షణంలో అతను బహుశా బైటికివెళ్ళి ఉంటాడు — కలుసుకోవటం పడదు, అని మనస్సులో ఊహించుకుంటూ ఉంటాం. అలాంటప్పుడు — సంతోష విషాదాలు రెండూ ఒకేసారి మనస్సును ఆవరిస్తూ ఉంటాయి. కాని దానివల్ల దుఃఖంకన్న సంతృప్తే ఎక్కువగా కలుగుతుందేమో అనిపిస్తుంది.

మనీష కూడా సరీగ్గా అలాంటి ద్వైధీభావంలోనే అడుగుపెడుతూ వచ్చాడు. 'ఇప్పుడు నిశీథ్ అన్నయ్య తప్పకుండా ఏదోపనిమీద వీధిలోకి వెళ్ళిఉంటాడు; వదినున్నా' అని ఆశమాత్రం అంతరంగంలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. కాని ఫలితంగా ఆ ఊహ తల్లక్రిందులయేసరికి అతడి ప్రాణాలు విలవిల లాడిపోయినాయి. అంచేత అపరిమితమయిన ధైర్యం తెచ్చుకుని, మనస్సు

లోని వ్యథను దాచిపెట్టుకోవాలని "నిన్న మళ్ళీ అక్కడకు వెళ్ళాల్సి వచ్చింది. తిరిగి రావటానికి రాత్రి చాలా పొద్దుపోయింది—" అంటూ ప్రారంభించాడు.

నిశీథ్ చటుక్కున లేచినిలబడి, "నువ్వుకూడా బైటికి వస్తున్నావా? పద ఇష్టం కలసే వెళదాం... ఏదీ, చటుక్కున కాసిని తమలపాకులు ఇయ్యి" అన్నాడు.

అతడి మాటను తోసిపుచ్చలేక వెనక్కి తిరిగి మనసు అతడితో కూడా బయలుదేరాడు. నాలుగడుగులు ముందుకు పోయాక ఎలాగో తననుతాను పదిలపరచుకుని, అతడు హఠాత్తుగా "ఈ ఉత్తరం ఆమె నీకు ఇచ్చింది నిశీథ్ అన్నయ్యా! తీసుకో, నేను కొంచెం అటువెళ్ళి వస్తాను" అన్నాడు.

"సరే ఇయ్యి" అని నిశీథ్ ఉత్తరం అందిపుచ్చుకుని జేబులో పెట్టుకున్నాడు. మరికొన్ని అడుగులు ముందుకుసాగి, మెయిన్ రోడ్డు మీదికి వచ్చాక—హృదయాన్ని ధైర్యంగా చిక్కపట్టుకుని "కాదులే, పద నీతోనే వస్తా" అన్నాడు.

"అదేమిటి? నీకేపనయినా వుంటే అది అయినాకే రా"

మనస్సులోని నైరాశ్యాన్ని కప్పిపుచ్చటానికే ఆగ్రహపడుతున్నట్లు అతడి కంఠస్వరం ఎంతో స్నేహార్ద్రంగా ఉంది. కాని అస్వస్థతలోని ఆఘాతం మాత్రం తగిలిందిమనస్సుకు. అయినా యుద్ధం చేయబోతున్న సూచనలేమీ కనిపించక పోవటం చూసి మనసు ఒగ్గరంగా నవ్వుతూ—"నువ్వు ఎన్ని కేకలేస్తావో అనుకున్నాను అన్నయ్యా!" అన్నాడు.

నిశీథ్ ఆమాటకు అడ్డువచ్చి "ఇంక ఆమాట ఎత్తవలసిన పనిలేదు భాయీ!" అన్నాడు.

"ఎందుకని అన్నయ్యా?"

"పిల్లలు బావిలో అడుగు పెట్టినప్పుడు — వాళ్ళని ఎలాగో వారించాల్సిందే; కాని అడ్డుపెట్టటంవల్ల పీడించటం తప్ప మరో ఫలితం ఉండదు"

"కాని మనస్సులో నాకేమాత్రం కాలుష్యంలేదు అన్నయ్యా!"

"మంచిదే. కాని నాకేమనిపిస్తుందో తెలుసా? అలాంటి సంకోచాలు ఎక్కడైయితే ఉంటాయో పాపంకూడా అక్కడే తల ఎత్తుతుంది"

ఆమాటకు అడ్డువస్తూ — "నీకు తెలియదు అన్నయ్యా. కేవలం కొంచెం ఉపకారం చేయాలని ఉత్సాహంతో నే —"

నిశీథ్ నవ్వుతూ — "కాలుష్యం ఎప్పుడైతే ఎక్కువవుతుందో — అప్పుడు చాలామంది ఇలాగే సత్ప్రవృత్తుల వేషం వేసుకుని ఎదుటకు వచ్చి నిలబడతారు. ఆపన్నులను రక్షిస్తామనుకునేవాళ్లు కొందరూ — కష్టాల్లోంచి ఉద్ధరిద్దామనుకునేవాళ్లు కొందరూ — కాని అవన్నీ కేవలం నోటిమాటలే. అవి సత్యమనే రాతి గోడకు పునాదులు కాకపోవటంవల్ల ఆ భావం రెండు రోజుల్లోనే లుప్తమైపోతుంది. దానితోపాటు వాళ్లంతట వాళ్లే పట్టుబడతారు. ఎందుకంటే అంతరంగంలో ఉన్న అసలు మనిషి లజ్జాగుంఠనాన్ని తొలగించుకుని బైట పడతాడు" అన్నాడు.

నిశీథ్ ఒక బస్ దగ్గరకు వచ్చి ఆగి, ఆ మాటలను అక్కడితో వదిలేసి బస్సులో ఎక్కాడు. ఆతర్వాతకూడా అన్నయ్యను అనుసరించి తన దోషం ఏమాటలో సంలిఖితమయిందో సరిగ్గా తెలుసుకోలేక అలాగే చూస్తూ నిలబడిపోయాడు మనీష్.

సాయంకాలంపూట తులూ కాళ్ళూ కడుక్కుని నిశీథ్ టిఫిన్ తీసుకోటానికి కూర్చున్నాడు. మనీష్ దగ్గరకు వచ్చి "నేను కొన్నాళ్లపాటు పశ్చిమదేశానికి వెళుతున్నాను అన్నయ్యా!" అన్నాడు.

మాధవి విచలితురాలై "అదేమిటి? ఇలాంటి అసమయంలోనా?" అంది.

మనీష్ తెల్లబోయాడు. అతను విపన్నదృష్టితో నిశీథ్ కేసి చూస్తూ ఇంచుమించు హితుడిలా అలాగే నుంచున్నాడు. నిశీథ్ గంభీర ముఖంతో "పోనీ, ఇంతశ్రమ పడ్డాక వాడికెలాగూ కొంచెం విశ్రాంతి అవసరం" అని సమాధానమిచ్చాడు.

మాధవి కోపం తెచ్చుకొని — "పరాయి దేశాలలో విశ్రాంతి ఎక్కడ లభిస్తుందేమిటి? తీర్థయాత్రల్లో సేవచేయటానికి వెళ్ళి ఎంత ఇబ్బంది పడివచ్చాడో జ్ఞాపకం లేదూ? మీరు ఏమైనా చెప్పండి. ఇల్లో ఉండి నా ఉపచారాలవల్ల పొందే శాంతిసౌఖ్యాల్ని నూరోసారైనా స్వర్గానికివెళ్ళినా పొందగలడా లేదా అన్నది సందేహమే" అంది.

నిశీథ్ నవ్వుతూ — ఎంత మంచి వస్తువునయినా కొంచెం దాచుకుని పొదుపుగా భుజించటం మంచిది. అధికంగా పొందటం కూడా క్రమశః ఎక్కువయింది. అంచేత కొంచెం వదని కూర్చోకపోతే పాపం ఎలాంటి అజీర్తి సంభవిస్తుందో! తెలుసా?" అన్నాను.

మాధవి మరింత క్రుద్ధురాలై "తెలియనిమాట నిజమే! ఎక్కడో అక్కడ చూసి పెళ్లిఅంటూ ఒకటిచేసి సంసారిని చెయ్యాలి, లేకపోతే రాత్రిం పగళ్లు భూతాలలాగా పనిపాటా లేకుండా ఒకటే తిరగటమాయె! వద్దు మరేదీ! వారి మాట వినకు నువ్వు; నేను మీ అక్కదగ్గరకు వెళుతున్నా — వచ్చే నెలలో నీకు పెళ్లి చేయించితీరుతా" అంది.

నరేష్ పరిహాసపూరితమైన కంఠంతో చిరునవ్వు నవ్వుతూ "అయితే ఇకనేం? పెళ్లాలోచన తీర్పు వచ్చినట్లన్నమాట. ఇక భయపడనక్కర్లా. ఎక్కడికి వెళ్ళేదీ నిశ్చయించుకున్నావా మనీష్?" అన్నాడు.

"ముందు ఎక్కడికైనా వెళ్లి ఒక రాత్రో యుండి రావాలి"

"కూడా ఎవరొస్తారు?"

"పెద అక్క. అసలు ఆ ఇల్లు పోయిన దుఃఖం ఆమెను [illegible] చేసింది"

మాధవి తన సానుభూతిని వెలిబుచ్చుతూ "కాదా పాపం! వదినను తీసుకు వెళ్ళేటట్లయితే ఒక చేయతగినపని చెయ్యవచ్చు; ఇంకెక్కడైనా ఈ దుఃఖం జ్ఞాపకం ఉండదు. ఎలాంటిపిల్లలు పోయారు పాపం! ఆమెను కాశీ గయా కూడా తిప్పుకువస్తే అక్కడికి వెళ్లినఫలమూ ఉంటుంది. దేవతాదర్శన లాభమూ కలుగుతుంది" అన్నది.

"అదేం కాదు వదినా! తీర్థాలకెడితే పట్టి గందరగోళం గిజిబిజి తప్ప— వచ్చే లాభమేమీ లేదు."

నరేష్ ఆమాటలనే సమర్థిస్తూ— "అప్పుడు, [illegible] తీర్థయాత్రలు [illegible] తలు జేసుకొంటున్నారే [illegible] ఎక్కడ చేసుకునే [illegible]. స్వాభావికమైన ముక్తి [illegible] సాక్షాత్కారాన్ని పొందగలుగుతున్నారో ఆ మహాత్ములదే ప్రత్యేకమైన మార్గమన్న [illegible]. అక్కడికి [illegible] పోయేమాట నిజమే అయినా కొంత మార్పు [illegible]. [illegible] ఇంక తెలుసుకునేందుకు అవకాశమే ఉండదు చూడు!" అన్నాడు.

మనీష్ నవ్వుతూ "నిశ్చయంచూచావా అన్నయ్యా?" అని అడిగాడు.

నిశీథ్ ఉదాసీనంగా "లేదు, జేబులోనే ఉంది; చూస్తావిప్పుడు. పద, అందాకా కాస్సేపు క్లబ్బుకెళ్ళి తిరిగివద్దాం" అన్నాడు.

రెండుమూడుసార్లు ఉత్తరం సంగతి చెవిని పడేసరికి మాధవి మనస్సు కొంచెం విచలితమైంది. మంచి చెడ్డ విషయాలు తమముందర బైటపెట్టడానికి అయిష్టంగా ఉండేవాళ్ళెవరుంటారు! పోనిద్దూ పాడు; ఆ మగవాళ్ళ సంగతులు మనం చెవిని పట్టించుకోకుండా ఉండటమే మంచిది_అని అనుకుంది ఒకసారి. కాని మరుక్షణంలోనే మళ్ళీ ఇంతకు ముందెప్పుడూ భర్త తన ముందర ఏ సంగతీ దాచిఎరుగడు. అయినామరి ఇప్పుడు ఏమిటి ఈ కొత్తపద్ధతి! ఆ ప్రబంధువుల అతిరహస్యాలెన్నో బైటపెట్టడానికి వెనుతీయనప్పుడు ఇవాళ ఈదొంగచాటుతనందేనికి? అనిపించింది కాని ఆప్రశ్నకు సమాధానం బుద్ధిపూర్వకంగానే ఆలోచించలా ఆమె. ఆలోచిస్తే పవిత్రుడైన భర్త జీవితచరిత్రలో క్షణికసందేహమైన కాళిమను ఆపాదించినట్లు అవుతుంది.

కిరసనాయిల్ వాడువచ్చి డబ్బుఅడిగాడు. మరో రోజునయితే ఆలోచన అవసరం లేకుండా పెట్టితీసి డబ్బు ఇచ్చేసేదే మామూలుగా. కాని ఇవాళ అలా చెయ్యలేదు. మెల్లిగా భర్తజేబులోంచి మనీపర్సు తీసి అందులోంచి ఒక పావలా తీసిఇచ్చింది. తర్వాతమళ్ళీ ఆచొక్కా యథాస్థానంలో పెడుతుండగా ఆ జేబులోఉన్న కవరులో ఏదోఉన్నట్లు చూసింది. విపరీతమయిన లాలస ఆమె హృదయాన్ని ఊగిసలాడించింది. ఇలాంటి చోట్లనే మానవులకు మొదటిసారిగా అధఃపతనం ప్రారంభమవుతుందనుకుంటూ!

రాత్రి కొంచెం ప్రొద్దుపోయాక నిశీథ్ ఇంటికి తిరిగివచ్చాడు. భోజనమయ్యాక మంచంమీద పడుకుని తాంబూలం నములుతూ ఉండగా మనీష్ ఇచ్చిన ఉత్తరం సంగతి జ్ఞాపకం వచ్చింది అతడికి. వెళ్ళేముందు మనీష్ ఒట్టు వేసుకుని "ఒకసారి చూడు అన్నయ్యా! ఆ అభాగ్యురాలు ఏం కావాలంటున్నదో ఆ కాస్త చూచినంతమాత్రాన నీకేమంత వచ్చేనష్టం లేదనుకుంటా. అదీకాక పరులకు సేవ చేసేభారం బుద్ధిపూర్వకంగా నెత్తిన వేసుకున్నప్పుడు ఇలాంటిదాన్ని తీసుకెళ్ళి గోతిలో దింపటం మంచిది కాదని నేను బాహాటంగా చెప్పగలను" అని చెప్పివెళ్ళాడు.

నిశీథ్ లేచి చొక్కాలో చెయిపెట్టాడు. కాని ఏకారణంచేత నయితే ఉత్తరం అక్కడ లేకుండా పోయింది. వెతికినా దొరకలేదు.

సరిగ్గా ఆ సమయంలో అన్నం తింటున్నట్లుగా పనిలేసి మాధవి ఏదో మనస్సులో నొచ్చుకుంది. తర్వాత చేతులూ మూతీ కడుక్కుంటున్నట్లు ఒకటి రెండుసార్లు నీళ్లుతెచ్చి అక్కడా ఇక్కడా పారపోసింది. చివరకు వచ్చి బోర్లగాపడుకుంది. నిరీక్ కుంచించుకున్న ఆమె ఒంటిమీద చెయ్యివేసి, నిమురుతూ "కొంచెం సావకాశంగా అటు తిరిగి రానీ నన్ను!_కడుపులో నొప్పిగా ఉంది." అన్నాడు.

జీవితంలో ఇదే మొదటిసారిగా మిథ్యను ఆశ్రయించి ఇద్దరూ దూర దూరంగా తప్పుకు పోసాగారు ___ కాని తమ ఆలోచనలను మాత్రం ఎవరూ అరికట్టుకోలేకపోయారు.

ఉవ్వెత్తుగా వస్తున్న దుఃఖవేగాన్ని అణచుకొని మాధవి భర్తకు కుడి వైపుకు వచ్చి పడుకుంది. మర్మభేదకమయిన వేదన ఆమె హృదయాన్నంతటినీ కలచివేచి, అంతర్వేదనను పోగొట్టుకునేందు కుపయుక్తమైన యుక్తులతో ప్రపంచమంతటినీ తాపదగ్ధం చేయాలని అనుకున్నా అది హింసాసాధనమని నిగ్రహాన్నే వహించింది.

పక్కనున్న ఈవ్యక్తికి స్వబుద్ధితో సర్వస్వము ఇచ్చేసి తాను ఈనాడు బికారికా నిలబడింది ఎందుకోసం? ప్రాణప్రదమైన ఆ ప్రేమ దాసంతో ఈ ప్రపంచాన్ని నాదిగా జేసుకోవాలని కాంక్షించాడంటే_కేవలం ముఖంలో కన్పించే బాహ్య సౌందర్యాస్వాదన కోసమేనా? ఇంకేమీ కాదా! వ్యాపారంలో ఆయన అంతా పోగొట్టుకుంటూ ఉంటాడు; ఇతరులు చూడగా కూడా దొంగనోట్లతో సహాయం చేసుకుంటున్నా సంతృప్తి పడరువాళ్ళు. ఎవరిదోషం? స్త్రీలకు స్త్రీత్వాన్ని ప్రసాదించి పురుషుల మానసికయంత్రాలకు అర్పణం జేయించాలనే మతిస్థితి సృష్టికర్తకు ఎవరుకలిగించారు?

ఆమె హృదయంలోంచి వస్తున్న నిట్టూర్పులవేగాన్ని నిగ్రహించుకోలేకపోయింది. సహించరాని ఆవేశంతో వణుకుతూ లేచి నిలబడిందామె.

నిద్రమత్తుతో "ఎక్కడికివెడతావు?" అని అడిగాడు నిరీక్.

"బైటికి"

ఆ కంఠస్వరం ఎంత గూఢమైందో గ్రహించేటంత ఓపిక నిరీక్ కు లేకపోయిందప్పుడు. అంచేత మరో ప్రశ్న వెయ్యాల్సిన అవసరమున్నట్లు తోచలా. మాధవి మెల్లిగా గదిలోంచి బైటికివెళ్ళింది.

హృదయంలోని ఏహ్యభావనంతా ఒక్కసారి వెళ్లగ్రక్కాలని కోరిక పుట్టినా—అలా చెయ్యలేకపోయింది. ఆగ్నేయగిరి తాలూకు అగ్నిస్తూపం మాత్రం ఒకటి హృదయంలో అణిగిపడివుంది. చల్లగాలి హృదయంలోని మంట నంతా చల్లపర్చటానికి ప్రయత్నిస్తోంది.

మర్నాడు తెల్లవారగట్లనే నిశీథ్ లేచేసరికి ఇంకా మాధవి నిద్రపోతూనేవుంది. ఒక చక్కని ప్రశాంతత ఆమె దేహమంతటా విస్తరించివుంది. ఈసమయంలో భార్యను నిద్రాదేవి ఒడిలోంచి లేవతీయడానికి ఎందుకనో అతడికి మనస్కరించలా. మెల్లగా ఉదయం షికారుకు వెళ్ళాడు.

పెద్ద కాలీఫ్లవర్స్ రెండు చేతపట్టుకుని తిరిగివచ్చి సంతోషం వెల్లివిరుస్తూన్న కంఠంతో "ఇదిగో ఈవేళ తోటలో ఈపూలు దొరికాయి. చూశావా ఎంత పెద్దవో! తీసుకో—చక్కగావండు. నీకోసం ఒక్కటయినా వృథాగా పోనియ్యను," అన్నాడు.

మాధవి శరీరం, తెలియకుండానే ఒక్కసారి కంపించిపోయింది. కాలీఫ్లవర్ అంటే ఆమెకు చాలా ఇష్టమే; అయినా తమ తోటలోంచి కాకపోతే తను ముట్టుకోదామె. ఆసంగతి భర్తకు తెలుసు, నిశీథ్ తీసుకువచ్చి ఇచ్చిన ఉపహారం ప్రేమకు ప్రతిదానమో—లేక చేసినపనిని మన్నించడానికి చేస్తున్న లంచమో తెలుసుకోలేకపోయిందామె. మనస్సులోని తుఫానును మనస్సులోనే బిగబట్టుకుని చెయ్యిచాచి తీసుకున్నది.

మధ్యాహ్నం తీరుబడిగా కూర్చున్నప్పుడు ఈ సంఘటనంతా మరోసారి స్మృతికి తెచ్చుకుని ఆలోచించుదామని అనుకుంటూవుండగా—చటుక్కున కిటికీ దగ్గరగా ఎవరో చప్పుడుచేశారు. కిటికీ రెక్క ఒకటితీసి ఆమనిషి ఎవరో చాటుగా చూద్దామని అనుకుంది మొదట్లో. తర్వాత కిటికీ గడియతీసి అక్కడనిలుచునివున్న ఆ స్త్రీనిచూసి "ఏం కావాలి మీకు?" అని అడిగింది.

గుమ్మందగ్గరనుంచి ఆయువతి సగంతెరిచిన కిటికీదగ్గరకువచ్చి "నిశీథ్ బాబు ఇల్లు ఇదేనా" అని అడిగింది.

"ఆఁ ఎక్కడనుంచివచ్చారుమీరు?"

"ఎంతో దూరంనుంచి వచ్చానండి—నిశీథ్ బాబు ఇంట్లోలేరా ?"

"లేదా. ఏపని వుందేత్తో మీకు?"

"చెబుతాను. ఒక్కసారి తలుపుగడియ తీయండి_చూచాయగా నేనూ ఆడదాన్నే"

మాధవి గంభీరకంఠంతో — "క్షమించండి _ నాతో అవసరం లేనప్పుడు—"

ఆ యువతి ఆ మాటకు అడ్డువచ్చి చంచలమయిన హాస్యంతో— "బావుంది. అతిథి అభ్యాగతులు ఇంటికి వస్తే ఇలాగే తలుపులు బిడాయించి ఉంచుతారా? గృహయజమానుల దృష్టిలో చూస్తే ఈపద్ధతి సుందరంగానే తోచవచ్చు; కాని ఆ వచ్చినవారికిమాత్రం—"

మాధవి కోపగించుకుని "దయచెయ్యండి మీరు_ఈఇంట్లో ప్రవేశించే అధికారం లేదు మీకు" అంది.

"గృహయజమాని వున్నట్లయితే ఆ అధికారాన్ని పొందేదాన్నే"

"మంచిది, వారు వున్నప్పుడే రావచ్చు"

"ఇంక వేళాకోళాలతో పనిలేదు అక్కా! తలుపుతీయి."

మాధవి మనస్సు ఒక్కక్షణం చంచలమయింది. ఈ అపరిచితురాలు భర్తకేమైనా ఆత్మీయురాలై ఉండవచ్చుకదా! బహుశా అయివుండవచ్చునేమో! మరుక్షణంలోనే నిన్నటి ఉత్తరం ఉజ్జ్వలాక్షరాలతో ఆమె మనోదృష్టిలో ప్రకాశించసాగింది. ఈ దైన్యభావంలోపడి, కింకర్తవ్యతా మూఢురాలై "మీరెవరు?" అని అడిగింది.

"చెబుతాను అక్కా! నీ కాళ్లు పట్టుకుంటూ; ఒక్కసారి తలుపుతెరు. ఈమూర్ఖురాల్ని కళ్లనుంచి తప్పించుకుని కాస్త బ్రతికిపోతాను"

మాధవి ఇంక ఊరుకోలేక పోయింది. సందేహాలన్నీ దూరంగా త్రోసిపుచ్చి తలుపుతెరిచింది. స్త్రీ ఏమయినా సహిస్తుంది; కాని సాటి స్త్రీశీలానికిఆఘాతం కలిగితే మాత్రం సహించలేదు. ఆమె లోపలికివచ్చి మళ్లీ తలుపులువేసి_ "టోకరాఇచ్చి లోపలకు ఎలారాగలిగానో చూడు అక్కా! ఈసారి నీతో పాటు గృహయజమానత్వంలో భాగంతీసుకున్నాకనే మిగతా విషయాలన్నీ" అంది.

ఈ పరిహాసానికి సమాధానం కూడా సహజంగానే ఇవ్వదలచుకుంది మాధవి; కాని ఇవ్వలేకపోయింది. ఒక్క క్షణం బిగ్గరగా నవ్వి; "నేరు చెపితే నీకు కవంతయినా టోకరా ఇవ్వలేదనే ఉద్దేశ్యంతోనే చెప్పలేదు అక్కా! నీతో నాకు ఎంత పరిచయంలేదో—బాబుగారితో నాకంత పరిచయముంది. అదేనన్నమాటేమిటి? ఒకనాడు టోకరా ఇచ్చి ఆయన బిచాణా కూడా లాక్కున్నాను. వారు ఎప్పుడొస్తారు అక్కా—రాత్రికా? అంతసేపూ నిన్ను ఇబ్బంది పెట్టనా? ఉండనులే—మళ్లీవస్తా అప్పుడు. ఏంమనిషి? ఆయన్ని చూడాలని అనుకుంటున్నా. నేను వచ్చాననిమాత్రం చెప్పకు. అలాఅయితే సిగ్గుతో ముసుగెట్టుకుని కూర్చోవచ్చు బహుశా. మగవాళ్లను అగంచేసుకున్నానని మహా గర్వం ఉండేదినాకు. కాని ఈయన ఆ గర్వాన్ని భగ్నంచేశారు" అన్నదమల.

మాధవి నిశ్చలపాషాణమూర్తి లాగా స్థిరదృష్టితో ఎదరవైపుకు చూస్తూ అలానేనుంచుంది. కొత్తగావచ్చిన ఆ యువతి వెడదామని లేచి ఏమనుకుందో మళ్లీ చటుక్కున చతికిలపడి "కాసిని మంచినీళ్లు యిస్తావా?" అంది.

మాధవి గంభీర కంఠంతో "ఆఁ. నాచేతులమీదుగా తలుపుగడియ తీసి నిన్నెప్పుడైతే ఇంట్లో ప్రవేశించనిచ్చానో—అప్పుడింక నీళ్లే నన్నమాటేమిటి—ఇంకెన్ని ఇవ్వాల్సివస్తుందో?" అంది.

విస్మయ వ్యాకులమైన నేత్రాలను పైకెత్తి "ఏమిటంటున్నావు అక్కా?" అన్నది అమల.

మాధవి చటుక్కున అమాట మార్చి "ఏమ్లే! ఏంలేదు. ఇంట్లో నౌకరు లేడు చెల్లీ! మిఠాయిఅయినా తెప్పించి పెట్టలేకపోయాను. వారికోసం హల్వా అదీచేసిఉంచాను. అదే కాస్త తిను వెళ్ళు" అంది.

"అదెలా అక్కా! మగవాళ్ళకోసం——"

"మరేంఫర్వాలా. నా సంతోషంకూడా వుందిగా, అందులో తీసుకున్నంత మాత్రాన అంతతప్పుపట్టలేదులే శాస్త్రం"

అమల వెళ్ళిపోయింది మాధవి విశ్లేషురాలై తనముఖంలో నిచింతారేఖలను తుడుచుకోటానికి ప్రయత్నించింది. కాని ఏమాత్రం తుడుచుకోగలిగింది?

నియమితసమయానికి నిరీక్ష తిరిగి రాగానే మాధవి ఫలహారంపళ్ళెం చేత పుచ్చుకుని వచ్చినిలబడి "ఇవాళ ఒకరు మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చారు" అంది.

"ఎవరు?" అన్నాడు ఉత్కంఠితుడై నిశీష్

"ఒక స్త్రీ. ఆమెతో మీకు పరిచయం ఉందని- ఆమె పేరు అమల అని విన్నాను"

నిశీష్ ఆశ్చర్యపడుతూ చేతిలో ఉన్న పళ్ళెం కిందపడేసి "ఎవరూ, ఎవరూ?" అన్నాడు.

"అమల- ఎక్కడో ఇక్కడే నట ఉంటూ ఉంటుందట!"

కంఠం అస్వాభావిక గాంభీర్యంతో నిండిపోయింది. నిశీష్ తొట్రుపడుతూ లేచి నుంచుని "ఎంత సిగ్గుమాలిన సరసం! ఒకసారి శిక్షించటం అసహ్యం- నేనెప్పుడో—" అన్నాడు.

మాధవి అడ్డువచ్చి "ముందుగ ఒక మాత్ర వేసుకోండి; ముఖ్యంగా ఆ స్త్రీ గావుంది అని తెలిసింది నేను చూడటానికి వెళ్ళాలి" అంది.

"మంచిది. నేను వెళ్ళేదానికి అదే. పద. నిన్ను అక్కడ దింపి వేస్తాను. వచ్చేప్పుడు మళ్ళీ ఇద్దరమూ కలిసే రావచ్చు" అన్నాడు నిశీష్.

7

అక్కతో వాదించటంలో ఓడిపోయి, ఆమెతో కూడా మనీష్ మధుపూర్ వచ్చి దిగాడు. ఇక్కడికి రావడానికి అసలైన కారణం ఏమిటో బిస్సయి పైకి చెప్పలేదు. అనావశ్యకమని అనుకోవటంవల్ల మనీష్ ఆమెను అడిగనూ లేదు. నూయర కాలం చాదస్తాలలో ఇదీ ఒకరకమైన పిచ్చితనం అని తెలుసు అతడికి.

అందంగా ఉన్న ఒక బంగళా ఎదుట ఉన్న మైదానంలోకి వచ్చి కాళ్ళుచాపి పడుకుని నిస్సంగ జీవిత పుస్తకంలోని పేజీలను పేజీలు తిరగేస్తూ, తృప్తి సుఖాలతో ఆ కాస్సేపు అయినా విసుగట కలగకుండా చేసుకుంటున్నాడు. సరిగ్గా ఆ సమయానికి పెద్దకుక్క ఒకటి గట్టిగా తులేసుకుంటూ వచ్చి—చపలచిత్తులో పుస్త

కాన్ని బలవంతంగానే లాక్కుని పారిపోయింది దూరంగా. దానితోపాటు వెనకాలనుంచి కిలకిల నవ్వుతున్న చప్పుడుకు ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు—ఎనిమిదేళ్ళ కుర్రాడొకడు నోటికి చెయ్యి అడ్డుపెట్టుకొని నవ్వుతున్నాడు.

మనీష కొంచెంకోపంతో "ఆ కుక్క నీదేనా అబ్బాయ్?" అని కేకేశాడు.

"'కాదు' అక్కడి. 'సుల్తాన్' అంత అల్లరికుక్క కాదులెండి. మీరు దాన్ని అపహారం చేసుకుంటున్నారు, కాని మొత్తానికది చెడ్డదికాదు. మీతో స్నేహం చేసుకోవాలని బుద్ధి పుట్టిందేమో—అందుకనే పుస్తకాన్ని లాక్కుని మాట్లాడించింది. సరిగా మనుష్యుల స్వభావమే దానిదికూడా. ఇదుగో చూడరాదూ పిలుస్తాను. సుల్తాన్! ఆ పుస్తకం ఇచ్చెసెయ్ వారికి."

సుల్తాన్ కాస్త దూరంలో నిలబడి వ్యగ్ర కౌతుకంతో మనీష ముఖం కేసి చూస్తోంది—పట్టుకోటానికి వచ్చిన వాళ్ళతో పారిపోదామని ఇచ్ఛ ఉన్నట్లు. చిన్నయజమాని పిలుపుతో ఆటలమీద ఇక నిరాశ చేసుకుని సుల్తానుల్లాగానే ఠీవిగా నడుస్తూ మెడవంచుకుని ముందుకువచ్చింది. మధ్య మధ్య ఆ కుర్రాడి ముఖంకేసి—"ఇలా ఆటల సంతోషంలో అడ్డురావటం మంచిది కాదుసుమా!" అన్నట్లు బెదురుచూపులు చూసింది.

పోయిన పుస్తకాన్ని మళ్లీ చేతపుచ్చుకుని—సంతోషిస్తూ మెల్లిగా ఒకటి రెండుసార్లు ఆ కుక్క వీపు చరిచాడు. ఆ కుక్కకూడా ఆనందంతో కింద పడుకుని దొర్లి లేచి, ముందరకాళ్ళతో అతడి కుడికాలు కావలించుకొన్నట్లు పట్టుకుని, దానికిబదులు అతడి బూట్ మీద మెల్లగా కొరికింది.

ఆ కుర్రవాడు చటుక్కున "భయపడ నవసరములేదు. అది కరవటం కాదు నిజానికి. ఆటలలో అది ఎంత ప్రేమ కనబరుస్తుందో ఏం చెప్పను!" అన్నాడు.

ఈ కుర్రస్నేహితుడి మధురాలాపాలకు ముగ్ధుడై మనీష నిశ్చేష్టదృష్టితో అతడి ముఖంకేసిచూసిచూసి "మీఇల్లు ఎక్కడ అబ్బాయ్" అని అడిగాడు.

కుర్రవాడి చంచలదృష్టులు నృత్యంచేశాయి. ఉత్సుకదృష్టితో అతడికేసిచూస్తూ—"ఓ! మీకు తెలియదల్లేనండి! మీరు ఎలా తెలుసుకోగలరు?

మీరు కొత్తగా వచ్చినవారుగా! మేము మీరువచ్చినరోజునే చూశాం. కాదు సుల్తాన్?" అన్నాడు.

సుల్తాన్ తన వాలికా, తోకా ఒకటి రెండుసార్లు ఆడించి, ఆసంగతి నిజమేనని రుజువుచేసింది. మనీష్ క్రమశః మరింత ఉత్సుకుడై "అయితే మేము వచ్చినరోజునే చూశావన్నమాట నువ్వు?" అన్నాడు.

"వాహ్! నేను ఒక్కణ్ణే అన్నమాటేమిటి? అక్కా, నేనూ, సుల్తానూ, మా బంట్రోతు భగలూ అందరం చూశాం. భగలూ మిమ్మల్ని సాహేబ్ అన్నాడు. మా అమ్మ అందుకు ఒప్పుకోక బెంగాలీవాళ్ళని నిర్ధారణ చేసింది. ఇవాళ ఉదయం మీరు ధోవతి కట్టుకురావడం చూసి, వాడు పరుగు తీశాడు. వాణ్ణిచూస్తూ పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వాం. ఒక్కణ్ణే ఎంతసేపు నవ్వగలను అని అక్కయ్యను కొంగుపట్టుకు లాక్కువచ్చాను. కాని ఆమె నవ్వటానికిబదులు గదమాయించింది. సరేకాని, ఇలాంటి అవ్యక్తతనుచూసి ఎవరు నవ్వకుండా ఉండగలరో చెప్పండి.

మనీష్ కుతూహలంతో "అది నిజమే! ఇకనుంచి భగలూ చేష్టలు చూసి మీతోపాటు నేనూ నవ్వుతా. ఏమంటావ్?" అన్నాడు.

ఆ కుర్రవాడు మనీష్ చెయ్యి గట్టిగా పట్టుకొని జిజ్ఞాసాదృష్టితో అతడి ముఖంకేసిచూస్తూ "పదండి ఆట్టే దూరంలేదు. అదిగో_అదే ఇల్లు. ఈ సందు తిరగగానే _ 'నికుంజవిలాస్' అని రాసివున్నదే _ అదే ఆ ఎర్రరంగుమేడ. ఇల్లో వాళ్ళందరికీ ఆశ్చర్యం కలిగించవచ్చు. కేవలం ఇతరులను తిట్టి కోపం తెప్పించటానికితప్ప, నేను ఎందుకూ పనికిరానంటుంది మాఅక్క. సరే మీతో చక్కగా మాట్లాడానా లేదా చెప్పండి?నంటూ ఊరకే వాగుబోతే కాదు. ఇతరులను స్నేహంచేసుకోవడంకూడా తెలుసు వాడికి అని అందరికీ తెలిసేట్లుచేస్తాను ఈసారి" అన్నాడు.

ఆమాట పూర్తిచేసి నంటూ తన గర్వానికి తానే ఉద్రిక్తుడయాడు. సరిగ్గా ఆసమయంలోనే చిన్మయి లోపలనుంచి "అన్నంపెట్టాను మనీష్! తిని వెళ్ళు" అని కేకవేసింది.

మనీష్ నవ్వుతూ "నాతోపాటు ఇంకో స్నేహితుడుకూడా ఉన్నాడు అక్కా! అతడికికూడా పెట్టు" అన్నాడు.

తొట్రుపడుతూ చిన్మయి బయటికివచ్చి "ఎవరు, ఎవరు? ఊరినుంచి ఎవరయినా వచ్చారాఏం? ఓ_ ఎక్కడసంపాయించావ్ వీణ్ణి? భలే కుర్రాడు! రా, అబ్బాయీ! మా ఇంట్లోకి రా" అన్నది.

నంటూ మనీష్ చాటున నుంచుని, "ఛీ! ఇదేమిటి మీరు_చూడండి నన్నెంత సిగ్గులో ముంచారో! ఇప్పుడామెను ఏమని పిలవను చెప్పండి? ఆవిడ ఏమవుతుంది మీకు?" అన్నాడు.

"మా అక్క"

"అక్కా! కాదు కాదు; మా అక్క ఇంతో ఇంతేనన్న పెద్దదో అవుతుంది. ఆవిడింకా పెళ్ళి కాలేదు. అలాంటప్పుడు ఈవిడ మీకు అక్క ఎలా అవుతుంది?"

"కాని నేను నీకంటె చాలా పెద్దవాణ్ణినంటూ!

"ఓ! అది నిజమే. నేను అమాయకుడిని ఎలాఅవుతాను? స్నేహితుణ్నికూడా సంపాయించానుగా! అంచేత వయసుసంగతి అసలు జ్ఞాపకమే రాలేదు. సరే కాని ఆమె మిమ్మల్ని గదమాయిస్తుందా? చదవకపోతే కేక లేస్తుందా?"

మనీష్ అవునని ఒప్పుకోగానే ఆకుర్రవాడు అశాంతిగా నిట్టూర్చి, "అయితే అక్క అన్నమాట నిజమే" అని ఒప్పుకుని_"అయితే మీరు చప్పున వెళ్ళి భోంచెయ్యండి. మా ఇంటికి వెళ్ళాలిగా?" అన్నాడు.

మనీష్ తమాషాకి_ "నువ్వు మాఇంట్లో భోంచెయ్యకపోతే నేను మీ ఇంటికి రాను" అన్నాడు.

"కాని అలా వీల్లేదు. చూశావుగా సుల్తాన్‌కూడా నాతో ఉండిపోయింది. నేను ఎక్కడెక్కడికయితే వెడతానో అక్కడికల్లా అదికూడా వస్తూఉంటుంది. మీరు భయపడవద్దు. కాని, అయినా అది కరవటం కాదు. వారికి అదేం తెలుస్తుంది? బహుశా హడావుడిచేసి కేక లెడ్తారు. అదిమరీ అసహ్యంగా పరిణమిస్తుంది. పోనీండి. మీరుభోంచెయ్యండి"

మనీష్ నవ్వుతూ "సరే_అంతకన్న మహోపాయం ఎందుకు చెయ్యకూడదు! ఆ భోజనం ఇక్కడికే తీసుకొస్తాను. ఆ గందరగోళమంతా లేకుండా పోతుంది" అన్నాడు.

నంటూ ఆలోచనాపూర్వకంగా "ఇలా ఊరికే భోజనం చేస్తే ఋణపడినవాడిని అవుతా. అదికూడా అమర్యాదే అవుతుంది" అన్నాడు.

మున్షీ నవ్వుతూ—"బాగానే ఉంది, మీ ఇంటికి తీసుకెళ్ళి నువ్వుకూడా ఏమైనా నాకు తినేందుకు ఇచ్చావంటే—ఆ ఋణం తీరిపోతుంది" అన్నాడు.

"అయితే మంచిదే, రండి అలాగయితే. రావాల్సిందే—కాని టోకరా ఇచ్చి మమ్మల్ని మోసగిస్తేమాత్రం కుదరదు"

చిన్మయి తన్మయభావంతో ఆ కుర్రవాడి మాటలు వింటున్నది. ఈ సారి ఒక్కొక్క అడుగే దగ్గరకు వచ్చి, "నాతో కాస్సేపు మాట్లాడరాదా అబ్బాయ్?" అంది.

తల తిప్పుతూ "ఊహూఁ. మీరు అక్కలు. అక్కలు ఊరికే కొడతారు. అంతకన్న ఏంచేస్తారు?" అన్నాడు నంటూ.

చిన్మయి ఉత్సుకపూర్ణమైన దృష్టితో చూస్తూ నవ్వి "కాని నేను కొట్టను అబ్బాయీ! కేకలుకూడా వెయ్యను" అంది.

నంటూ చంచలుడై "ఇంక ముందుకు రాకండి — ముందుకు రాకండి, సుల్తాన్ చాలాచెడ్డది. అయినా అనిష్టమేమీ చెయ్యదనుకోండి; కాని ఒంటిమీదకు ఎగిరి ఆదరాన్ని వెలిబుచ్చాలనుకుంటుంది. అమ్మ రెండుకళ్ళతోనూ దాన్ని చూపెనన్నా చూడదు. పాపం బైటనే వినయంగా పడుకుని ఉంటుంది. నేనూ అక్కా ఇద్దరమే స్నేహితులం దానికి. ఏంచెయ్యమంటారు చెప్పండి. మీరు వెయ్యి చెప్పినా లక్ష చెప్పినాఅదీ ఎటూ ఒక ప్రాణేకదా!" అన్నాడు!

చిన్మయి అందుకు ఒప్పుకుని ఒడుపుగా కుర్రవాణ్ని ఒళ్ళోకి తీసుకుని, ఈసారి వచ్చినప్పుడు సుల్తాన్‌ను ఇంట్లోనే ఉంచి రావడానికి ఒప్పించింది. అయితే రెండుమూడు గడియలు ఈ కొత్త అక్కతో మాట్లాడ కలిగాడు; అన్నిటికన్నా విశేషం ఈ అక్క తిట్టనూ తిట్టను; కొట్టనూ కొట్టను. పైగా ఒక గంటసేపు వాగినా విసుక్కోలేదు సరికదా—సంతృప్తి కూడా వెలిబుచ్చింది.

ఫలహారమంతా పంచుకుని తిని ముగ్గురూ—మైదానంలోకి షికారు వెళదామని, బైటికి వెళ్ళిపోయారు.

8

"ఎందుకు మీరు మమ్మల్ని ఇలా బాధపెట్టడం? దీని అర్థమేమిటి?"

ప్రశ్నించబడిన స్త్రీ, ధీరశాంతస్వరంతో "దానికి మీరే కారకులు స్వయంగా. మృత్యువు ఒడిలోంచి మీరు నన్ను మళ్లీ వెనక్కి లాక్కురాక పోతే ఈ ఇబ్బంది కలిగేదే కాదు" అంది.

"అనవసరపు మాటలు మానెయ్యండి. మగవాళ్లు యావన్మందీ మీ చేతి ఆటబొమ్మలనిమాత్రం భావించకండి. మీకు అందుబాటులో వుండనిదికూడా ఒకటి ఉంటుందని జ్ఞాపకముంచుకోండి. అక్కడి ప్రశాంతతలోకూడా సౌఖ్యం కలిగించుకోవటం కేవలం అన్యాయమే కాదు; బుద్ధిపూర్వకంగా బాధను కొని తెచ్చుకోవటం" అన్నాడు నిశీథ్ విచలితుడై.

అమల ప్రశాంతస్వరంతో ప్రతివాదాన్ని లేవతీసింది. "కాని దానితో పాటు మేముకూడా మనుష్యులమే అన్న సంగతి జ్ఞప్తికిరావటంలా మీకు. స్త్రీహృదయాల్లోని బుభుక్షనంతా ఏకసంధానం చేసుకుని పుట్టాం మేము. ఆశా ఆకాంక్షలను త్రాగి మత్తిల్లిన మాకుకూడా మనస్సు పురివిప్పి నాట్యంచేయటం సంభవమే."

"కాదు. దాన్ని అణచివెయ్యటం అవసరం" అన్నాడు దృఢస్వరంతో నిశీథ్.

అమల నవ్వుతూ "ఆమాట ఎలాంటిదో ఎరుగుదురా? తన కాంతి నంతా సూర్యుడు ప్రపంచమంతటా తన ఉష్ణకిరణాల రూపంలో ప్రసరింప చేస్తున్నట్లు—చంద్రుణ్ణికూడా తన శీతలత్వాన్ని వదులుకుని ఆకాశంలో ఉదయించమనటంలాంటిది" అన్నది.

నిశీథ్ ఉత్తేజితకంఠంతో "అయితే మీరు చెప్పతలచింది ఏమిటి?— పాపంతాలూకు కాలుష్యం అందరి శరీరాలకూ సోకుతూఉండవల్సిందేనా? పృథివిలో పుణ్యలేశమనేది ఉండనక్కర్లేదా. విలుప్తమైపోవాల్సిందే!" అన్నాడు.

స్ఫుటమైన ఉత్తేజనాఘాతంతో అమలకంఠంకూడా చలించింది. "అయితే మీరుమాత్రం చెప్పాలనుకుంటున్నదేమిటి? ఏ కారణంచేతనయితేనేం ఎవరయినా పథభ్రష్టులైనారంటే జీవనభారం వాళ్ళమీదనే పడుతుంది. కాని తమ కాళ్ళమీద తాము ఎన్నటికీ నిలబడలేరు వాళ్ళు. ఒకవేళ ఇచ్ఛఉన్నా వెనక్కి తిరిగి వచ్చేందుకుండే కవాటం శాశ్వతంగా బంధితమైపోతుంది వారికి. వెయ్యి సార్లు త్రోసినా ఆ తలుపులు తెరుచుకుపడవు."

నిశీథ్ కంఠస్వరంకూడా గాఢంగామారింది. మాటల్లోని ప్రతిపదములు ప్రకూ అతను కొంచెం ఊతంఇచ్చి ఉచ్చరించాడు. "కాదు, అలా అనటంలేదు నేను. నేనే అన్నమాటేమిటి? మనిషి అని అనతగినవాడెవడూ అలా అనటానికి సాహసించలేడు. సంయమంతో తనను తాను నిగ్రహించుకుని ఎవరైతే వెనక్కి రావాలనుకుంటారో — ఆ మార్గాన వారు ముందుకుపోతుంటే — వారికి కన్నుసచ్చి అంతరాయం కల్పించి నిలబెట్టగల శక్తిఅంటూ ఏదీలేదు ప్రపంచంలో. అయినా ఒక్కసంగతి — ఆ వెనక్కితిరిగి రావటమనేది కేవలం మాటల్లో వ్యక్తమయేది కాని అంతరంగికంగా ఉండే పట్టుదల కాదు."

"హేళనచేస్తున్నారు మీరు! ఆ విచారభారం మీది కాదు. బాహ్యవ్యాపారంతో విసుగెత్తిపోయి, మనస్సుకు నచ్చిన మార్గాన్ని ఒకదాన్ని వెతుక్కోవాలని ఎవరైతే కాంక్షిస్తారో వారిది. అదీగాక సంయమమని ఏదో అన్నారే, ఒకరిమీద ఆధారపడిఉండే అవకాశమే కల్పించనప్పుడు — ఇంక అది లక్ష్యమయే సుయోగంమాత్రం ఎక్కడినుంచి?"

నిశీథ్ రూక్షంగా "దాస్యబుద్ధి ఎప్పుడూ ఆ మార్గాన అడుగిడదు" అన్నాడు.

ఇంత కఠినమైనమాట అనేశాక తనలోతానే చిన్నబోయాడతను. ఈ మాటతాలూకు ఆఘాతం ఎదుటనున్న ఆమెశరీరానికి ఎంతవరకు తగిలిందో తెలుసుకోటానికి అమల ముఖంకేసి దొంగచూపులు చూశాడు.

అమల సహజమైన హాస్యధోరణిలో ఆమాట ఎగరకొట్టి — "ఏం ఎందుకని? ప్రేమించాలనే క్షుధ కేవలం మీసొత్తేనా?" అంది.

నిశీథ్ విస్మితుడై బిగ్గరగా "ప్రేమించాలనే క్షుధా?" అన్నాడు.

అమల నవ్వుతూ — "ఉదరంలో ఉండే క్షుధలాగానే — ప్రేమకు కూడా ఒక క్షుధ ఉంది. మనస్సుఇచ్చి మేము మీ ఆ క్షుధను తీర్చగలుగుతున్నాము;

కనుక దాన్ని తెలుసుకోలేరు మీరు. కాని మాకు అలా కాదు. ప్రేమను ఇవ్వటంతోనే స్వాతంత్ర్యమూ కోల్పోతాం మేము. దీనివల్లనే అవకాశమే లభించదు మాకు. మీ దయ ఎప్పుడూ ఈ ఇచ్చేవాళ్ల సమీపానికికూడా రాదు; దాసీవాళ్ల మీద ఇంతదయ ఎందుకు చూపిస్తారు? అందుకనే ఎప్పుడూ పిపాసతోనే ఉండటం మా జీవితాన రాసిపెట్టి ఉంది. దీనికి విద్రోహాన్ని తలపెట్టినా లోక దృష్టిలో మాకు స్థానం శూన్యమై, పతితల మవుతాము. సరే కాని ఆ పతనానికి సహాయ్యం మీరుకూడా చెయ్యరా మాకు? చెప్పండి. న్యాయశాస్త్రాలనేవి మీచేతుల్లో ఉన్నాయి. అంచేత శిక్షను కేవలం మేమే పొందాల్సి వస్తోంది" అంది.

నిశీధ్ వ్యధితకంఠంతో "తర్వాత...? అమలా, మేము ఎంత స్వేచ్ఛాభర్తులమో ఎరుగుదువు. అందుకనే ప్రపంచంలో దేవీపీఠం_మాతృపీఠం మీకోసం వదిలిపెట్టి నిశ్చింతుల మయినాము మేము. మీరు ఆ స్థానంనుంచి దిగజారటం మానేస్తే మా ప్రాణాలు విలవిలలాడుతాయి. మరోసంగతి. మంచివస్తువు నష్టపడ్డంటే_దాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలనేది_జరగేది కాదు. మంచి దానితో కలిపి ఉపయోగించాలన్నా అసహ్యం వేస్తుంది" అన్నాడు.

"కాని___"

నిశీధ్ ఆ మాటను అడ్డువచ్చి_"తెలుసుకున్నాను. నువ్వు ఏదోషాన్ని మామీద వెయ్యాలనుకున్నా వెయ్యి. కాని, ఇదే నీ పెద్దపొరబాటు. స్త్రీ మనువు ఇవ్వక పోయినట్లయితే వారి సమీపానికి పోవటానికి సాధ్యం కాదు పురుషునికి. వెయ్యిమంది పాషండులైనా పతివ్రత తీక్ష్ణదృష్టిముందర చిత్తు అయి తీరాల్సిందే. ఎక్కడైనా దీనికి వ్యత్యయం సంభవించింది అంటే_ అక్కడ స్త్రీ తన స్త్రీత్వాన్ని పోగొట్టుకుని క్రిందికి జారిఉంటుందని నావిశ్వాసం. రమానాథమైత్రా భార్యను వెళ్లగొట్టి_ఆ పక్కింటి సామంతుని కుటుంబంలోని పాషండులు అనిష్టం సంఘటింపచేశారు ___ అంటే ఇందులోని అర్థం అందరికీ స్పష్టంగా కనిపించటంలేదా? పాపభావాలతో ఆమె వారివెనక పడటం అందరికీ బాగానే వ్యక్తమయింది. అందుకనే ఆ దుర్వ్యాపారులు అంత చొరవ చేసుకోగలిగారు...!"

అమల సరియైన సమాధానం ఇవ్వలేకపోయింది. మెదలకుండా తలవంచుకుని ఆలోచించసాగింది. నిశీధ్ తెరచిఉన్న కిటికీలోంచి ఆకాశంకేసి ___

చూస్తూ "అరె పిన్నీ, మా సంసారంలో నువ్వొక పెనుతుపాను అనుకుంటున్నారా ఉంటే అది తప్పనిది. ఇట్లాంటి వాళ్ళు అలాంటి ఉగ్రాంతులవాళ్ళు కారు. అయినా ఒకవేళ నన్ను పవిత్రుణ్ణి చెయ్యాలని అభిప్రాయం ఉంటే నీకు ఇవాళ్టి ఇదే దానికి తగిన అవకాశం" అన్నాడు.

ఆ మాట పూర్తికాగానే నరేశ్ గబగబా ఇంట్లోంచి బైటకి వెళ్ళిపోయాడు. అమల బిగ్గరగా పిలుస్తూ "వినండి, కాస్త ఆగండి. నేను వెనక్కి తిరిగేమార్గం చూపించి వెళ్ళండి" అని కేక వేసింది.

నిర్దయమైన ఇట్లాంటి మర్మ అప్రతిష్ఠాపూరితపు వివరించింది గ. నరేశ్ వెనక్కి తిరిగి రాలేదు. బహుశా అతడికి వినిపించలేదేమో? అలసటయిన దేహభారంతో కూర్చోలేక అమల మంచంమీదికి వచ్చిపడింది.

సరిగా ఆసమయానికే గదిముందునుంచి ఎవరో పిలిచారు.

"అమలాదేవీ"

మెరుపుతీగలాగా అమల ఒక్కసారి లేచి గబుక్కునవెళ్ళి మూసివున్న తలుపులను తెరిచి మూస్తూ "వెళ్ళండి, వెళ్ళండి నాకు చాలా అస్వస్థతగా ఉన్నది" అంది. తర్వాత గుడ్డివాళ్ళలాగా తడుముకుంటూ మంచం మీదికివచ్చి అస్పష్టస్వరంతో "ఓహో... ఆహో. కనీసం ఇవాళ్టికయినా మీ పుణ్యపాద ధూళిని నేను అవమానపరచనీయను" అనుకుంది తనలో.

మామగారి ఇంటికివచ్చి నరేశ్ గబగబా రెండో అంతస్తు మెట్లు ఎక్కాడు. ఆసమయంలోనే పేపరుచదువుతున్నవాడు ఒకడు లోపలినుంచి "ఎవరో వస్తున్నది చూడు రఘూ!" అన్నాడు.

బంట్రోతు తన కునికిపాటును వదులుతూ నిద్రలోంచే ఆశ్చర్యంగా ఉలిక్కిపడి లేచి నుంచున్నాడు. తర్వాత గాభరాపడుతూ ఆ వచ్చినవారికి ఒక సలాము కొట్టి "అల్లుడుగారు" అని లోపలిమాటకు సమాధానం ఇచ్చాడు.

దాంతోపాటు అతడి బానకడుపు కుదుపు కూడా కనిపించింది. "పైటకి వెళ్ళమంటావా—పైటకి వెళ్ళమంటావా నువ్వు, మాయిల్లు మరిచిపోయావా ఇంక మామ్మగారికి రానక్కర్లేదని చెప్పు"

అయినా ఇంకేమి మాట్లాడకుండా ముందుకువెళ్ళి నరేశ్ కోపంనిండిన ముఖంతో "ఇదేమయినా కొత్తబారిష్టరుగారి పద్ధతులా ఏమిటమ్మా? విదేశాచారాలు ఇలాగే ఉంటాయేమో?" అన్నాడు.

లోపలనుంచి పురుషకంఠం ఇలా వినిపించింది. "నీకేం చెప్పాను రా దౌర్భాగ్యుడా! అయినా ఇంకా ఊఁ అంటూ అలా నుంచున్నావా? తిన్నగా వెళ్ళి వెనక్కి దారిచూపించి తలుపులుమూసి రా"

రఘు భయభయంగా నాలుగడుగులు ముందుకువేసి, "ఇవాళ బాబుగారు మామూలుగా లేరు అల్లుడుగారూ! మీరు ఇంటికి వెళ్ళండి" అన్నాడు.

నిశీథ్ నవ్వుతూ— "ఏం ఎందుకనో చెబుతూ! మీ అమ్మగారితో పోట్లాడారా ఏం?" అన్నాడు.

"ఆఁ పోట్లాడాను. ఫో! నువ్వు దూరంగా" అని వినిపించింది.

"ఆఁ. నన్ను దూరంగా పొమ్మంటేమాత్రం ఇంకేమిటిలాభం? జరగవలసిన అపుర్యాదఏమో జరగనేజరిగింది ఇంకా నుంచుంటే—"

కొరడా చేతపుచ్చుకుని ఉన్మత్తుడిలాగా పరుగెత్తుకొనివచ్చి— "చెబుతున్న మాటలు వినిపించటంలేమా? ఈపసంగా వెళ్ళిపో; లేకపోతే కొరడాతో దూరంగా వెళ్ళగొడతా" అన్నాడు కుముదినీకాంత్.

అలా అంటూఉండగానే ఛళ్ళుమని ఒక కొరడాదెబ్బవచ్చి నిశీథ్ నుదుటిమీద తగిలింది. ఇంత అవమానం జరిగినాకూడా తనను కుదుటపరచుకోటానికి ప్రయత్నించి "ఇవ్వాళ మోతాదు కొంచెం ఎక్కువే పడినట్లుంది. బోలెడంత డబ్బు ఖర్చుపెట్టుకొని నువ్వు నేర్చుకునివచ్చిన విదేశ నాగరికత ఇదేనా? దీనికి—" అన్నాడు.

పైకెత్తిన కొరడా ఝుళిపింపుతోపాటు - తన శరీరాన్నికూడా కదిలించుకుంటూ "ఆఁ ఇదే. ఇదే దానికి జవాబు" అన్నాడు.

నిశీథ్ నుదుటిమీది రక్తాన్ని జేబురుమాలతో ఒత్తుకుంటూ, ఎంతో బాధతో—"బాగానే జరిగింది భాయీ; ఇహమీదటకూడా నీ కుటుంబంలో చేరి ఫ్ర్యాంకట్టుకునేటంత ధైర్యంలేదు నాకు. నీ చెల్లెలిని పంపించు, వెళుతున్నాను నేను" అన్నాడు.

"దౌర్భాగ్యుడా! సిగ్గులేని పీనుగా! ఆ ముఖం ఎలాఉందో, ఆ మాటలూ అలాగేఉన్నాయి. ఇంకా నా చెల్లెలు నీ ఇంట్లో అడుగుపెడుతుందనే అనుకుంటున్నావా?"

నిశీథ్ నిగ్రహించుకుని మెల్లగా "కాని ఈ మాటలు ఆమె నోటిమీదుగానే వినదలచుకున్నా నేను. ఒకరి మాటలు మరొకరి నోటిమీదుగా విని విశ్వసించవచ్చునని ఏ న్యాయశాస్త్రం చెప్పినా నేను ఒప్పుకోను. మాధవిని పిలిపించు" అన్నాడు.

"పాషండుడా! ఇంకా ఆమె నీ యెదుటికి వస్తుందనేనా! అహంకారానికిమాత్రం వెలితిలేదు. ఫో దూరంగా"

తర్వాత ఇంకేమయినా మాట్లాడినా మాట్లాడకపోయినా సమానమే అని గ్రహించి, నిశీథ్ తలవంచుకుని కంపితశరీరంతో రఘుకేసి తిరిగి, "బాబుగారు వెళ్లిపోవటానికి సిద్ధంగా నుంచునివున్నారు అని మీ అమ్మగారితో చెప్పు రఘూ! రాత్రి చాలా ప్రొద్దుపోయింది ఇప్పుడు. ఇంక వృథా ఆలస్యం కానీయవద్దు" అన్నాడు.

కాని రఘు లోపలికివెళ్లి సమాధానం తీసుకురానక్కర్లేకపోయింది. మాధవి ఇల్లుఅంతా ప్రతిధ్వనించేట్లు నవ్వుతూ, అతిసహజమయిన కంఠస్వరంతో—"వదినా! అన్నయ్య కోతిని ఎలా ఆడిస్తున్నాడో చూద్దాం రా" అని అనటం స్పష్టంగా విన్నాడు.

ఆ వదినగారి సమాధానం వినే ధైర్యం ఇంక నిశీథ్‌కు లేకపోయింది. అతడు పిచ్చివాడిలాగా తొట్రుపడుతూ ఒక్కొక్కటే నాలుగయిదు మెట్లు దిగి, రోడ్డుమీదికివచ్చి పడ్డాడు.

9

చెట్టుమీదవున్న పిట్టలని, రాళ్ళురువ్వి కిందపడేటట్టు చేసి ఆ కుర్రలూ ఆనందంతో ఎంత పరుగులెత్తారో! ఒకళ్ళను ఒకళ్లు ఎంత తోసుకున్నారో! సుల్తాన్‌ను దూరంగా వదిలేసి ఆ పడిపోయిన పక్షులను పట్టుకోటానికి నంటూకు అదెక్కడిఉత్సాహమో! తన గురి నిష్ఫలమవటం కూడా అతడ్ని ఆనందప్రవాహాన్నుంచి దూరంచేసి ఉంచలేకపోయింది. చివరకు శ్రమ ఓర్వలేని అతడిదేహం ఈపరిశ్రమవల్ల నీరసపడింది. ఆ కుర్రవాడు నవ్వుతూ గడ్డి

మీదపడి దొర్లుతూ "ఇంక నావల్ల కాదు బాబా! ఇంతదుష్టదిఅయిన సుల్తాన్‌తో ఇంక మనుష్యులు వేగగలరా? అక్క ఉన్నట్లయితే దాన్ని అదుపులో ఉంచకలిగేది. ఆమె దగ్గర దీని సకిలింపులు సాగవు. ఏ అల్లరయినా నాతో మాత్రమే" అన్నాడు.

సుల్తాన్ తన చిన్న యజమాని నిందావాక్యాలకు సిగ్గుపడ్డ భావమేమీ కనపరచకుండా, తిన్నగానటూ ప్రక్కకెళ్ళి కాళ్ళుచాచుకుని_పడుకుని నాలిక సగం బైటపెట్టి రొప్పసాగింది. కుర్రవాడప్పుడు దగ్గరకు జరిగి, తన చిన్న చేతులతో దాని మెడను ఆపేక్షగా కావిలించుకుని, "నువ్వు బాగా గుర్తుంచుకో సుల్తాన్! నేను నీమీద కోపపడ్డానా? అశే పిచ్చీ! దానికేమిటి? నువ్వు మరీ అమాయికవుదానివి. నీమీద కోపం తెచ్చుకోవటం ఏమిటి? అబద్ధం కాదు, నిజం చెబుతున్నా. ఇంకా నమ్మకంలేకపోతే అడుగు వీరిని. ఏమంటారు మీరు? ఇది అమాయికమైన పశువు _ దీనిమీద కోపం తెచ్చుకుంటారా?" అన్నాడు.

మనీష్ నవ్వుతూ "ఆఁ. ఆఁ. నిజమే. అయినా మధ్యమధ్య హద్దుమీరకుండా ఉండటానికి కాస్త కేకలెయ్యాల్సివస్తుంది" అన్నాడు.

నంటూ త్రస్తభావంతో _ "అది తెలియదనుకుంటా మీకు. ఎవర్ని కేకలేసేది _ ఎవర్ని ప్రేమిస్తామో వారినే. ఈ విషయం మా అమ్మ నేర్పింది! చిన్నప్పుడు అక్కతో నాకు సెద్ద పోట్లాట అవుతూవుండేది. ఆవిడ గదమాయిస్తే నేను ఏడుస్తూ కూర్చునేవాణ్ణి. అంచేత మా అమ్మ నన్ను పిలిచి _ పోట్లాట ఎవరైనా దారేపోయేవాళ్ళతో పెట్టుకుంటారా?_అని ఈ కిటుకు తెలియచెప్పింది. ఆరోజు మొదలుకుని అక్క నన్ను వెయ్యి చెంపదెబ్బలుకొట్టినా ఏడవలా నేను. అయినా అవి చిన్నప్పటి సంగతులు లెండి!—ఇప్పుడు పెద్దవాణ్ణిఅయాను" అన్నాడు.

ఆ మాటలు మనీష్ వయస్సుకూ తన వయస్సుకూ అట్టే భేదం లేనట్లే మాట్లాడాడు నంటూ. విజ్ఞులస్థానాన్ని మనుష్యులిలాగే స్వాయత్తం చేసుకోవాలని చూస్తూఉంటారు.

మనస్సులోని సంతోషమనే తుపానును గాంభీర్యమనే అవగుంఠనంతో వీలైనంతవరకు కప్పి, "అయితే ఇహనుంచి నిన్ను కేకలేస్తూఉంటాను నంటూ, లేకపోతే నువ్వే నన్ను కేకలేస్తావా?" అన్నాడు మనీష్.

ఆ కుర్రవాడు చంచలకంఠంతో "మిస్సల్నా - వద్దు, వద్దు, అది చాలా అసహ్యంగా కన్పిస్తుంది. మన ఇద్దరిమధ్యా పోట్లాటలూ, చీవాట్లూ ఉండనే ఉండకూడదు" అన్నాడు.

మనీష్ ముఖం చిన్నబుచ్చుకుని "అయితే నువ్వు నాతో స్నేహంచెయ్యవన్నమాట'' అన్నాడు.

నంటూ ఈసారి చిక్కునపడ్డాడు. కాని కాస్సేపట్లోనే ఆ భావాన్ని మార్చుకుని, "బాప్‌రే! అదేమిటి, స్నేహంఉందనిచెప్పి మనలోమనం రాపాడుకోవాలా? మనమంత అజ్ఞానులమా?"

మనీష్ ఒప్పుకోవటమే కాదు, చివరకు చింతాజడితకంఠంతో—"ఈ పోట్లాటలూ అవీ లేకపోయినా మన స్నేహం చాలా కాలం ఉండేదేగా?" అని అడిగాడు.

కుర్రాడు తన ఉజ్జ్వల నేత్రాలను పైకెత్తి "అరె! ఎందుకుఉండదు? ఈ చెట్టుపూలు ఉన్నాయనుకోండి. వీటిని రాలకొట్టి ఈ చెట్లతో పోట్లాడబోతామా? కాని పూలను ఎవరు ప్రేమించరు, చెప్పండి? ఆమెకుమాత్రం తెలియదూ! అక్క మనకంటె వయసులో పెద్దదికదూ!''

ఈసారి మనీష్‌కు తాను నంటూ, సమవయస్కుడననీ, ఒక్కరోజైనా ఇతడికంటె పెద్ద కాదనీ స్పష్టంగా తెలుసుకున్నాడు. నంటూ అక్కను తనూ అక్కఅని పిలవాలిసిందే. అంచేత తిట్లు అనేవి కేవలం అక్కసొత్తు. కుర్రవాడితో స్నేహం ఉండటంవల్ల ఇహనుంచి అక్కచీవాట్లలో తనూ భాగం పంచుకోవాల్సిన బాధ్యత కద్దు.

సులాన్ ఇంతసేపూ తీక్ష్ణదృష్టితో దూరంగాఉన్న వస్తువును దేన్నో తదేకంగాచూస్తోంది. చిన్న యజమానియొక్క పరిశోధనాపూర్వకమైన ఈయుక్తి చర్చమీద దాని మనస్సు ఏమాత్రం నిబద్ధమై లేదన్నసంగతి యథార్థం. అందువలన అది రవంతయయినా సిగ్గుపడినట్లు కనుపించలా. పైగానంటూ కౌగిలి విడిపించుకొనివచ్చి, అది మరింత ఉత్సాహంతోనూ పట్టుదలతోనూ లేచి నిలబడింది. అంతలోనే అస్ఫుటంగా భౌభౌ అని మొరుగుతూ ఎదురుగా ఎక్కడికో పరుగుతీసింది.

"నీ శిష్యుడేదో పిచ్చివాడులా ఉన్నాడు నంటూ! ఇప్పు డేమిటీ ఇహ ఉపాయం?" అన్నాడు మనీష్.

కుర్రవాడు గడబిడపడుతూ లేచి నుంచుని, "కాదు ఎక్కడికిపోతుంది? ఇప్పుడే దాన్ని వెనక్కు మళ్లిస్తాను. చూడరాదూ? సుల్తాన్! సుల్తాన్! డామ్, డెవిల్! తిరుగు...చప్పున వెనక్కి తిరుగు" అని కేకేశాడు.

సుల్తాన్ ఈ పిలుపును నిర్లక్ష్యం చెయ్యలేదు. అయిష్టతతోనే దారి మధ్యలో ఆగి ఒకసారి వెనక్కి తిరిగిచూసింది. తర్వాత తిరస్కారంతో "పెద్ద అవ్యక్తుడిలాగా ఉన్నావే నువ్వు! ఒకపనిమీద వెడుతుంటే ఇలాంటి సమయంలో వెనక్కి పిలిచి అడ్డువస్తావా?" అన్నట్లు చూసింది. మరుక్షణంలోనే మళ్ళా తొట్రుపడుతూ ముందుకు సాగివెళ్లింది.

కుర్రవాడు నవ్వుముఖంతో వెనక్కి తిరిగి "బహుశా దూరంగా ఏదో పసిపట్టి ఉంటుంది. అందుకనే అలా పరుగెత్తుతోంది. లేకపోతే నా పిలుపును ఎప్పుడూ త్రోసిపుచ్చదు" అని సంజాయిషీ ఇచ్చాడు.

మనీష్ నిశ్శబ్దంగా అతని మాటలను సమర్థించాడు. స్నేహితులెవరూలేని ఈ ఊళ్ళో నిర్హేతుకంగా స్నేహమయిన కుర్రవాడు అతనికి నచ్చకపోలేదు. మనస్సుకూ కాలానికీ సంతోషసాధకమయిన ఈ సాధనాన్ని, కావాలనే అతడు మనస్ఫూర్తిగా స్వీకరించాడు. సంతోషకరమైన కుర్రవాళ్ళ ఆటల్లో ఈ రెండు రోజులూ పోగొట్టుకోవడంకన్న ఆనందించటమే అనేకవిధాల మంచిది.

రక్తసిక్తమైన శరీరంతో ఆకుక్క తిరిగివచ్చింది. దానినోట్లో సీమ కుందేలు ఒకటిఉంది. యజమాని పాదాలముందర తాను తెచ్చిన ఆ మాంస భారాన్ని దింపి సంతోషంతో తోక ఆడించసాగింది. "చూశావా ఎందుకు వెళ్ళానో! ఇదితీసుకో, నేను చేసినపనికి మెచ్చుకో—" అన్న అభిప్రాయం వ్యక్తంచేసింది.

కాని నంటూ దృష్టి అటుకేసి లేదు. కళవళపడుతూ అతడు కుక్క అవయవాల నన్నిటినీ చూస్తూ "చూశారా! క్కడికోపోయి తిరిగివచ్చింది దౌర్భాగ్యపుది. ఇంతరక్తం ఆ చిన్నకుందేలుని చంపితే వస్తుందా ఎక్కడైనా! అయితే ఏమిటిజరగవలసింది ఇహ ... ఎక్కడికివెళ్ళను! ఇప్పుడుదీనికి కట్టు కట్టకపోతే రక్తంఆగదు. అయితే... అయితే... — వెళ్ళండి, చూడండి, మీ కాళ్ళమీదపడతాను చూడండి. ఈ దౌర్భాగ్యపుది ఎక్కడో తెగకొట్టుకుని వచ్చింది" అన్నాడు.

పరీక్షగా చూశాక సందేహరహితం చేసుకుని సంతోషదృష్టితో కుర్రవాడు సుల్తాన్ తీసుకువచ్చిన దానికేసి చూస్తూనే—బిగ్గరగా అరుస్తూ "చూడండి, చూడండి, ఎంతపెద్ద సీమకుందేలును చంపి తీసుకువచ్చిందో! మంచి పరాక్రమశాలి అని అనవచ్చుదాన్ని. ఏమంటారుమీరు? కదూ?" అన్నాడు.

ఆమాటలు అంటూ ఉండగానే ఒక అలగాజాతి స్త్రీ, పరుగెత్తుకుంటూ వచ్చి, "బాబూ! బాబూ! మీకుక్క మాకుందేలును చంపేసింది. ఇట్లో దానిపిల్లకూడా బ్రతకదు ఇహ. ఇవ్వండి, దానిఖరీదు ఇప్పించండి బాబూ!" అంది.

నంటూ ఏంచెయ్యాలో తోచక గుటకలు మింగుతూ ఆ వచ్చిన ఆమె కేసి చూస్తూ ఉండిపోయాడు. ఆసుల్తాన్ వేటాడివచ్చిన గౌరవం ఎక్కడికి పోయిందో అప్పుడు...! సహజమైన చక్కని చిరునవ్వు ఎక్కడికి పోయిందో! అతణ్ని ఈచిక్కులోంచి తప్పించటానికి మనీష్ చటుక్కున తన పర్సులోంచి రెండురూపాయలు తీసి ఆమెముందరికి విసిరాడు. ఈ బాబుగారి ఔదార్యం తలచుకుని, పెదవులమీదకు వస్తున్న చిరునవ్వును దాచుకోటానికి ఆరూపాయలను తీసుకుందామనే మిషతో తలకిందకు వంచింది.

"మాకు ఇవో లెక్కలోదికాదు. తీసుకుపో. దానిపిల్ల బ్రతకకపోతే కబురుచెయ్యి. మాఇల్లు ఇదే. ఇంకా ఏదైనా ఇస్తాలే అప్పుడు!" అన్నాడు మనీష్.

ఆ యువతి వెళ్ళిపోయాక నంటూ అభిమానరుద్ధకంఠంతో "మీరు ఖరీదు ఎందుకిచ్చారు?" అని అడిగాడు.

మనీష్ నవ్వుతూ—"మనకే పొరపాటు జరిగిందనుకుంటాను. నీకుక్కే కదా? అయితే నీదగ్గర ఏమీలేదుగా! నువ్వు ఏమి ఇస్తావ్?" అన్నాడు.

కుర్రవాడు కాస్సేపు ఆలోచించి, "అదీనిజమే. ఈ బద్మాష్ కుక్క ఇలాంటిది. కాస్త వదిలేసరికి ఎవరికోఒకరికి నష్టంకలిగించటానికి పరుగెత్తింది. ఇవాళ—ఇంటికి వెళ్ళాక ఇహజన్మలో విప్పకుండా గొలుసుతో కట్టేస్తాను" అన్నాడు.

ఇంచుమించు అందులో కొన్నిమాటలు అర్థంచేసుకున్నట్లు — మెడ వంచుకుని అతడిచేతికిందకువచ్చి ఒదిగిందికుక్క. కుర్రవాడు గర్వంతోనూ కుతూ

హాలంతో నూ "ఏంచెయ్యను చెప్పండి? ఏహో తప్పుడుపని చేస్తుంది-వచ్చి కాళ్లు పట్టు కుంటుంది. దీనికి శాస్తి చెయ్యాలా-లేదా దీనిమీద కోప్పడాలా మీరే చెప్పండి? ఆలస్యమవుతోంది. ఇంక బుజ్జగిస్తూ కూర్చుంటే కాదు. పద. లే. " అన్నాడు.

సాయంకాలపు కిరణాలు అతడి ఒడిలోకి ప్రసరించాయి. మధుర వాయువులో నించివస్తున్న స్నిగ్ధమైనవాసన వారిని పట్టుకుని ఉంచటానికి ప్రయత్నిస్తోంది. మనీష్ గడియారం తీసి, ఒకసారి టైంచూసి,

"ఇంటికి వెళ్లు నంటూ! చీకటి పడుతోంది"

"మరిమీరు?"

"నేనూ ఇంటికి వెడతా"

"ఊహూఁ. అలావీల్లేదు. ఈభారం నామీద వేసి పారిపోతారలేఉండే! పదండి. ఇది మీరే చెయ్యాలి. అక్కకూడా వస్తే కాస్త ఇవ్వవచ్చు, లేకపోతే మీరూ, నేను, సుల్తాన్ ఇంకెవరికీ ఇందులో భాగంరాదు"

మనీష్ నవ్వుతూ- "అక్కను ఒక్కతెను విడిచిపెట్టివచ్చి చాలాసేపయింది. మరోరోజున వస్తానులే" అన్నాడు.

కుర్రవాడు అతడ్ని చెయ్యిపుచ్చుకుని లాగుతూ "ఊహుఁ. అలాకాదు. ఇవాళే - ఇవాళే మీరు మా యింటికి రావాలి" అన్నాడు.

దూరంగా ఒక స్త్రీ కంఠం ఎవరిదో "ఏరా నంటూ! ఎవర్ని ఇలా రమ్మని లాగుతున్నావ్?" అనిపించింది.

కుర్రవాడు బిగ్గరగా నవ్వుతూ— "భగ్‌లూర్ సాహెబ్‌ను పట్టుకున్నాను అక్కా. కాని ఒకణ్ని పట్టుకుని ఆపలేకపోతున్నాను. నువ్వు పరుగెత్తుకురా!" అని కేకేశాడు.

"ఎంత కొయ్యవై పోతున్నావురా! పెద్దమనుష్యులను ఇలా వేధిస్తారా? విడిచిపెట్టు."

కుర్రవాడు ముఖం త్రిప్పుకుని నవ్వుతూ "చూడండి-అవిడే మాఅక్క. భయంలేదులెండి. నన్ను తిడుతుందని మిమ్మల్నికూడా ఇవాళే చీవాట్లువెయ్యదు. రండి, అక్కడేవుంది. ఆమెతో మాట్లాడిస్తాను" అన్నాడు.

ఇంకమీదటకూడా ఇంటికి తిరిగి వెళ్ళటమనే ప్రస్తావన తీసుకురావటానికి మనీష్ కంఠం బిగుసుకుపోయింది. ఓడిపోయినవాడిలాగా జయించినవానికి ఆత్మసమర్పణ చేసుకుని, అతడి ఇష్టప్రకారం వెనక్కితిరిగి బయలుదేరాడు.

10

నిశీథ్ ఒంటరిగా ఇంటికి తిరిగివచ్చాడు. ఆ నిర్జనమైన నిశ్శబ్దరాత్రివేళ రుద్ధద్వారమువెనుక సమస్త వస్తువులూ కలిసి అతణ్ణి పరిహసించాయి. పక్షివిహీనమైన శూన్యపంజరంకేసి చూసినప్పుడు లోకుల మనస్సులు ఎలాంటి స్థితిలో ఉంటాయో—అతడి మానసికస్థితి అప్పుడు అంతకన్న ఏమాత్రం మెరుగ్గా ఉన్నట్లు తోచలేదు. ఆకాశమంతా అలముకున్న మేఘాల జడత్వం హృదయంలో అణచుకుని—నిరాహారంతోనే అతడు మంచంమీదికి వెళ్ళి పడుకున్నాడు. మాధవి ఇంత అభిలాషతో ప్రతిష్ఠించుకున్న ఆ ఇంట్లో సాంధ్యదీపం వెలుగలేదు.

ఆనాడు అవహేళా—ఆ కాంక్షలు మూర్తీభవించిన స్త్రీ, శిశువు అతడి మనోద్వారందగ్గరచేరి పోట్లాడుకోసాగారు. ఒకరు అభిమాన కశాఘాతంలో జర్జరితంచేసి, అతడి దుర్బలమైనమనస్సుకు ఎంతబాధకలిగించారో—మరియొకరు సరిగ్గా అలాగే ఉద్దామమైన లాలసను ఎదుట వరుసగా మెట్లలాగా అమర్చి ప్రతిక్షణమూ అతడి పాదముసోకిన మార్గాన్ని సుప్రశస్తం చేయటానికి ప్రయత్నించారు. కలుషసంస్పర్శలో ఉండి, ప్రత్యేకంగా పవిత్రమైన మార్గాన్ని సంచరించేవారి మనస్సును ఇలానే కాబోలుగా మొదటిసారి ఆకర్షించటం!...

ఆసంగతి స్ఫురించటంతోపాటు అతడు చటుక్కున లేచి కూర్చున్నాడు. మనస్సులో ఏమాత్రం దుష్కృతికి చోటు ఇవ్వటమన్నా సహించలేడతడు. చెమటలుపోసినశరీరానికి కాస్త చల్లనిగాలి సోకటానికని అతడు వీధిలోకివచ్చి నిలబడ్డాడు. సరిగ్గా ఆసమయంలోనే టెలిఫోన్ మోగింది.

ఆశా ఉత్సాహాలతో మాధవి మనసులోని అభిప్రాయాన్ని తెలుసుకుందామని వెనక్కి పరుగెత్తుకుంటూ వచ్చాడు—'ఆమె నాభార్య మర్యాదకోసమని తన అన్నగారి దుర్వ్యవహారాన్ని ఎంతసహించినా, సమర్థించినా భర్తకు జరిగినఅవమానం ఆమెహృదయాన్ని తప్పకుండా బాధించిఉంటుంది. ఇంతకుమునుపు అందరియెదుటా ఆమె కన్పించిన భావం అదికేవలం పైకి కన్పరిచినదే. కేవలం

అన్నగారినీ, అన్నగారి భార్యనూ సంతుష్టపరచటానికే. భర్త తనకు దూరం కాడని ఆమె అంతరంగానికి తెలుసు. కాని ఇవాళ అన్నగారుచేసిన ఈవ్యవహారంతో ఇద్దరిమధ్య శాశ్వతంగా విడిపడిపోయే సూచనలు కన్పించే ఉంటాయి. అయితే యేం? ఉభయులకూ శ్రేయోదాయకమైన పద్ధతే ఉత్తమం అని భావించుకున్నాడు మనస్సులో. దానితోపాటు ఇంతటివరకు తాను అకారణంగా భ్రమపడినందుకు పశ్చాత్తాపపడ్డాడు. క్షమాభిక్షతో ప్రాయశ్చిత్తం చేసి స్వీకరించుదామనే ఆశతో అతడు ఫోను అందుకుని 'హల్లో' అన్నాడు.

"తమరు ఎవరు?" అని వచ్చింది జవాబు.

"నేను నిశీథచంద్ర వంశోపాధ్యాయను. మీరు?"

"పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును"

"ఏం కావాలి?"

"హింసితురాలైన స్త్రీ, ఒకామె తమ ఆశ్రయాన్నీ, సహాయాన్నీ అర్థిస్తోంది. ఆమెను మేము తమదగ్గిరకు తీసుకురావచ్చునా?"

"రండి" అని ముక్తసరిగా జవాబిచ్చాడు.

ఫోను ఆగిపోయింది. నిశీథ్ విమూఢుడిలాగా నిలబడి 'అదేమిటి అలా చేశాను. ఆ స్త్రీ, ఎవరో అడిగానుకాదే !' అని అనుకోసాగాడు.

హింసితురాలైన స్త్రీ విషయం అతడి హృదయంలో మాటిమాటికీ గుచ్చుకోసాగింది. ఎవరాహింసింపబడిన స్త్రీ? ఏదో ఒక అనిష్టసూచకమైన ఆశంక తుఫానువేగినట్లు మనస్సును మథించసాగింది. అయినా ఒకవేళ మాధవి, నిష్ఠురుడైన తన అన్నగారి చేతిలో దెబ్బలుతిన్నదా యేం? అతడి మనస్సు ఆలోచనతో ఎదురుతిరగసాగింది. తనమీద తనకే కోపంవచ్చింది. కోపమూ, బాధా, అహంకారాలతో జోడుకరచుకుని తన చెంపలు తానే వాయించుకుని, "నువ్వు ఆమెను ఆ పిచ్చివాడిచేతులో ఎందుకు వదిలివచ్చావు చెప్పు? నీకు దానికతగిన శాస్తి చేస్తానులే చూస్తూఉండు. ముందు అతడు ఆమెమీద ఎంతటి అత్యాచారం చేశాడో చూడు" అని మనస్సు అతడ్ని ప్రశ్నించసాగింది.

వట్టి ఆలోచనలతో గడిచేకాలం దుస్సహంగా ఉంటుంది. అస్థిరతతో పిచ్చిఎక్కినట్లయి నిశీథ్ వీథితలుపు తెరచి ఆ గుమ్మంముందర పచార్లుచెయ్యటం

ప్రారంభించాడు. 'పదిహేనునిమిషాల్లో' పెనువెలుగుతో పాటు 'హారన్' మ్రోగి, ఒక టాక్సీ వచ్చి గుమ్మంముందర ఆగింది. ముందు సబ్ ఇన్‌స్పెక్టరు 'టాక్సీ'లోంచి దూకి, నిశీథ్ దగ్గరకువచ్చి కంగారుగా— "ఈ అసమయంలో మీకు యిబ్బంది కలిగిస్తున్నందుకు సిగ్గుపడుతున్నాను నేను. కాని గత్యంతరం లేకపోయింది. ఒక స్త్రీ, గూండాల చేతుల్లోపడి విపరీతంగా దెబ్బలుతిని ఆ స్థితిలో మా సాహాయ్యంకోసం మా దగ్గరకు పరుగెత్తుకువచ్చింది. ఆమె నుదుటిమీద పెద్దగాయం ఉన్నది. వెంటనే హాస్పిటల్‌కుపంపి కట్టు కట్టించటానికి ఏర్పాటుచేశాం. ఇప్పుడామె భయంకరంగా ఇంటికి తిరిగి వెళ్ళటానికి ఇష్టపడలా. మీ పేరుచెప్పి,మీ ఆశ్రయం పొందటానికి వచ్చింది" అన్నాడు.

నిశీథ్ కంగారుపడుతూ ఆత్రంగా—"ఏదీ? ఎవరామె?" అన్నాడు.

అవగుంఠనంతో ఉన్న ఒక స్త్రీ, మెల్లగా టాక్సీలోంచి దిగి అతడి పాదాల మీదపడి నమస్కరించింది. ఆశ్చర్యంతో, నిశీథ్ ఆమె చెయ్యిపట్టుకుని "నువ్వు మాళవివి కావూ? అయితే ఎవర్వు మరి?" అన్నాడు.

సిగ్గుతో అవగుంఠనాన్ని కొంచెం తొలగించి "నేను" అన్నదామె.

చటుక్కున సర్పదష్టుడిలాగా రెండడుగులు వెనక్కివేసి "నువ్వు! నువ్వా! అమలవా?" అన్నాడు.

"మీరిహ నిశ్చింతగా వెళ్ళిపోవచ్చు ఇన్‌స్పెక్టరుగారూ! నేనీ యింట్లో ఆశ్రయం పొందగలను" అంది.

ఇన్‌స్పెక్టరు చిరునవ్వునవ్వి "తెలుసు" అని మరుక్షణంలోనే కారులో ఎక్కికూర్చున్నాడు.

ఆశ్చర్యాన్ని వహించుకుని "కాని – కాని –" అన్నాడు నిశీథ్. టాక్సీ అప్పటికే చాలాదూరం వెళ్ళిపోయింది. నిస్సహాయుడై "ఏమిటి ఇలా చేశావు అమలా?" అన్నాడు.

అమల అతిసహజంగా—"విశేషం ఏమీ జరగ్గలేదు. మీ ఉంగరం పరిశోధించటానికి ఇన్ని అవాంతరాలు భరించుకోవాలని మొదట్లో ఎరగను. మీరు నాకు ఇవ్వకలిగితే ఇంతఆశ్రయం ఇవ్వండి. అక్కగారు తనచెల్లెల్ని ఏమాత్రం వదిలేసెయ్యదు. ఆమె దగ్గరకు వెళతాను" అంది.

"కాని ఆమె—ఆమె ఇక్కడ లేదు"

ముందుకు వెడుతున్నదల్లా చటుక్కున ఆగి, నిరాశాశ్చర్యాలతో గద్గదమయిన కంఠంతో "లేదూ! అదేమిటి? ఎక్కడకు వెళ్లిందీ ఆమె?"

"పుట్టింటికి"

"ఇలాంటి అసమయంలోనా?"

"దానికి కారణం నువ్వే" అని అందామని నాలిక చివరదాకా వచ్చింది. కాని పెదవులు బిగపట్టుకుని ఆమాటను ఆపుకున్నాడు.

అయిదు నిముషాలుండే అతిథికుందర సంసారవిషయాలు వెల్లడించటంలో ప్రయోజన మేమిటి? ధీరకంఠంతో మాధవి అన్నమాటలు మార్చిచెప్పి, నిట్టూరుస్తూ "ఆమె మేనల్లుడికి సుస్తీగా ఉంది. అందుకని చూడటానికి వెళ్లింది" అన్నాడు.

అమల నిరాశాజడితకంఠంతో—"అలాగా — అయితే ఉపాయమేమిటి నాకు?" అన్నది.

కంఠస్వరం కరవంతకోపంగా మార్చుకుని, "ఇన్నాళ్లూ నిరుపాయురాలివయే ఉన్నావని తోచదు—అదీకాక మరీఅంత చెట్టుక్రింద తలదాచుకుని నుంచుని లేవుకదా! అక్కడికే మళ్లీ తిరిగివెళ్లటానికి అంత అభ్యంతరం దేనికి?" అన్నాడు.

అమల జడితకంఠంతో "ఉన్నది. లేకపోతే వెళ్లాలని ఎందుకనుకోను" అని జవాబిచ్చింది. "దానికి మరో కారణంకూడాఉంది" అని అందామని నాలిక చివరదాకా వచ్చింది. కాని మళ్లా ఆభావాన్ని అతికష్టంమీద గోప్యంగావుంచి అతడు రాతిబొమ్మలా నిలబడిపోయాడు. తర్వాత ఆమె తలవంచుకుని "మీరు నన్ను ఏవిధంగా అనుకుంటున్నారో తెలియదు—కాని ఒకరోజయినా ఏచోటునయితే నివసించటానికి మనస్కరించదో—అక్కడే మళ్ళా అడుగు పెట్టటమనేది నాకు ఎంతో జలదరింతగా ఉంటుంది" అన్నది మళ్లీ.

నిశీథ్ మాట్లాడలేదు. ఒక్క చిరునవ్వుమాత్రం అతని పెదవులచివర కన్పించింది. అతడి ఈ భావాన్ని తీక్ష్ణదృష్టితో గ్రహించి, "మీరు నన్ను విశ్వసించటంలేదని తెలుసుకున్నాను. బలవంతంగా మీరు విశ్వసించేట్లు చెయ్యాలని నేను ప్రయత్నించటంకూడా అన్యాయమే. అయితే ఉన్న యదార్థమేదో

చెబుతున్నాను. ఇవాళ మీరువచ్చేశాక ఎలాగో అనిపించింది. కనీసం ఒక్కరోజయినా ఎవ్వరూ రాకుండా నా ఇంటి తలుపులుమూసి ఉంచుదా మనిపించింది. దానికిఫలితం ఇదీ, చూడండి!" అని ఆమె నుదుటిమీది గాయాన్ని చూపింది. నిశీథ్ ధీరభావంతో "అది అంత కొత్తసంగతిగా ఉన్నట్లు తోచదు అమలా! సంఘంలోంచి మనం భిన్నమార్గాననడిస్తే - ఆమాత్రం ఆఘాత ప్రతిఘాతాలు రావా మరి?" అన్నాడు.

ఆమె కాతరమైన కంఠస్వరంతో— "దయచూపండి. కనీసం ఒక్కరాత్రయినా నన్ను సుఖంగా ఉండనీయండి. రేపు ఇహ ఎలా రాసిపెట్టిఉంటే అలా అవుతుంది" అన్నది.

నిశీథ్ నవ్వాలని వృథాప్రయత్నంచేసి, "అదికాదు అమలా! ఏ దురదృష్టదేవత నీతో నన్ను ఈవిధంగా జతపరిచిందో—ఆ దుష్టదేవత జీవితమంతా పట్టుకుంటే దాన్ని నేను వదిలించుకోగలనా లేదా అనే సందేహం" అన్నాడు.

సరీగ్గా ఆసమయానికే ఒక పెద్ద వెలుతురుతోపాటు "హారన్" మరోసారి గుమ్మందగ్గిర మోగింది. ఆ మోగడంతోపాటు "ఇలా చూస్తూనేనా మాధవీ ఇంతగా ఏడవటం? చూడు, బాగాచూడు! ఏంచెప్పను? మన శాస్త్రాలు విడాకుల మార్గాన్ని చూపెట్టలా. లేకపోతేనా_సరే, రేపుమాద్దాం దీనికేదో తగినఏర్పాటు. ఇంకా చూస్తావేమిటి గుడ్లేటుకుని అలా? పద ఇంటికి" అన్న కర్కశ కంఠస్వరంకూడా వినిపించింది.

మతిపోయినదానిలాగా వెడుతున్న కారుకేసి ఒక్కక్షణంపాటు చూసి, పెద్ద నిట్టూర్పు విడుస్తూ "ఏంజరిగిందసలు?" అన్నది అమల.

నిశీథ్ మలినమైన నవ్వునవ్వి "పెద్ద విశేషమేమీలేదు" అన్నాడు.

"కాదు, ఇంక ఈయింట్లో నేను ఒక్క క్షణమయినా ఉండలేను అన్నా!"

"నేనయినా ఈ అర్ధరాత్రి నా చెల్లెల్ని ఇలా వీధిలోకి వెళ్ళనీయను"

"మరి వదినో?"

"అనుకోవలసినదేదో అనుకోనే అనుకుంది. ఇహ నువ్వు ఉండటం, ఉండకపోవటాలవల్ల ఆమెకు రవంతయినా పోయేదేమీలేదు. కళంకాన్ని ఆపాదించటం_ఆపాదించకపోవటం రెండూ ఒకటే ఇప్పుడు"

"అంతకన్నా ఇప్పుడు నేనేం పని చేస్తాను అన్నా! ఇప్పుడే నేను వదిన దగ్గరకెళ్ళి, అన్నీ విడమర్చిచెబితే—"

"అలావద్దు చెల్లీ!" అన్నాడు నిశీథ్ నవ్వుతూ.

"ఎందుకని?"

"మీ వదినను నీకంటె నేను ఎక్కువ అర్థం చేసుకున్నాను కనుక. నువ్వు ఏదయితే స్పష్టంగా తెలియచెప్తావో—సరిగ్గా దానికి విరుద్ధంగా అర్థం చేసుకుంటుంది. ఏ ఏ కారణాలను చూపించి నువ్వు ఎంచుకున్న మార్గాన్ని ప్రకాశవంతం చెయ్యాలని ఆలోచిస్తావో — అవన్నీ ఆమె ముందర అమావాస్యాంధకారంలో లుప్తమై పోతాయి. లాభం లేదు. అంతకన్న భగవంతుడు ఏ భారాన్ని అయితే మోపాడో—దాన్నే వహిస్తాను నేను."

"అదృష్టం బాగుండనివాళ్ళకి — ఎటు మారినా దురదృష్టమే నా అన్నా?"

"కాదు చెల్లీ! భగవంతుని పరీక్షను పరీక్ష అని ఎవరు భావించరో—వారిది వేరే విషయం; అది అలా ఉంచు. కాని అలా భావించేవారు మాత్రం ధైర్యాన్ని బిగబడితే జయాన్ని కూడా పొందకలుగుతారు. ఇందులో పొరబాటేమీ లేదు"

"కాని నాకేమిటి ఉపాయం?"

"నువ్వు ఈ గదిలోనే పడుకో. నేను బైట కూర్చుంటాను. ఏం భయం లేదు. ఏ దేవత మారువేషంలో వచ్చినా నన్ను మోసగించలేదు. నువ్వు నిశ్చింతగా పడుకో—పో"

"నువ్వుకూడా ఆ పక్క గదిలో పడుకో అన్నయ్యా!"

"వద్దు చెల్లీ! పుట్టినప్పటినుంచీ నిద్రపోతూనే ఉన్నానుగా: ఇవాళ నిశ్చింతగా కొంచెం ఆలోచించుకోనీ. అదీకాక నీ భవిష్యత్తుకు ఉపాయమేమిటో కూడా కొంచెం ఆలోచించి ఉంచాలికదా!" అన్నాడు నిశీథ్.

11

"ఏరా నంటూ! నీ స్నేహితుణ్ణి భోజనానికి పిలిచివచ్చావా?"

కుర్రవాడు పెదవి విరిచి "అవసరం లేదులే పోనిద్దూ!" అన్నాడు.

శుభ బిగ్గరగా నవ్వుతూ "ఎందుకనిరా, అమ్మ తిట్టిందని అభిమానం వేసిందా?" అంది.

కుర్రవాడు మాటవిరుస్తూ "ఆఁ నీతో చెప్పారు. ఏమోలే, రాకపోతే రాకపోయాడు. నాకేమన్నా నష్టమా?" అన్నాడు.

శుభ తమ్ముడ్ని జుట్టుపట్టుకుని కుదుపుతూ "నష్టంలేదు, అసలు రాకపోయినట్లయితే ఆ కుందేలుతాలూకు మనిషిని ఎవరు పంపించేసేవారో?" అంది.

కుర్రవాడు ముఖం పక్కకు తిప్పుకొని "ఆఁ నేను అలా చెయ్యమని చెప్పానా అతడికి?" అన్నాడు.

శుభ పెదవివిరిచి "మరి నేనుచెప్పానా ఆ మాట! నీ చేతులో తుపాకీ ఉంది. ఎదురుగా ఎగురుతున్న పక్షులు కన్పిస్తున్నాయి... కాని ఒక్కదాన్నయినా చంపలేకపోయావు. అదంతా కనిపెట్టే అడిగి తీసుకెళ్ళింది. అంతే కదూ!" అన్నది.

నంటూ కుతూహలంతో "నిజమేఅక్కా? దేనికిగురిపెడితే అదేపడేది నేలమీద. పొద్దుకూకిందికాని లేకపోతేనా అన్నీ పళ్ళెంలోకి రాకపోయేవా!" అన్నాడు.

"అవును నా సంగతేమీ అతడికి చెప్పలేదుగదా నిజంగా?"

"లేదు. చెప్పలా. గుచ్చిగుచ్చి అడిగితేమరి అసలు చెప్పకుండా ఉండనా?"

"అడిగితే ఆయన ఏమన్నారు?" అని అడిగింది శుభ ఉత్సుకతతో.

"ఏమంటాడుఇంక? నవ్వటం మొదలుపెట్టాడు"

"కడుపునిండేట్లుగా కొన్ని అబద్ధాలు చెప్పి వచ్చావనుకుంటా. సరే కాని పెద్దమనుష్యులతో ఇలా అబద్ధాలు చెప్పవచ్చా — ఏమంటావ్! చెప్పవేం ?"

"బాప్ రే! నువ్వు తిడతావెందుకు? అడిగినవాళ్ళకిల్లా నేను అబద్ధం చెబుతానా ?"

"అదేమిటి! కొత్తవ్యక్తి నాసంగతులు ఇన్ని ఎక్కడనుంచి తెలుసుకుంటాడు? అదలాఉంచు. చేసిందేమో చేశావు. ఇప్పుడు వెళ్ళి ఒకసారి భోజనానికి పిలిచిరా"

అతడు గాంభీర్యం తెచ్చుకుని "ఉహూఁ నేను వెళ్ళను. అవసరమేముంది? పరాయివాణ్ణి ఇంటికి తీసుకొస్తే లాభమేమిటి?" అన్నాడు.

శుభ కొంచెం ముభావాన్ని చూపతలచుకుని, "అమ్మ చెప్పింది కనుక చెప్పాను. లేకపోతే నీస్నేహితుణ్ణి నువ్వు పిలుచుకో మానుకో — నాకేం" అంది.

కుర్రవాడు ఉత్సుకతతో అక్కచెయ్యిపట్టుకుని "అమ్మ నిజంగాచెప్పిందా చెప్పు అక్కా! నీకుఆవేళలాగానే పెద్ద గులాబిపువ్వు తెచ్చిపెడతాగా అనక; నిజంగా చెప్పిందా ?"

ఏదో తప్పునిసరిగా ఈ మాట శైటపెట్టినట్లుగా "అవునురా! నిజమే నమ్మకంలేకపోతే అమ్మదగ్గరకెళ్ళి అడిగి రా, పో. కాని నామాట ఎత్తవద్దు — ఖబర్దార్ !" అంది.

"సరే వెడుతున్నా అమ్మను అడగటానికి"

తమ్ముడిచెయ్యి గట్టిగాపట్టుకొని "ఏమడుగుతావు?" అంది శుభ.

అతడుసహజంగా నిజంచెప్పేవాడిలాగా "ఎందుకడగను? అమ్మా,నువ్వు మనీష్‌బాబుని భోజనానికి పిలవమనిచెప్పావా? అనిఅడుగుతాను" అన్నాడు.

"ఏం ఎవరుచెప్పారునీకు? అనిఅడిగితేఆమె- ఏమంటావు?"

"ఎందుకుచెప్పనూ? అక్క"

శుభ ఆమాటకు అడ్డువచ్చి, తమ్ముణ్ణి ఒక్కతోపుతోసి "వద్దు నువ్వు వెళ్ళనక్కర్లా. ఎవరూ మనింటికి రావాల్సినపనిలేదు", అంది.

ఏ తెలివితక్కువతనంవల్ల తాను అక్కయెదుట అపరాధం చేశాడో దాన్ని కనుక్కోలేకపోయాడు. అంచేత ఎంతో చిక్కుల్లో ఉన్నవాడు చూసి

నట్లుగా అక్క ముఖంకేసిచూస్తూ ఊరుకున్నాడు. అతడి మనోభావాన్నిచూసి, శుభ నవ్వుతూ "నీకు కాస్తఅయినా బుద్ధి ఉందిట్రా నంటూ?" అంది.

నంటూ గాంభీర్యంవహించి "ఇదిగో చూడు! తిట్లు ప్రారంభించావు. నువ్వు గడమాయిస్తావని అందరితోనూ చెప్పాలని కోరికగా ఉందా!" అన్నాడు.

"ఆఁ: మంచిపనే చేస్తున్నావులే; పోనీ, ఆసంగతి వద్దులే. నీకేంతెలుసు, అలా చెబితే మనమే పిలిచామనుకుంటుంది అమ్మ; — అమ్మో! అది మరీ అసహ్యంగా ఉండదూ?"

కుర్రవాడు ఆశ్చర్యపడి, "అయితే ఏంచెప్పాలో నేర్పరాదూ?" అన్నాడు;

"ఇదేచెప్పాలి—వద్దులే. నువ్వింక ఏమీ చెప్పనక్కర్లా. పోనీ రాక పోతే!"

కుర్రాడు మరింత కుతూహలుడై "కాదు. అక్కా! పిలుచుకురానీనన్ను. ఇలాంటి స్నేహితుణ్ని వదులుకోలేను నేను. ఇటు చూద్దామా అమ్మ కోప్పడు తుంది. ఏంచెయ్యను చెప్పు?" అన్నాడు.

శుభ కనుబొమలు చిట్లించుకుని—"ఆగు—చెప్పటం ఎలా మొదలుపెట్టాలో ఆలోచించి చూడనీ" అంది.

ఇద్దరూ నిశ్శబ్దంగా ఆలోచించసాగారు. చటుక్కున దూరంగా ఎవరిదో కాళ్లచప్పుడు అవడంతోపాటు "నంటూ! నంటూ!" అని పిలుపు కూడా వినిపించింది.

శుభ చటుక్కున తమ్ముణ్ని హెచ్చరిస్తూ, "అదిగో అమ్మ వచ్చేసింది. నీ ఈ మాటలన్నీ ఆవిడతో ఏమీచెప్పవద్దు. ఖబర్దార్! నేను నీకు ఆ ఎర్ర బంతి ఇస్తాలే......" అంది.

"నిజంగా ఇస్తావా? నిజంగా? నిజంగా? భేష్! నేను ఏమీచెప్పను"

తల్లి దగ్గరకువచ్చి "మనీష్‌ను భోజనానికి పిలిచివచ్చావా నంటూ?" అంది...

"లేదుఅమ్మా! అక్క...ఎలావెళ్లనూ?" కుర్రవాడింత జాగ్రత్తగాఉన్నా అక్కపేరూ, అక్కదగ్గర విన్నసంగతులూ చెప్పబోయి చటుక్కున ఆగిపో

యాడు. తర్వాత గబగబా ఆఖరి మాటలు కొన్ని చెప్పి తాను చెప్పతలచింది పూర్తి చేశాడు. తల్లి ఏమనుకుందో ఏమో తెలియదు; గంభీరంగా "వెళ్లు. రానంటే నువ్వు వచ్చెయ్యటం బాగుండదు. అయినా చూడు. పాపం ఆ అమాయకుడికి అనవసరంగా కొంతడబ్బు ఖర్చుచెయ్యకు. ఎలాంటి పిల్లవాడివిరా నువ్వు-నువ్వు చెప్పేవన్నీ అబద్ధాలే"

అని ఆమె మరో వైపుకు వెళ్లిపోయింది. కుర్రవాడు ఉత్సాహంతో "చెబుతావా అక్కా?—చూశావుగా! నేనేమన్నా చెప్పానా?" అన్నాడు.

శోభ మూతివిరుస్తూ "చెప్పలేను — చెప్పాల్సిందికూడా ఆట్టే ఉంచ లేను" అన్నది.

కుర్రవాడు పట్టుదలతో "ఒట్టు. ఒట్టు అక్కా! ఆమె ముఖం ఎంతో అమాయకంగా పెట్టి బైటికి వెళ్ళిపోయింది. అంచేత ఏమీ గ్రహించలే దనుకుంటా. ఎలాగ్రహిస్తుందేమిటి? ఊరికే 'అక్క' అని మాత్రమే అన్నా- అంతేగా!" అన్నాడు.

శోభ ముఖం ముడుచుకుని "ఆమె అన్నీగ్రహించింది. ఏమయినా ఆమె మన అమ్మేకమా!" అంది.

కుర్రవాడు అక్క ఒంటిమీద చెయ్యివేసి, "లేదు అక్కా! ఇదిగో ఆమె ఏమీ గ్రహించలేదని నీఒంటిమీదచెయ్యివేసి చెబుతున్నా. 'ది' అంటే ఎన్ని కాకూడదు? దీదీకూడా కాదు 'ది' ఏగా! 'ది' అంటే 'దిల్‌బహార్' 'దిల్‌రుబా'—ఎన్నైనా అనుకోవచ్చు" అన్నాడు.

శోభ నోట్లో గుడ్డలు కుక్కుకొని నవ్వుతూ—"ఆగు! ఆగు! బాగుంది. అమ్మ గ్రహించలేదని ఒప్పుకుంటాలే. ఇహ నువ్వు ఏపనిమీద వెళుతున్నావో వెళ్ళు" అంది.

"అయితే ఇస్తావా ఆ ఎర్రబంతి?"

"అసలే ఇస్తాలే. కాని మాట్లాడుతూ మాట్లాడుతూ — ఇవాళ మాంసం నేను వండుతున్నానని చెప్పు. కాని నేను చెప్పానని మాత్రం చెప్పకు— ఖబర్దార్!"

సరే అని కుర్రవాడు వెళ్ళిపోయాడు. శోభ కాస్సేపు నిలబడి నిలబడి సిగ్గుతో ముసిముసినవ్వులు నవ్వుకుంది. "చెప్పుతాడా! అమ్మ ఇంక గ్రహి

స్తుందా! అతడివి మంచి తియ్యతియ్యనిమాటలు! కాని నేను ఇలాంటి వాళ్ళతో ఏమాత్రం స్నేహం చేయటంలా. చూడమను! చూడమను!" అని అనుకుంది మనస్సులో.

అప్పుడు మనీష అక్కపూజకోసం పూలూ, పళ్ళూ పోగుచేసు న్నాడు. సంటూ కిలకిల నవ్వుతూ పరుగెత్తుకుంటూవచ్చి, "నేను ఇవాళ ప్రొద్దున్నే ఒక్కణ్ణే మీదగ్గర కిక్కడికి ఎలావచ్చానో చూడండి. భగ్ లూ కాని, సుల్తాన్ కాని ఇద్దరిలో ఎవరో ఒకరు నన్ను ముందు పంపించి ఉంటారని అనుకుం టారు మీరు బహుశా. కాని అది నిజం కాదు. నేను ఒక్కణ్ణేవచ్చా. నమ్మకం లేకపోతే ఇంటికివచ్చి అడిగిచూడండి ఇంకా. అదేమిటి_మిమ్మల్ని భోజనానికి పిలవాలన్నమాటే ఎలా మరిచిపోయానో చూడండి. అక్క అన్నదంటే తప్పే ముంది? నేను ఒట్టి తెలివితక్కువవాడిని" అన్నాడు.

మనీష ఉజ్జ్వలముఖంతో బిగ్గరగా నవ్వుతూ "కాని నేను ఆమె అన్న మాట కాదంటాను సంటూ! గట్టిగా అనగలను. నిజానికి నువ్వు అసలేమాత్రం తెలివితక్కువవాడివి కాదు" అన్నాడు.

సంటూ ఉత్సాహంతో "మీకలా చేయగలిగితే భలేపని అవుతుంది. ఇవాళ ప్రొద్దున్నే ఇక్కడకు వచ్చేముందు 'వృథాగా' కొన్నితిట్లు తిట్టింది. నేనూ ఆపనేచేశా. వాళ్ళందరికన్నా బాగా మాట్లాడటం ఇవాళ నేర్చు కున్నాను" అన్నాడు.

మనీష పిల్లవాడి ఉత్సాహంతోపాటు తనూ ఉత్సాహం చూపి, సహాను భూతి వ్యక్తంచేస్తూ "సరే బాగాచేశావు. అదీ పనంటే! ఆమె ఎందుకు తిట్టింది_?" అన్నాడు.

సంటూ హఠాత్తుగా నిశ్శబ్దమైనాడు. తర్వాత జిజ్ఞాసా నేత్రాలు పైకెత్తి "భలేవారండీ మీరు! నేను చెప్పేస్తేమీరు అక్కతో వెళ్ళి కలిశాక _ ఇంకనా పని ఒట్టిదౌతుంది. నన్ను ఇలా అమాయకుణ్ణి చేద్దామనా!" అన్నాడు.

"ఛా సంటూ! నువ్వు నన్నింత విశ్వసించలేకపోతున్నావు! నువ్వే ముందు కాని, మీ అక్క ముందు కాదు. చెప్పొద్దులే, పోనీ. వినాలనిలేదు నాకు. అయినా దీనివల్ల నేను చాలా బాధపడుతున్నానని తెలుసుకో" అన్నాడు మనీష.

ఆ కుర్రవాడి సరళ మనస్సు అభిమానజ్వాలలను భరించలేకపోయింది. చటుక్కున అతను మనీష మనస్సులోని బాధను పోగొట్టడానికి ఒకటి రెండు విషయాలు నచ్చచెబుదామనుకున్నాడు. కాని కాన్వెంట్లో ఇంట్లో సంగతులన్నీ పూసగుచ్చినట్లు మనీష చెవినిపడేసి ప్రశాంతంగా నిట్టూర్చాడు.

చిన్నాయి దగ్గరగావచ్చి "రా సంటూ! ఇవాళ నీకు స్కూలు లేదుగా! నాతో మాట్లాడుదువుగాని రా" అంది.

సంటూ జిజ్ఞాసాదృష్టితో నాలుగువైపులకూ చూస్తూ "కాని మీరు పూజ చేసుకోటానికేదో వెళుతున్నారల్లేవుంది — నన్ను తాకుతారా?" అన్నాడు.

చిన్నాయి నవ్వుతూ "నిన్ను తాకినంతమాత్రాన నేను మళ్లీ స్నానం చెయ్యనక్కర్లేదు సంటూ! భగవత్పూజకు అట్టే ఇబ్బందికలగదులే. రా నువ్వు" అంది.

చాలారోజులకు మళ్ళీ ఇవాళ అక్కముఖంలో సహజమైన చిరునవ్వు వికసించటం చూసి మనీష హృదయం ఆనందప్లావితమయింది. కృతజ్ఞతాభావంతో అతను కుర్రవాడి చిన్నల ముఖంకేసి చూస్తూ ఉండిపోయాడు.

12

నిద్ర మెలకువవచ్చేవరకే అమలకు నిశ్చింత కల్పించలేదు. వీధి తలుపులకు తాళంవేసి అత్త ఎక్కడికివెళ్ళిందో తెలియదు. శూన్యగృహంలో ఒంటరిగా ఉండటం ఆమెకు బావుండలా. ఒకప్పుడు గడిపిన నిస్సంగజీవితంకన్న ఇది మరీ నిస్సహాయంగా ఉన్నట్లు తోచింది. కాని మరుక్షణంలోనే తప్పనిసరియైన కాలుష్యంలోంచి బైటపడ్డానుకదా అనే ఆనందం ఆమెను ఉన్మత్తురాలినిచేసింది. ఇల్లంతా అలంగం తిరుగుతూ పాటలుపాడుకుంటూ ఆ ఆనందాన్ని మరింత ఎక్కువగా అనుభవించాలి అనుకుంది. కాని నిష్ఠుర దైవం దురదృష్టంవల్ల వక్రదృష్టి పరపి ఈ కాస్త సుఖంకూడా లేకుండా చేస్తాడేమో అని భయపడింది.

గజబిజిగా ఉన్న ఇంటిని శుభ్రంగా ఉంచుదామని ప్రయత్నిస్తుండగా కింద మూతపెట్టి ఉన్న భోజనసామగ్రి ఆమె కంటపడింది. అది చూస్తే ఎవ్వరూ దాన్ని తాకనయినా తాకనట్లు స్పష్టమయింది! పీట, విస్తరి, గ్లాసుతో నీళ్ళూ, ఉప్పూరాయి దగ్గర్నుంచీ అన్నీ అక్కడ పెట్టి; తన దేహాన్ని వెచ్చించి అయినా పరోపకారం చేసి పుణ్యాన్ని ఆర్జించాలనే కోరికతో అప్పటివరకూ ఎంతో పట్టుదలతో కాచుకు కూర్చుంది ఆమె. మూత తీసి చూస్తే పళ్ళెంనిండా రొట్టెలూ కూర ఇంకా స్పర్శదోషం తగలని వవటంవల్ల సాదరంగా ఆహ్వానిస్తున్నట్లున్నాయి. చిన్న నిట్టూర్పు ఆమె నాసికారంధ్రాలను కంపింపచేసింది. ఎంత స్నేహమార్దవమైనహృదయాన్ని ఎంత వ్యథలోకి దించింది తాను! రాత్రిసంఘటన జరిగిన తర్వాత, ఈ భార్యాభర్తలమధ్య ఎడబాటు రావటానికి తానే బాధ్యురాలనని గ్రహించింది. కాని గత్యంతరం లేదు. స్వార్థం ముఖం చూస్తే తనకోసం ఇదే ప్రయోజనంగా నే ఉంది.

ఒకసారి ఏదో ఆలోచించింది. "హాహూం. ఈ భోజన పదార్థాలు ఇంక ఆయనను తిననీయవలసినపనిలేదు. అవిగాక ఇవి నేను తాకేసినవిగా!" అనుకుంది మళ్ళీ.

ఆ చివరిమాటలు తననుకూడా మోసంలో పడిఉంచేటట్లు చేసాయేమో అన్నట్లు గబగబా అనేసింది. ఆదరాబాదరా అవన్నీ ఒక మూలకు తోసి, అక్కడ నీళ్ళుచల్లి మరుక్షణంలోనే తలలోని వేడిని తగ్గించుకోటానికి కాబోలు అరచేతుల్తో తల పట్టుకుని కూర్చుంది.

స్నానంచేశాక తనెంత అవ్యక్తపుపని చేసిందీ తెలుసుకుంది. కట్టుకున్న ఒక్కచీరెతోనే వచ్చేసింది తను. అదికూడా తడిపేసుకుంది. ఇప్పుడింకోటి ఏం? దణ్ణెంమీద మాధవి చీరెలు రంగురంగులవి చాలా వేలాడుతున్నాయి. వాటిల్లో ఒక్కటికూడా ముట్టుకోలేకపోయింది. ఏమాలోచించుకుందో ఏమో, ఆ అంతర్యామికే తెలియాలి. చివరకు ఏరి ఏరి నిశీథ్ బట్టల్లోంచి ఒకటి తీసుకుని "ఇది ఇంకా వారు కట్టుకోనిది, నేను కట్టుకుంటాను" అనుకుంది.

చప్పున చేతుల్లోని తడిచీరె పిండేసి, వంటచెయ్యటానికి కూర్చుంది. వెతికి వెతికి, పప్పు, బియ్యం, కాయకూరలూ బైటికి తీసుకువచ్చింది. "ఎంతైనా పరాయి ఇంట్లో గృహిణీత్వం మీద వేసుకోవటం చాలాతప్పు. ఎంత తొందరపడితే

అంత ఆలస్యమవుతున్నాయి పనులు. రేపటినుంచీ ఇహ వంట్లా గింట్లా ఏమీ లేదు. ఎప్పటికి తెములుతుంది?" అనుకుంది తనలో ఒకసారి.

తనకు నచ్చినవిధంగా వంటకు ఏర్పాట్లుచేసి, పొయ్యిలో నిప్పువేసింది. తర్వాత, కాళ్లు బారజాపుకుని కూర్చుని, తమలపాకులు బాగుచేస్తూ "ఇంకా ఇంటికిరాలేదు. బైటకెడితే ఇంతపని ఏం ఉంటుంది అబ్బా!" అనుకుంది.

కుంపటి మండసాగింది. ఆమంటలు కాస్త తగ్గటానికని అమల మళ్ళీ ఇన్ని బొగ్గులు తెచ్చి కుమ్మరించింది అందులో. అవికూడా మండసాగినాయి. నిశీథ్ రాలేదింకా. అప్పుడిహ గత్యంతరంలేక లోపలినుంచి తోమిన గిన్నె ఒకటి తీసుకువచ్చి దానితో పప్పువేసింది. నేనుపప్పుఅయితే వేశాను కాని ఆయన వచ్చాక దాన్ని కలియబెట్టి దింపుకుంటారులే—అనుకుంది.

పప్పు ఉడికింది. అందులో ముక్కలూ, ఉప్పూ ముట్టుకోకుండా ఎత్తి వేసి "ఇకనైనా నిశీథ్‌బాబు తిరిగి రాకపోతే ఏమిచెయ్యాను దాన్ని?" అని ఆలోచించింది. చటుక్కున వీధితలుపు చప్పుడయింది. ఉత్సాహంగా పరుగెత్తుకుంటూవెళ్ళి, "ఇంత ఆలస్యమైందే? ఇంతసేపటిదాకా ఎక్కడున్నారు చెప్పండి. రెండుసార్లు మంట ఆర్పేశానుకూడా" అన్నది.

నిశీథ్ నవ్వుతూ "ఇకముందు దారిఏమిటో వెతకటానికి వెళ్ళాను. ఆశ ఫలిస్తుందనే తోస్తోంది. మంచిసంగతి—నర్సింగ్ పని—"

అమల ఆమాటకు అడ్డువచ్చి. "అవన్నీ ఇప్పుడు కట్టిపెట్టండి. తర్వాత వినిపించవచ్చు—పప్పు ఉడికి చిమిడిపోతోంది. చప్పున ఇంకోబట్ట కట్టుకుని దింపుదురుగాని పదండి" అన్నది.

"ఇంత హంగామా ఎందుకుచెయ్యాల్సివచ్చింది? చద్దిఅన్నంఉంది. అదీ కాక దుకాణంలోనుంచి ఏమయినా తినటానికి తీసుకొచ్చుకుంటే జరిగి పోదూ?"

అమల నవ్వుతూ "అవిఉంటే తినవచ్చులెండి! మరో రాక్షసిపొట్ట కూడా సిద్ధమయిందిగా!" అంది.

ఆబట్టమార్చుకుని పప్పు దింపటానికివెళ్ళాడు నిశీథ్. కాని అలవాటు లేకపోవడంమూలంగా రెండుచేతులతోనూ ఆకులుపట్టుకుని దింపబోయినా చేతులు కాలాయి.

అమల "ఆఁ ఆఁ అలాఉంచండి. అలా దింపలేరు. ఈ పటకారుతో పట్టుకోండి. ఆఁ ఆలా కాదు, ఇలా. ఈ కాళీగిన్నెలోకి తియ్యండి. నేను నీళ్లు పారబోశాను, కాని అది ఒకసారి తొలుపండి. ఆఁ తర్వాత అది దానిమీద ఎక్కించండి. నేను నూనె కాగబెట్టి దింపాను. అయినా మళ్ళీ ఒకసారికుంపటి మీదపెట్టి, కొంచెం వెచ్చపడనీయండి. ఈలోగా మీరు అన్నందింపి చేతులు కడుక్కోండి" అంటూ చెప్పసాగింది.

"భాప్ రే! ఈవంట నావల్లకాదు...ఇదేదో నువ్వే వండుకో...నేను దుకాణంలోంచి ఏమన్నా తెచ్చుకుంటాలే" అన్నాడు నిశీధ్.

చివరకెలాగయితేయేం వంట పూర్తిచేసి నిశీధ్ స్నానాలగదిలోకి వెళ్ళాడు. అతడికి నూనె, తువాల, పంచె అక్కడ పెట్టివచ్చి అమల పీట్టవేసి స్థలం బాగుచేసింది. ఉప్పు, మంచినీళ్ళు, నిమ్మకాయ అన్నీ విడివిడిగా అక్కడ అమర్చి అసంపూర్తిగా వదిలివేసిన తమలపాకులు మళ్ళా తీసుకువచ్చి శుభ్రం చేయసాగింది. నిశీధ్ స్నానంచేసిరాగానే మరోసారి ఆదరాబాదరా అన్నం తినేకంచం శుభ్రంగా కడిగి ముందర పెడుతూ—

"ఏకంగా ఆ అన్నం అవీ ఒకేసారి దగ్గరకు తెచ్చుకుని కూర్చోండి. ఆలస్యంగా వచ్చారు. ఇతరులవద్ద నౌకరీ, ఇకమీద భోజనంకూడా సర్గ్గా ఉండదు" అంది.

"ఇవాళ శెలవువచ్చింది. లేకపోయినా తీసుకునేవాడిని. పెదమనిషికి మాట ఇచ్చివచ్చాను. మధ్యాహ్నంవెళ్ళి కనబడివస్తాను" అన్నాడు నిశీధ్.

భోజనమయాక మూలనున్న పూరీలూ అవీ బయటకు తీసుకురావటం చూసి నిశీధ్ కోపంతో "నువ్వు ఇవేతిన్నావనుకుంటా, కేవలం నన్ను పరీక్షించటానికే ఇదంతా" అన్నాడు.

అమల నవ్వుతూ— "తినలేదు—తింటానుఇహ. పాడుగుడ్డలతో ముట్టుకున్న వీటిని మీ కెలా ఇవ్వగలను ?" అంది.

గంటసేపయినా అమలచేతిలో పనులు పూర్తికాకపోవటం చూసి, చంచల మనస్కుడై నిశీధ్ బైటికివచ్చి—"అవసరంగా చెప్పవలసిన సంగతులు చాలాఉన్నాయి అమలా! ఆపనులన్నీ తర్వాత చేసుకోవచ్చు—ముందు విని వెళ్లు" అన్నాడు.

అమల దగ్గరకువచ్చి "ఏమిటంటున్నారు?" అంది.

"నా స్నేహితుడొకడు మెడికల్ కాలేజీలో డాక్టరు. అతడితో నీవిషయమై ప్రస్తావన వచ్చింది. నర్స్ పోస్టు ఒకటి ఖాళీగా ఉందని చెప్పాడు, అవకాశం ఉంటే నీకోసమై ప్రయత్నం చేస్తానన్నాడు. ఏమంటావు నువ్వు? వెళతావా?"

అమల తలవంచుకుని "నష్టమేముంది? మీరు ఒకవేళ—"

నిశీన్ ఆ మాటకు అడ్డువచ్చి "ఇక్కడే పొరపాటు పడుతున్నావు అమలా! నేను నీ ఉద్దేశ్యం అడుగుతున్నాను" అన్నాడు.

వంచిన కళ్లను ఒక్కక్షణం పైకెత్తి "అయితే మధ్యమధ్య నువ్వు వస్తూ ఉంటావా అన్నయ్యా?" అని అడిగింది అమల.

వీధి తలుపుగొళ్లెం చప్పుడుచేస్తూ "నిశీన్ బాబూ! ఇంట్లో ఉన్నారా?" అని పిలిచారెవరో.

"ఎవరు?" అంటూ నిశీన్ బైటికెళ్లాడు. మరుక్షణంలోనే కవరు ఒకటి చేతపట్టుకుని మళ్లీ లోపలికివచ్చి "సమనువచ్చింది అమలా! ఇవాళనుంచీ మన వంట కట్టిపెట్టాలి" అన్నాడు.

అమల ఆతురాగా "వేళాకోళంవద్దు. ఎవరు రాశారు?—వదినా? ఏమని రాసింది? వస్తున్నదా?" అనిఅడిగింది.

"లేదు. మనదోపిడీ మూసివెయ్యమని ఆజ్ఞ ఇచ్చింది. ప్రతినెలా ఖర్చులకిచ్చే నెలజీతం ఆమెకు దమ్మిడీలతోసహా పంపకపోతే వారంరోజుల లోపల పంపకపోవటానికి కారణమేమిటో సంజాయిషీఇవ్వాలి. లేకపోతే తర్వాత ఆమే వచ్చి బలవంతంగా స్వాధీనపరచుకుంటుంది.

వివాహదృష్టిలో ఏనియమంతాలూకు అధికారమయినా, నామీద వర్తించకపోదు. నేనేమాలోచించానో తెలుసా_కేవలం నెలజీతమే ఇవ్వను. ఇంటిమీదవచ్చే అద్దెల దగ్గర్నుంచీ ఆమెకు ఇచ్చేసి ఆదాయవ్యయాల జంజాటంలోనుంచి తేలికపడతాను నేను. ఏమంటావు? బావుందిలా?"

అమల ఆశ్చర్య నేత్రాలను పైకెత్తి "అయితే ఏమిటిచెయ్యాలి అన్నా! నీకు స్వంతఖర్చు అంటూ కొంతఉంటుందిగా?" అంది.

నిరీష్ గాఢకంఠంతో "లేదు, లేదు, ఆ అవసరం ఏమీ ఉండబోదులే దేవీ, నీకేదో ఉపాయం చూపకలిగాను. ఇహ ఒక్కపూటకదా, ఎలాగో అలా గడుస్తుంది" అన్నాడు.

13

నటరాజును, మనీషనూ టేబిల్ మీద కూర్చోబెట్టి శశి టీ తయారు చేస్తోంది. చటుక్కున వెనక్కి తిరిగి నుంచుని "ఇదిగో అగు. అంతమాత్రానికే తల తిరుగుతోందన్నట్లే ఉందే. టీలో పంచదార ఎంతవెయ్యను?" అన్నది.

ఈ మాటలు తమ్ముణ్ణి సంబోధించి అంటున్నా దృష్టి మనీష మీదనే ఉంది. మరుక్షణంలోనే మళ్లీ కళ్ళు పైకెత్తి తమ్ముడికేసి చూసి, చటుక్కున కుర్రవాణ్ణి అదుపులో ఉంచటానికి శిక్షించాలనే నెపంతో "ఇదిగో చూడు! నువ్వసలే చెప్పినమాట వినటంలేదు. ఎంత అల్లరిచేస్తున్నావ్? అయినా మిఠాయిపెట్టటం మానేశానులే. తిను అలాగే" అంది.

కుర్రవాడు నటూ మాంచి హుషారుగా సుల్తాన్ అల్లరికి సంబంధించిన కథఒకటి చెప్పటం మొదలుపెట్టాడు. అందుచేత మిఠాయి లేకపోయినందుకు అసంతృప్తేమీ వెలిబుచ్చకుండా "చెట్టుమీదకూర్చుని ఉడత కాళ్ళతో పట్టుకుని మర్రికాయ తినటం మొదలుపెట్టింది. సుల్తాన్ మీదకెగిరినా అది గమనించనేలేదు. దాని వంటిమీద చెయ్యివేసి దువ్వుతూ, 'చెట్టుమీద ఉడత గెంతి కనుక చెట్టుఎక్కింది. నువ్వు దానితో పాటు ఎలా ఎక్కగలవు?' అని ఎంతో నచ్చచెప్పాను. ఏమిటల్లరి! అది ఏమన్నా వింటేనా. ఎగిరి ఒక్కగంతేసింది. మళ్ళా మరోగంతువేసింది. అంతే ఇంక..."

అని చెప్పి తనఆనందంలో తనే పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వాడు. మనీష చిరునవ్వుతో శశికేసి చెయ్యిచాచి "నా టీలో రెండు చెంచాలు చక్కెర వేస్తే సరిపోతుంది... అం ఏమన్నావు నటూ! సుల్తాన్ చాలా అల్లరిది నిజమే. అయితే నీతప్పకూడా ఉన్నట్లుంది కొంత" అన్నాడు.

నంటూ ఆశ్చర్యనేత్రాలను పైకెత్తి "నాతప్పా? ఎలాంటిపద ?" అని అడిగాడు జిజ్ఞాసతో.

మనీష్ చేతిలోని టీకప్పుచాటున తన చిరునవ్వును దాచుకోటానికి ప్రయత్నిస్తూ "లేకపోతే ఏమిటి? ముసలిదయిపోతున్నా ఇప్పటివరకు మొదటి వాచకం చేతపట్టలేకపోయింది. దానికి ఎక్కడినుంచివస్తాయి తెలివితేటలు?" అన్నాడు.

కుర్రవాడు చప్పట్లు కొడుతూ ఉత్సాహంతో నవ్వసాగాడు. తర్వాత అక్కకేసి చూసి "చూశావా అక్కా! మనీష్‌బాబు తెలివి? సుల్తాన్ మొదటి వాచకం చదవకలుగుతుందా? అసలే అదిజంతువు కదూ!" అన్నాడు.

శుభ తలవంచి "ఒకటీ రెండూ చదవటం దానికిపూర్తి అయాయని చెప్పు. ఇప్పుడు ఇహ 'దండశాసనపద్ధతి' 'పద లగుడ ఆఘాతపర్వం' ఇలాంటివే కావలసింది' 'అన్నది.

నంటూ మళ్లీ నవ్వుతూ__"భలేసంగతి జ్ఞాపకంచేశావు అక్కా! అది ఇంకోగాథ తెలుసా! నా ప్రకృతి వాచకపుస్తకం వచ్చిననాడు_గుర్తులేకపోతే పోన్లే_అందులో బొమ్మలుమాత్రం బాగున్నాయి. ఎవ్వరూ లేకుండా దాన్న తోటలోకూర్చుని చూస్తున్నాఅవి. అది ఎక్కడినుండి వచ్చిందో గడ్డిలోకివచ్చి పడుకుంది. అప్పుడు బద్ధకంగాఉంది. చదవకుండా బొమ్మలు చూస్తూ గడిపేద్దాం అనుకున్నా. ఆసంగతి అది అమ్మకు చెప్పుతుంది. విపరీతమయిన కోపంవచ్చింది. దాన్ని ఒక్కతోపుతో ప్రక్కకు తోసేసి 'అమ్మో! నేను ఇప్పుడే చదువుతున్నా' అంటూనే అ ఆ ఇ ఈ అంటూ బిగ్గరగా చదివాను. ఇహ అదీర్ఘ ఇకారంతో పిచ్చెత్తిపోయి చేతులోని పుస్తకం లాక్కొనివెళ్లి ముక్కలుముక్కలుగా చించి నీళ్లల్లో పారేసింది" అన్నాడు.

మళ్లీ సంతోషంతో ఉక్కిరిబిక్కిరయాడు. శుభ కొంచెం గాబరా పడుతూ "ఆఁ. అదేమిటిరా! పెద్దమనుష్యులతో మాట్లాడటమంటే ఇలాగేనాయేం?" అంది.

నంటూ ఒక్కక్షణం చంచలదృష్టితోచూసి, "వాహ్! ఇందులో పెద్దమనిషితనం_మాట ఎక్కడినుంచివచ్చింది?" అన్నాడు.

శాంత కోపంగా చూసి, మనిషి కేసి తేరిపారి చూస్తూ "ఏమిటది?" అంది.

కృష్ణారావు ముసిముసిగా నవ్వుతూ "మొగవాడా మనిషబాబూ! అక్క ఏమిటోనని! మిమ్మల్ని 'పెద్దల' అంటోందని" అన్నాడు.

శాంత మరింత కోపిస్తూ "నా-అన్నతో నవ్వులాటా. ఆ గాబరు ముఖంగా నేను వెళ్లి పోగొట్టండి" అంది.

కృష్ణారావు చంచలదృష్టితో వెనక్కి చూసి "నేను క్షమాపణ కోరు తున్నాను మనిషబాబూ! మిమ్మల్ని మరోవిధంగా అన్నట్లు తోచిందేమో నా మాటన్నందుకు" అన్నాడు.

మనిషి నవ్వుతూ తలూపి అసంగీకారాన్ని సూచించాడు. శాంత అది కనిపించుకుండానే "అనలేదూ! ఆయన పెద్దమనిషి కాదని అనలేదూ" అంది.

కృష్ణా చెల్లెలిముఖాన్ని పైకెత్తి మంచిమాటలుగా "అన్నాను, వారు పెద్దలు కాదని ఇప్పుడు కూడా అంటున్నాను; పెద్దలు అన్నవాళ్ళకి కనీసం ఆకారాలు మారిపోయాయి. వారంత పెద్దలే అయినట్లయితే మనం వారిదగ్గరికి వెళ్ళలేకపోయేవాళ్ళం. వారెవరో నువ్వే చెప్పు అక్కా!—అలాంటప్పుడైతే నేను వారితో కలిసిపోయేవాడినా? నువ్వైనా వారిముందర నల్లిలాగా నలిగిపోయేదానివా? వారు అలాంటివారు కారు. మనలాంటి ఒకరకం వారుకూడా" అన్నాడు.

అచ్చమ్మ చెయ్యెత్తి ఆపుకోకుండా "ఎందుకనే? కొత్తవాళ్ళని ఏం చేశావా?" అన్నది.

"ఇప్పుడే పారిపోవాల్సివచ్చేది... తెలుసా మనిష బాబూ; కొన్నాళ్ళక్రితం ఇక్కడికి మాకో అతిథి వచ్చాడు. అక్క ఆయన్ని మామూలుగానే పలుగు తీసింది. ఇహ నేనంటూరా మంచంకిందికి పోయి దాక్కున్నాను"

శాంత అనుమానంతో కోపంతో "మహా ఘనకార్యం చేశావులే. కానీ కాని నువ్వు మరీ కోతిగా మారిపోతున్నావు నంటూ. పోనీ నేను వెళ్తున్నాలే. నువ్వు ఒక్కడివే ఓపిక ఉన్నంతసేపూ వాగుతూ కూర్చో" అంది.

ఈసారి మనిషి ముఖం దిగాలుగా వుంచుకుని "ఆ నాటకం ఒక్క విషయంలో చెప్పు మాటలు జరిగాయి కదూ! అంతత సహజంగా ... ఆ ముదితో చెప్పకండి" అన్నాడు.

మనీష్ దానికేమీ ఉలకకుండానే "అయితే మీ అక్కకు పెళ్ళి సంబంధం ఏర్పాటయిందా?" అని అడిగాడు.

"అయిందిగా! కాని అది వట్టిదయింది. వారికేదో చిక్కు వచ్చిందట. పోనీండి, ఇప్పుడే వస్తుంది మళ్ళీ. కోపం వస్తే ఏమాత్రం ఆపుకోలేదు. నేను చెబుతున్నానుగా! — చూడండి" అన్నాడు నవ్వుతూ తన సహజమైన ధోరణిలో.

అతడి మాట పూర్తి అవుతూ అవుతూ ఉండగా, శుభ లోపలికి వస్తూ "నువ్వు ఇప్పుడే భోంచేస్తావో, ఇంకా సేపు ఆగుతావో అమ్మ అడుగుతోంది నంటూ!" అంది.

ఈ పరదేశంలోకూడా నీ పరోపకారభూతం నన్ను వెన్నంటుతూనే ఉంది. మా కలకత్తా డాక్టరు చంద్రకాంతబాబుకు కొంచెం పైత్యంరోగం పట్టుకుంది. భూతవైద్యుడికి దయ్యంపడితే ఎంతకష్టమో ఇదీ అంతే. డాక్టరుగారు తనవ్యాధిని ఇతరుల కన్వయించి హాని కలిగించే చికిత్స ప్రారంభించారు. తత్ఫలితంగా ముగ్గురిమధ్య అగాధం ఏర్పడింది. ఆజ్ఞయిచ్చావంటే ఆ అగాధాన్ని పోగొట్టేందుకు ప్రయత్నించిచూస్తా. అక్క అసలే మూర్ఖప్రమనిషి. వాళ్ళూ అంతే. ఇహ నేను పూర్తిగా గాభరాపడ్డా. కేవలం ఆ జగన్నాథుని మీదనే ఆధారపడ్డాం.

ఏమాత్రం గ్రహించి వుండవు బహుశా ఎలా తెలుసుకోగలవు అయినా అసలు. నువ్వు నామీదవేసినభారంకన్న డాక్టరుగారెక్కువ భారం వేశారు నాపైన. ఏదయినా నేను ఉన్నదున్నట్లు చెబుతున్నా; కొంచెం శ్రద్ధగావిను. మూడేళ్ళక్రితం డాక్టరుగారికి ఒథెల్లో నాటకం వేయాలని బుద్ధి పుట్టింది – అయితే నటుల్ని ఎక్కడనుంచో తీసుకువచ్చి కాదు; తాము నటించే. స్నేహితులనూ వాళ్లనూ కలుపుకుని కుటుంబంలోని వాళ్ళనుకూడా తీసుకుని – ఆ వెయ్యటం. ఎంతఅనుకుంటే అంతా చేయాల్సిందే ఆయన తాను ప్రధాన పాత్ర వేషంతీసుకుని భార్యకు 'డెస్టిమోనా' వేషం అప్పగించాడు. పాపం ఆమె అందుకు ఏమాత్రం అంగీకరించలా – కాని ఆమె మాట వినేదెవరు? చివరకు ఆయన మొండివాదం అలాగే నిలచింది. పూర్వంనుంచీ ఏ మొండివాదానికయితే అలవడి నెట్టుకొస్తున్నారో – ఇవాళ దాన్ని ఎలా తారుమారు చెయ్యటం!

తత్ఫలితంగా విశ్వకవి అమరలేఖిని వాస్తవమై ఒక బెంగాలీ కుటుంబంలోని సుఖప్రదీపాన్ని ఆర్పివేసింది. భర్త ఒథెల్లో – ఇక్కడ చంద్రకాంత్ బాబు – భార్య డెస్టిమోనాను – అరాథూ ఇక్కడ విమలను – హత్య చెయ్యాలి మాట నిజమే; కారణం బ్రిటిషు న్యాయశాస్త్రం ద్వీపాంతర శిక్ష విధిస్తుందన్నది అడ్డు వచ్చింది. అభినయం సహజసుందరం చేయటానికి ప్రయాసపడటమే ఆమె అపరాధం. నెలకు ఓ వందరూపాయలు మనోవృత్తి ఇద్దామని అనుకున్నాడు ఆయన. కాని అభిమానవంతురాలు మర్యాద

కాపాడుకోటానికి దాన్ని తిరస్కరించి వచ్చేసింది. ఆమె తండ్రి చనిపోయే ముందు కూడబెట్టి ఇచ్చిన డబ్బే – ఆమెకు జీవనాధారం. ఆ యాభైవేల రూపాయలూ – వీటి వడ్డీతో ఇప్పటివరకూ రోజులు వెళ్ళతీసుకుంటూ వస్తోంది.

ఆమెకు ఒక కొడుకూ, కూతురూ ఉన్నారు. వయస్సు వస్తున్న కొద్దీ ఆపిల్ల ఆమెకంఠానికి ఉరిఅవుతూ వచ్చింది. నన్ను ఆ ఉరిని తప్పించమని కోరారు వాళ్లు. నేను అనంగీకారాన్ని మొదట్లోనే వెలిబుచ్చాను. కాని చెప్పావుగా అక్కకూడా వాళ్ల పక్షమే అని; ఇక ఏమిటి చెయ్యటం నేను?

'కాదు' అని అన్నానంటే నీకు నామీదనున్న ఆత్మీయతను పోగొట్టుకోవాల్సి వస్తుంది నిశ్చయంగా. కాని నీ నోటినుంచి వచ్చే 'ఆఁ' అనే శబ్దంకూడా నానోటిమీదుగా ఉచ్చరించలేకపోయాను. అందరూ ఆమెను ఒక మూలకు తోసిపారేసి ఉంచితే పాపం వృధాగా ఈ హోమాగ్ని శాఖల్లోకి ఆమెను తోయటంవల్ల లాభమేమిటి?

నీ జవాబూ; వదిన : జవాబూ కూడా కావాలని అడుగుతున్నాను నీ మాటను నేను సంఘంలోని సిద్ధాంతంగా స్వీకరిస్తాను. ఇక ఆమె సమాధానం స్త్రీజాతికి భవిష్యత్ మార్గాన్ని నిర్దేశించేదిగా ఉంటుందనటంలో ఏమాత్రం సందేహంలేదు. మీరు ఇద్దరూ ఇచ్చిన సర్టిఫికెట్లు రెండూ పుచ్చుకుంటే నేను విశ్వాన్నే జయించుకుపోగలను – ఈ పెళ్లి ఒక లెఖ్ఖలోదా?

ఆఖరికి మళ్లీ ఒకసారి శెలవు తీసుకుంటున్నాను. నీ జవాబు మీదనే నా జవాబును ఆధారం చేసుకుని ఉన్నానని జ్ఞాపకం ఉంచుకో అన్నయ్యా!

మనీష్"

ఉత్తరం చదివే సరికి ధీర ముఖం ఒక అస్వాభావికమైన కాంతితో తళతళ లాడింది. ఆమె మెల్లిగా మాధవి దగ్గరకు వచ్చి, "నీ మరది మనీష్ ఉత్తరం రాశాడు. ఇదిగో; ఏం జవాబు ఇవ్వమంటావో చెప్పు" అని ఆ ఉత్తరం ఆసాంతం చదివి వినిపించింది.

మాధవి ఉద్రేకపూర్ణమైన కంఠస్వరంతో "మావారా! ఈ మగ జాతి స్వభావమే అంతే! మనకూ ఓ మనస్సు అంటూ ఉంటుందనైనా అంగీకరించరు; వీళ్ల మొహం ఈడ్చిరి! నేను సమాధానం ఇస్తున్నాను, మనీషకు వ్రాయి. ప్రపంచంలోని స్త్రీలంతా శత్రువర్గంవైపు నిల్చినా, అతడి భార్యనా ఆశీర్వాదాన్ని పొందకుండాపోను"

"అలాగే వ్రాస్తానను కో. నిశీథకూడా ఈ సంగతి తెలియచెయ్యటం అవసరంకదూ?" అన్నది ధీర స్థిరకంఠంతో.

"వద్దు, వద్దు. దీనికి ఫలితంగా ఆయన శత్రువులు చెయ్యతగిన పని చేస్తే నేను సహించను. ఒకవేళ ఇవ్వకపోయినా అదీ అసహ్యంగానే పరిణమిస్తుంది. ఇన్నాళ్లనుంచీ రెండు ఉద్దేశ్యాలతో సంసారం చేస్తున్నానని తోచవచ్చు. అంతకన్నా నా ఒక్కతె సమాధానమే అతడికి ఉపయోగపడుతుంది వదినా!"

"అలా అయితే ఆయనతో నీకు పోట్లాట వచ్చిందనివ్రాయనా యేం?"

ఈమాట ఎందుకనో మాధవిమనస్సుకు కొంచెం బాధకలిగింది. కొంచెం తమాయించుకుని, "ఇలా విశ్వద్రోహం చెంతనన్ను బాధ్యురాలినిగా చేసి వదిలారు వదినా!—నేను ముఖం ఎత్తుకునేందుకు అవకాశంకూడా లేకుండా చేశారు" అన్నది.

సరీగా ఆ సమయానికే కుముదినీకాంత్ ఆ గదిలోకి వస్తూ వస్తూ "బహుశా ఈద్రోహానికి నువ్వే కొంతవరకు బాధ్యురాలివేమో చెల్లీ! వీరేంద్రుడై విశ్వంఎదుట అతడు నిన్నెలా వదిలివేశాడో ఇవాళే గ్రహించాను. ఎవరి పిల్లవాడినో రక్షించటానికివెళ్లి తన తల గుర్రం కాళ్లసందునపడ్డా అతడు ఏమాత్రం చలించలేదు" అన్నాడు.

"నిజమేనా అన్నయ్యా?"

"ఆఁ. నిజమేచెల్లీ! నాకళ్లను నమ్మలేనంత శక్తి కనుక ఉంటే బహుశా అబద్ధం అని చెప్పగలిగేవాణ్నేమో! రకం వరదలు కడుతున్నా అతడికి ఎంత నవ్వో అని! నిన్ను వెంటపెట్టుకుని ఆ రోజున అతడివద్దకు వెళ్లకపోతే; నిజం చెబుతున్నా కదా! అతడి కాళ్లమీదపడి బహుశా నీతరఫున క్షమాపణ కోరి వచ్చేవాణ్ణే! కాని—

"పొరపాటు జరిగిపోయిందా?" అని ధీర గద్గదమాటకు జవాబు ఇచ్చింది.

కుముదినీకాంత్ ఆశ్చర్యంతో ముఖం విస్ఫారితం చేసుకుని "ఏమిటన్నావు ధీరా! అదికూడా నాకళ్లతో నేగా చూసింది!" అన్నాడు.

"కళ్లతో చూడటంసంగతి అలా ఉంచండి. ఆ చూడటంలో పొరబాటేమీ లేదనటానికి సాక్ష్యం ఏముంది?"

"ఉంది. వాళ్ళిద్దరూ ఏ ఉద్దేశ్యంతో చీకట్లో నుంచుని ఉన్నారో; అందులో చెడుతప్పు మంచి ఏమీ ఉండటానికి అవకాశంలేదు."

"ఉండె. దానికి నేనేసాక్ష్యం"

ముగ్గురూ గుమ్మంవైపు వెనక్కి తిరిగి చూసేసరికి 'నర్సు' అనుల తన మాట నిలబెట్టుకోటానికై వచ్చింది. మాధవి తీవ్రంగా ముఖం పక్కకు తిప్పుకుని, "తెలుసునాకు. నువ్వు అందుకు తగినదానివే. కాని నేనది కోరటంలేదు; నాభర్తదోషాన్ని నువ్వు వచ్చి తుడిచివెయ్యబోవటం నాదృష్టిలో అసహ్యం నేను స్వయంగా—"

మిగిలినమాట ఆమె నోట్లోంచి బైటికి రాలేదు. చటుక్కున దిండులో ముఖం దాచుకుని పడుకుంది ఆమె.

21

"ఇదేమిటి అంతా తారుమారుచేసేశావ్ వదినా!—ఇదేదో చక్కని నవలలాగా ఉందే!"

ఆదరపూర్వకంగా స్వాగతమిస్తూ "రా! రా! మరిదీ, ఆకుర్చీలో కూర్చో. ఎంతసేపయిందీ వచ్చి?" అన్నది మాధవి.

"ఇప్పుడే, ఒక్కక్షణంక్రితం. నిశీథ్ అన్నయ్య ఎక్కడ? ఇంటికి వెళ్లే వచ్చాను, ఇల్లంతా బూజుపట్టి ఉంది."

మాధవి ఆమాటకు అడ్డొచ్చి "మా పెద్దఆడబిడ్డ వచ్చిందా?" అని అడిగింది.

"వాళ్లంతా వచ్చారు. మీ వదిన దగ్గర కూర్చున్నారు"

"అందరూనా—అయితే సపత్నీకంగా వచ్చానని చెప్పు. పెళ్ళి అయిందా?"

మనీష్ తలతిప్పుతూ "లేదు, వాళ్లను తీసుకురావటంవల్లనే ఈ చిక్కులో పడాల్సి వచ్చింది. పెళ్ళి కాకముందు మనఇంట్లో అడుగు పెట్టడానికి ఎంతమాత్రం ఒప్పుకోలా. దారిలో వస్తూవస్తూ ఉండగా ఏం ఉద్దేశ్యం కలిగిందో అది వారికే తెలియాలి; నీసంగతిచెప్పి వాళ్లని ఒప్పిద్దామనుకుంటే వచ్చి చూసేసరికి అంతా విభ్రాంతికరంగా మారింది. నువ్వుమాత్రం ఇక్కడ ఉన్నావు. నిశీథ్ అన్నయ్య ఎక్కడుంటున్నాడో పత్తా తెలియదు. ఈస్థితిలో సంరక్షకుడంటూలేని కొంత మంది ప్రాణులను ఎక్కడవిడిచిపెట్టిరానో చెప్పు?" అన్నాడు.

మాధవి ఈ వెక్కిరింపులోని స్వారస్యాన్ని విడిచిపెట్టలేకపోయింది. "వారితోపాటు అవివాహితుడనే పేరును పోగొట్టే సహచరుణ్ణి ఎవరైనా వదిలిపెడతారేమోఅనే భయంగలిగిందేమో! కాని ఇక్కడ ఆ భయంలేదు" అంది.

మనీష్ ఆ రకముఖంతో తనదోషాన్ని పోగొట్టుకోవాలనే ఉద్దేశ్యంతో అనాలోచితంగా నోటికి వచ్చిందేదో అనేశాడు. ఆ అన్నదాని సారాంశం— "వదినగారి అభ్యంతరం లేకపోయినా ఇతరులఇంట్లో పరాయివాళ్ళ లాగా ఉండటానికి వారికే అభ్యంతరం ఉంది. ఇహ వారు మరి అందుకు ఎలా అంగీకరిస్తారు" అని...

వదిన ప్రతివాదమేమీ లేవతీయకుండానే సంతోషముఖంతోనే "ఒక వేళ అదే అయితే వాళ్ళు అలా తొంగి నుంచోనవసరం లేదు. ఇల్లు పెకలించుకుని ఎక్కడికీ పారిపోయేదేమీ లేదు. స్వేచ్ఛగా అక్కడే ఇష్టం వచ్చినన్నాళ్ళు ఉండవచ్చు. కాదని అడ్డు చెప్పేవారెవరూ ఉండబోరు" అని తెలియచెప్పింది.

సమాధానంగా కృతజ్ఞతాభావాన్ని వ్యక్తంచేస్తూ ఆమాత్రం విశ్వాసం ఉంచబట్టే మధ్యాహ్నం కబురేమీ పంపకుండానే వాళ్ళతోకూడా వచ్చాను తాను అని తెలియచేశాడు. తర్వాత ఇంకా మానసికావేగంలో ఏమేమి చెప్ప తలచుకున్నాడో, ఇంతలో మాధవి అడ్డువచ్చి "అవన్నీ తర్వాత విన్నా ఫర్వా లేదు మరిదీ! పద ఇప్పుడు; తోడుకోడళ్ళు నామనస్సు వంటి మనస్సు కలవవునో కాదో పరీక్షించి రావచ్చు. నువ్వు వెయ్యి మంచిమాటలైనా చెప్పనీ కాక నాతో కలవటానికి కొంచెం సంకోచం ఉన్నా అంతా కలవర పడుస్తానేమో" అన్నది.

మనీష్ ఎంతో సంతోషంతోనే జవాబిచ్చాడు దానికి. "కాని గ్రహించటానికి ముందే వెళ్ళిపోమని హుకుం జారీచేస్తే, కథ అడ్డంగా తిరిగి అవమానింపబడను కదా అనే నా ఆలోచన"

మాధవి పెదవి విరిచింది "ఆ ఆలోచన మాకు కాని పెద్ద మనుష్యులకు ఉండతగింది కాదు. ఈసంగతి విడమర్చి చెప్పకపోయినా బహుశా గ్రహించ గలరు అనుకుంటా. కారణం చెప్పకపోతే లోకులు కంఠానికి ఉరిపోసి బలి గుండంలోకి తీసుకెళ్ళి పారేస్తారు" అంది.

మనీష్ నవ్వుతూ "కాని వాళ్ళు ఆ ప్రయత్నం చెయ్యటానికి ముందే ఆ ఉరిని తప్పించివేశాను. ఇందుకు నాకు కొంత పరాక్రమాన్ని అంటకట్టటం ఉచితం. పోనీ_ ఇంతసేపూ ఒట్టి కబుర్లతోనే గడిపేశాను. నిశీథ్ అన్నయ్య ఎక్కడున్నాడో మాత్రం చెప్పావు కాదే?" అన్నాడు.

ఆమాటకు సమాధానమేమీ చెప్పకుండా ఉయ్యాలలో పడుకున్న బిడ్డడికేసి వేలితో చూపిస్తూ "వీణ్ణి గుర్తుపట్టావా మరిదీ?" అని అడిగింది.

మనీష్ తలతిప్పుతూ "లేదే!" అన్నాడు.

మాధవి వ్యంగ్య గాంభీర్యంతో "ఆఁ ఎలాగుర్తుపడతావ్? తండ్రి, పినతండ్రి పిల్లన్ని గుర్తుపడతారా? అమ్మో? ఎంత అల్లరి వాడైనాడో చూడమ్మా! వీళ్ళల్లో తనవాళ్ళెవరో గుర్తుపట్టి నవ్వుతున్నాడు. మగబిడ్డకదూ అందుకనే పొట్టలో ఇన్ని ఆలోచనలు" అంది.

ధీర ఈసమయంలో నవ్వుతూవచ్చింది. "ఇవాళెవరో కొత్తవాళ్ళు మనింటికివచ్చారు వదినా! గుర్తించావా వీరిని?" అన్నది.

మాధవి నవ్వుతూ— "గుర్తించకపోవటమేం. నేను గుర్తించకపోతే మాత్రం వాళ్ళు ఎలావిడచిపెడతారు? విశేషించి అన్నదమ్ములిద్దరూ లాకీదళ్ళలను తాగుబోతు తలలాగా శక్తిమైన తలలేసునాను. ఫలేవాడివి మరిదీ, వెతక వెతికి ఈ చిట్టిముక్కుపిల్లను—విను విను పారిపోతావెందుకు? కాదులే మరిదీ అఖండుడివిగానువ్వు; లేకపోతే కమ్మ్నారామలోంచి ఇలాంటి మాణిక్యాన్ని గుర్తించ—" సరిగ్గా ఆ సమయంలోనే మనీష్ నుక్కా గదిలోకివస్తూ "అలా అయితే మీరిల్లే బాగుచేయించువదినా! వేళచాలా అయిపోతోంది" అన్నాడు.

ధీర శుభను గట్టిగా పట్టుకుని "ఇస్; నేను విడిచిపెడితేకదా! ఏదీ తీసుకువెళ్ళు ఎలా తీసుకువెళ్తావో చూస్తాను" అన్నది.

శుభ తల్లి ఏదో చెప్పబోయింది. కాని ధీర దానికి అడ్డువచ్చి అభిమాన క్షుబ్ధకంఠంతో "తెలుసునండీ తెలుసు. పిల్లదాని పెళ్ళి కాగానే ఇంక వాళ్ళతో సంబంధం ఏమీ ఉండదు. మంచిది, వెళ్లు ఇప్పుడిహ వెళ్లు; కాని నేను ముందే చెప్పానుగా — ఇహ తర్వాత వెయ్యిసార్లు బ్రతిమాలినా చెల్లెలి పెళ్లి విషయంలో నేను రవంతైనా జోక్యం కలిగించుకోను" అంది.

శుభ తల్లి నవ్వుతూ "కోపపడకు అమ్మాయీ! నేను ఇక్కడే ఉంటా. అయినా అల్లుడొకవేళ —"

"ఇస్! ఏమీ అనుకోరు లేమ్మా —" అన్నది ధీర.

మాధవి నవ్వుతూ "మీరెరగరనుకుంటాను, అన్నయ్య ఆవిడ కళ్ల ఎరుపుకు హడలిపోతాడు" అంది.

మనీష్ తృప్తిగా నిట్టూర్పు విడిచి, అక్క వైపుకు తిరిగి "అయితే నువ్వేంచేస్తావ్ అక్కా! ఇంటికే వెడతావా —" అన్నాడు.

మాధవి ఒళ్లో పిల్లవాడిని ఆడిస్తూ "ఆ ప్రశ్న ఈ చిట్టిబాబును అడుగు మరీ? ఇప్పుడు మీ అత్తయ్య వెళ్లటానికి వీల్లేదుకదూ చిట్టిబాబూ! ఏమంటావ్? బాబయ్య ఎంత తొందరపెట్టేసినా బిందెడునీళ్ళు నెత్తినపోసుకు నేవెళ్ళాలి కాదు? అమ్మో! అమ్మో! చూడండి పెదవులు కదిలిస్తున్నాడు. ఊహూం ఊహూం ఎవ్వరూ వెళ్ళటానికివీల్లేదు. తెలుసుకున్నావా మరీ! నీ అన్నకొడుకే నన్ను విడిచిపెట్టేట్టులేడు. ఇంక మేమేంచేస్తాంచెప్పు?" అంది;

మధ్యాహ్నం భోజనాలవీ అయాక మాట్లాడుకుంటూ కూర్చున్నారు. హఠాత్తుగా విమల పూర్వజీవితగాధవింటూవింటూ ఉత్తేజితురాలైన మాధవి "ఆయనెంతపెద్దడాక్టరో ఒకసారిచూస్తాను. ఈ శాలువా ముసుగెట్టుకుని పడుకుందురుగాని పదండి. నేను ఫోన్ చేస్తున్నాను. వచ్చాక నానాతిప్పలూ పెట్టికాని విడిచిపెట్టను. చూస్తానయినా ఆయన ఏమంత మహా మగవాడో!" అన్నది.

విమల కంగారుపడుతూ "అంత అవసరం లేదమ్మా! భర్త అంటే పూజ్యుడు—"

మాధవి అడ్డువచ్చి, "మీకు పూజ్యభావం ఉంటే ఉండనీయండి. తన గుణత్వాన్ని నిలబెట్టుకునే ఓర్పులేనివాళ్లను ఎవరు లెఖ్ఖచేస్తారు?" అంది.

సుమారు నాలుగంటలకు డాక్టరుగారి కారు వచ్చి నిలబడేసరికి మనీష విహ్వలుడై, ఉత్కంఠతో ఆయనకు స్వాగతమిచ్చి మేడమీదికి తీసుకు వచ్చాడు. పక్కమీద పడుకునివున్న విమల ఆపాదమస్తకం కాశ్మీర్ శాలువ కప్పుకుని పడుకుని ఉంది. మాధవి పక్కనే ధీరకంఠంతో "చూడండి, ఇప్పటి కించుమించు మూడేళ్లనుంచీ జబ్బుగానే వుంది. మీ హస్తవాసికీర్తివిని మిమ్మల్ని తీసుకుని వచ్చాం; కొంచెంబాగా పరీక్షించండి" అంది.

డాక్టరు చంద్రబాబు చిరునవ్వుతో "ఆఁ. ఆఁ. మాపని అదేగా అమ్మా! ఏంవచ్చిందసలు?" అన్నాడు.

"వచ్చిందేమీలేదు. కాని అనారోగ్యంమాత్రం విడిచి పెట్టటంలా"

ఆశ్చర్య నేత్రాలను ఒకసారి పైకెత్తి ఆ యువతి ముఖంకేసి చూశాడు డాక్టరు. తర్వాత రోగిణిని సంబోధించి "చెయ్యి చూపనీ" అన్నాడు.

విమల చెయ్యి బైటికి చాచింది. చాలాసేపు పరీక్షించాక కూడా చంద్రకాంత్ బాబు రోగానికి కారణం నిర్ణయించలేక నిరాశాభావంతో తల ఊగిస్తూ "జబ్బేమీవున్నట్లు తోచడంలేదమ్మా! నిజంగా ఇది జబ్బేఅయితే నేను మందు పుచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది" అన్నాడు.

మాధవి కోపం తెచ్చుకుని "ఇహనుంచి అలాగేతినండి. మనిషేమో బాధతో అలంగంతిరిగిపోతోంది. ఇహ మీరేమో జబ్బులేదు అంటున్నారు. బాగా వ్రాసుకోనండి. ఈసంగతి పత్రికల్లో అచ్చువేస్తే మీవిద్య ఏమిటో అందరికీ పట్టుబడుతుంది" అన్నది.

ఆయువతి మాటలకు పూర్తిగా సిగ్గుపడి డాక్టరు తలఊగిస్తూ "ఆఁ. ఆఁ. పొరబాటయి వుంటుంది. మరోసారి సరిగ్గా చూస్తాను. ముఖం మీది ముసుగు కొంచెం తీయండి, నాలిక పరీక్షచేస్తాను" అన్నాడు.

"ఉండండి. మీరింక అట్టే కష్టపడనవసరంలేదు. చూడవలసిన అవసరం ఉంటే ఈవైపున కూర్చోండి" అన్నది మాధవి.

డాక్టరు మరింత సిగ్గుపడి, "అనారోగ్యానికి పూర్వప్రసంగతులు ఒకటి రెండు వినిపిస్తే—"

"దానివల్ల ఏంలాభం?"

"చాలా సందర్భాలలో వ్యాధి కనుక్కోడానికి చాలా సహాయ పడతాయి."

మాధవి కోపంగా "నిజమయితే అనారోగ్యకారణం—ఒక గులాబీ పువ్వు—"

"గులాబీపువ్వా? ఏ కారణంవల్లనైనా విషప్రస్తమయిందా?"

"కాకపోవటమేం? ఎన్నడూ చెయ్యనిపని చెయ్యబోయేసరికి హఠాత్తుగా మూర్ఛ వచ్చినట్లయింది. ఆమె స్నేహితుడొకడు ముఖంమీద నీళ్ళుచల్లి స్మృతివచ్చేట్లు చేశాడు. కృతజ్ఞతాపూర్వకంగా ఒక గులాబీపువ్వు ఇచ్చినందుకు ఆమెకిదీ అవస్థ"

చెవులు రిక్కించుకుని వింటూ చటుక్కున ఎవరో రావటంచూసి, కంగారుపడుతూ "తర్వాత?" అని అడిగాడు.

మాధవి చిరునవ్వుతో "తర్వాతసంగతి తెలుసుకుని ఏంచేస్తారుమీరు? గులాబీపువ్వుతీసుకుని ఆమె తన భర్తహృదయంమీద అలంకరించింది. బహుశా భర్తదగ్గరనుంచి ప్రత్యుపహారం ఏదైనా ఆమె పొందితే పొందిఉండవచ్చుకూడా. ఆమె భర్త — ఓ అదేమిటి, ఏమన్న పెద్దమనుష్యులుమీరు! ఇలాంటివారు పెద్దమనుష్యులఇళ్లల్లో స్త్రీలకు వైద్యంచెయ్యడానికివెళతారా!" అన్నది.

డాక్టరు విమూఢభావంతో "ఈమె ఎవరో చూడనీండి నన్ను"

"దానివల్ల మీకేమిటిలాభం?"

"జీవితంలో నేనూ ఇలాంటి తప్పిదం ఒకటి చేశాను"

"తప్పిదం: ఏమిటన్నారు...? డాక్టర్లుకూడా తప్పిదమా? ఘాతకులైన డాక్టర్లు..."

ఆమెమాటలు చెవిని పట్టించుకోకుండా గట్టిగా ఆమె ముసుగెట్టుకున్న శాలువా లాగిపారేసూ డాక్టరు హఠాత్తుగా మూర్ఛాహతుడిలాగా రెండడుగులు వెనక్కివేసి, "నువ్వు! నువ్వా విమలా!" అన్నాడు.

ఇంట్లోనూ బైటాకూడా నవ్వులకలరవం చెలరేగింది. చంద్రబాబు తొట్రుపడుతూ "అయితేనువ్వునాకీసంగతిచెప్పలేదేంచేతవిమలా?" అన్నాడు.

మాధవి ముఖంతిప్పుతూ—"ఆ సుయోగం కలగనిచ్చారా? ఉత్తరాలన్నీ విప్పకుండానే తిప్పిపంపారుగా" అన్నది.

"నా అపరాధానికి సాటిలేదు. అదేమిటి ఇప్పుడే కాళ్ళుపట్టుకుంటావ్? ఛీ! ఈ అమ్మాయి ఎవరు విమలా?"

"ఏమైతేనేం. ఇంకా నా చేతుల్లో మీ బాకీ ఉన్నదిదే జ్ఞాపకం ఉంచుకోండి"

22

రాలిపోయిన నక్షత్రంలాగా నిశీథ్ కర్మసముద్రంలోకి వచ్చిపడ్డాడు అమాంతంగా. అతడి పూర్వజీవితమంతా ఏదో కలలోనే గడిచిపోయింది. మాధవితో సాహచర్యం ఏర్పడ్డాక కొన్నాళ్ళుమాత్రం ఆ కార్యప్రవాహానికి ప్రేమపాషాణాన్ని చాటుగా చేసుకుని, జీవితాన్ని కొంచెం స్వేచ్ఛగా గడుపగలిగాడు. నిజమే; కాని అది చాలా కొద్ది రోజులు మాత్రమే. నిమ్నోన్ముఖమైన ప్రవాహాన్ని, క్రిందికి జారనీయకుండా వచ్చే అడ్డంకి ఒక్కసారిగా పూర్తిగా క్రిందికి జారేట్లు చేసి దానిప్రవాహానికి మరింత ఉరవడిని ఎలాకలిగిస్తుందో ఇక్కడకూడా సరిగ్గా అలాగే జరిగింది.

అనేక సమయాల్లో నిర్బంధం అనేది మనకర్తవ్యపథాన్ని మరపింపచేస్తూఉంటుంది. స్వతంత్రమైన మనస్సు పరాధీనతాశృంఖలాల్లో చిక్కుకుని అజ్ఞానాకర్షణలో నిర్జీవమై పడిఉంటే_కార్యభారాన్ని నిర్వర్తించేదేమిటి? స్వార్థపుసంకుచితావరణంలో పరోపకారంలోని ఉజ్వలమాధుర్యం ఆనందించనీయకుండా అంధుణ్ణిగాచేసిఉంచుతుంది. అయినా అణగిపడిఉన్నమనస్సు ఒకవేళ విలుప్తమైపోకుండాఉంటే, సమస్తమైన బంధనాలనూ తెంచుకుని సులభంగా అవాంతరాలన్నిటినీతప్పించుకుని బైటపడటానికి అవకాశం లభింపగానే బైటకువచ్చిపడుతుంది. లభించింతర్వాత రవంత ప్రతీక్షించటంకూడా అపాయరహితమని భావించదు. నిశీథ్ అలాంటి నిశ్చయంకలమనిషి. కనుక ఇంత చక్కని అవకాశాన్ని ఎలా జారవిడుచుకుంటాడు?

ఎవరిపిల్లవాడిప్రాణాన్నో రక్షించాలనివెళ్ళి, తన తలకు గాయాన్ని ఎప్పుడైతే కొనితెచ్చుకున్నాడో, అప్పుడు వెనకా ముందూ ఆలోచించిచూసే స్థితిలో లేడు; అదే సరియైనదనుకున్నాడు. అంచేతనే పదిమందీ దూషించినా

ఘోషించినా సమానమైన ఉద్వేగభావాన్ని కనపరచి వెలవెలబోతూ వెళ్ళిపోసాగాడు. ఆ కుర్రవాణ్ణి అతడి స్వస్థలానికి చేర్చటమే ప్రస్తుతం అతడి ప్రధాన కర్తవ్యం.

కారులో వెడుతున్న ఒక పెద్దమనిషిదగ్గరకువచ్చి "మా కారులో రావచ్చు మీరు, ఇలా నెత్తురు వరదలుకడుతున్నశిరస్సు మిమ్మల్ని ఎంతో దూరం తీసుకెళ్లలేదు, దారిమధ్యలోనే ఎక్కడో పడేటట్లు చేస్తుంది" అన్నాడు.

నిశీథ్ విరక్తిభావంతో ఆ పెద్దమనిషిముఖంకేసిచూస్తూ "పడవేసినా దానికి బాధ్యులు మీరు కానక్కరలేదనుకుంటా బహుశా" అన్నాడు.

ఆ పెద్దమనిషి ప్రశాంతభావంతో "కాకపోయినా మానవత్వంనుంచి పతితుణ్ణి అవటంమాత్రం నిజం!" అన్నాడు.

అతణ్ని ఆపాదమస్తకం తీక్ష్ణదృష్టితో ఎగాదిగా చూసి "మీకు మనుష్యత్వమా!" అన్నాడు.

ఆ పెద్దమనిషి చిరునవ్వునవ్వుతూ—"మా అపరాధం ఏమిటి? మేము పశువులమా...?" అన్నాడు.

"అది కాదు, మీరు గొప్పవారు"

"డబ్బుఉన్నదనే దోషంవల్లనేనా?"

నిశీథ్ ఈసారి కొంచెం తీవ్రంగాచెప్పాడు సమాధానం. "ఆ మీ శ్రేణికిచెందినవారినితప్ప మిగతా మనుష్యజగత్తునంతనీ నిర్లిప్తంగా చూసినట్లు చూస్తారుమీరు. అదికాకుండా ఒకవేళ మీరు ఏదయినా చేసినా కీర్తి కొనుక్కుందామనే ఆశతోనే"

ఆ పెద్దమనిషి చటుక్కున కారులోంచి కిందికి దిగివచ్చి నిశీథ్ చేతులు గట్టిగా పట్టుకుని, నువ్వుఅయినా మమ్మల్ని మరింత తక్కువ అసహ్యదృష్టితో చూడటంలేదుబాబూ! అలా అనటానికి ఇప్పుడు నీవు అన్నమాటలే ప్రమాణం" అన్నాడు.

చీవాట్లుతిన్నా ఎవరైతే ఇలా స్నేహపూర్వకమైనస్వరంతో ఆహ్వానిస్తారో వాళ్ళని కాదని తిరస్కరించటం సాధ్యాతీతమైనవిషయం. నిశీథ్ కూడా నెయ్యలేకపోయాడు. అయినా మరోసారి తన అశక్తతను వెల్లడిస్తూ, "ఈపనివల్ల బహుశా మీరు మిత్రులమధ్యనీ, బంధువులమధ్యనీ ఇబ్బంది పడి మాటలు పడాల్సివస్తుంది" అన్నాడు.

ఆ పెద్దమనిషి అతిదీనకంఠంతో "దానికి సమాధానం ఒక్కమాటలోనే చెప్పేశాను. ప్రపంచంలో స్నేహితులంటూ ఎవరూ లేరు నాకు. శత్రుత్వం ఎవరయినా ఉన్నారో లేదో కూడా తెలియదు. అయినా ఛద్మవేషంతో అనేకమంది శత్రువులు నన్ను వంచించి తమ యిష్టం వచ్చిన వస్తువులు ఎత్తుకుపోవటానికి నాచుట్టూ చేరుతూ ఉంటారని మాత్రం చెప్పగలను" అన్నాడు.

నిశీథ్ ఇంక మాట్లాడలేదు. పూర్తిగా ఓడిపోయినవాడిలాగా ఆ పెద్దమనిషికి లొంగిపోయాడు. అతడ్ని కారులో ఎక్కిస్తూ "వైద్యంలో నాకూ కొంచెం ప్రవేశం ఉంది. దాన్నిబట్టి ఈ గాయం అంత ఉపేక్షించి ఊరుకోతగినది కాదని తెలుస్తుంది. విశ్రాంతి అవసరం. హాస్పిటల్లో ఇలాంటి కేసులంటే పదిహేను రోజులయినా గడవందే విడిచిపెట్టరు. నేను——"

నిశీథ్ ఆమాటకు అడ్డువచ్చి, చంచలకంఠంతో తాను జీవితాన్ని ఇతరుల పాదాలచెంత అర్పిస్తున్నాననీ, తనకోసమని సమయాన్ని ఒక్క క్షణమయినా నష్టపరచటానికి తనకు అధికారం లేదనీ తెలియచేశాడు.

సర్వసంగపరిత్యాగియైన ఇతడికేసి ప్రఫుల్లదృష్టితో చూస్తూ ఇతరుల ఆ అధికారంగురించి గట్టిగానే చెప్పాడాయన. ఇలాంటి సిద్ధిని కోరి ప్రాణాలను పోగొట్టుకునే అధికారం అతడికి ఎన్నడూ ఎవ్వరూ ఇచ్చిఉండలేదు. ఇక ముందు ఇవ్వబోరు. వారెంతయితే పొందాలని ప్రయత్నిస్తూ ఉంటారో —— అంత విశ్రాంతిని ఇవ్వటానికి బాధ్యులై ఉంటారు. ఆవును పాలునుపిండుకుని పోయే యోగ్యుడు, దానికి ఆహారాన్ని విశ్రాంతినీ ఇవ్వకపోవటం ఎంత మూర్ఖతో ఇదీ అంతే" అని తెలియచేశాడు డాక్టరుగారు.

కారు ఓ పెద్ద మూడంతస్తుల మేడముందరికివచ్చి ఆగింది. నిశీథ్ చకిత దృష్టితో గోడమీద రాసిఉన్న 'డాక్టర్ చంద్రకాంతరాయ్' అనే పేరును చూశాడు. ఆశ్చర్యంతో శరీరం గగుర్పొడిచినవాడై "ఇంత పెద్ద డాక్టరును ఇంత నిరహంకారమా? ఇంత పెద్ద పట్టణంలో అతడి పేరు తెలియనివాళ్ళు బహు కొద్దిమంది ఉంటారేమో" అని అనుకున్నాడు.

రెండో అంతస్తులో పోర్టికోలోకి తీసుకువచ్చి, నిశీథ్‌ను విశ్రమించమని నిర్దేశించాడు. తర్వాత స్నేహమధురకంఠంతో "ఈ ఇంట్లో ఎటువెళ్ళాలన్నా నీకు సంపూర్ణమయిన అధికారం ఉన్నదని తెలుసుకో బాబూ! ఎంచేతంటే దూరంగా త్రోసిఉంచాల్సిన స్త్రీజాతికి చెందినవారెవరూ

లేదక్కడ. రెండుమూడు కేసులు చూసుకుని నేను ఇప్పుడే వస్తాను. ఈ లోపున ఏదయినా అవసరమయితే రాయిచరణ్ ఉన్నాడు—ఇస్తాడతడు" అని చెప్పాడు.

బాహ్య_అంతర జగత్తుల రెండింటిమధ్య తుములయుద్ధం ప్రారంభ మయిందప్పుడు. తన వ్యాపారాల నన్నిటినీ రహస్యస్థానానికి లాగి దాచి ఉంచాలనుకుంది మనస్సు; దానికి అభ్యంతరాన్ని కలిగించి, ప్రకృతి సంబంధంతో ఆమనస్సును సజీవంగా ఉంచాలనే ప్రయత్నంలో సతమత మవుతోంది బాహ్యజగత్తు. ఈ రెండింటిమధ్యనూపడి స్మృతి ఒక స్థిరమైన భావాన్ని ఆశ్రయించాలని ఆశిస్తోంది. క్రమంగా బడలిక ఈ రెంటిమధ్యపడి బలవంతంగా జాగరూకతను నిద్రావంతం చేసింది. బాహ్యజగత్తు_బాహ్యం లోనూ_అంతరజగత్తు అంతరంగంలోనూ పడిఉన్నాయి. వీటి రెండింటినీ కలిపేది ఎవరు?

సాయంకాలం నిశీథ్ ఉన్న గదికి సరిగ్గా ఎదురుగాఉన్న వరండాలో కూర్చుని చంద్రబాబు కొంతమంది పెద్దమనుష్యులతో మాట్లాడుతున్నాడు. వాళ్లలో ఒకాయన 'పార్షియాలటీ, పార్షియాలటీ' అని అరుస్తున్నాడు బిగ్గరగా.

మరొకాయన ముందరఉన్నబల్ల గట్టిగా గుద్దుతూ "ఈమాట అనే టట్లయితే, మిష్టర్ దాదా, ఒంట్లోఉన్నబలాన్ని పురస్కరించుకునే అనాల్సి ఉంటుంది. మీ ఊళ్లో లేకపోయినా కొంతమంది సువిచారకులున్నారక్కడ. క్రియాలోపం అన్నసంగతి అలా ఉంచు_అలా ఉంచటాన్నికూడా అసహ్యించుకుంటారు వాళ్లు" అన్నాడు.

మందభావంగా ముఖం పక్కకు తిప్పుకుని, వ్యంగ్యగర్భితమైన నవ్వు నవ్వుతూ "కొంతమంది శ్వేతముఖులను ఉద్దేశించి ఇలా అంటున్నావు కాని మిష్టర్ మైత్రా, పార్షియాలటీ అనేవస్తువు వారిహృదయాల్లో ఎందుకు లేక పోలేదు?" అన్నాడు.

"'సరెనీనాట్' బ్రిటన్ దేశీయుడొకడు పార్షియాలిటీ అనేది చూపితే నాకళ్లతో నేను చూసినా విశ్వసించలేను"

"దానివల్ల నువ్వు వారిమోహంలో ఎంత అంధుడివైనావో దానికి ప్రమాణం అవుతుంది ఇది. వస్తువుఅనేది అసలు లేకపోతే అసలామాట ఎక్కడి

నుంచి పుట్టుకువస్తుంది? ఈ విషయంలో పార్షియాలిటీ ఏమీలేదని చెప్పతలచుకున్నారా? ఫలానా నంబరు ఫొటో ఏ కారణంవల్ల మెప్పును పొందిందో—ఫలానా నంబరు ఫొటో ఏ దోషంవల్ల వారిదగ్గర దోషయుక్తమైనదిగా పరిగణించబడిందో ప్రతి ఒక్కరినీ అడిగిచూడండి"

ప్రౌఢ వయస్కుడొకాయన సగం నెరిసిన మీసాలు దువ్వుకుంటూ "ఆ కళావిషయాలన్నీ నీ కెంత తెలుసో, మిస్టర్ దాస్, మిస్టర్ మైత్రాలకు కూడా అంతే తెలుసు. ఆవిషయం తీసుకుని అనవసరంగా బుర్ర వేడి ఎక్కించుకోవటంవల్ల లాభమేమిటి? అంతేకన్న 'ఫ్యూచర్'ని గురించి ఇంకేమన్నా మాట్లాడు; ఆం భుజాలు భుజాలూ చరుచుకోవచ్చు" అన్నాడు.

మిస్టర్ ఘోష్ తానొక నాట్యకళాధురీణుడుగా భావించుకుంటూ ఉంటాడు. ఆమాటలతో ఆకర్షితులై అందరూ మెల్లిగా వినసాగారు. ఆపిల్లలాఉన్న పచ్చటి కుర్రవాడొకడు ఈ మాటలతో మరింత ఉత్సాహితుడై ఫక్కుననవ్వి "ఏమ్నికలు ప్రత్యక్షంగా చూడకపోతే ప్రమాణప్రస్తావనంలో పొరబాట్లు ఉండొచ్చు. అలా జరగకూడదు. అంతేకన్న మిస్టర్ రాయ్ భరోసా ఇచ్చినట్లయితే ఈ శనివారంనాడు మళ్ళా కొత్తగా చూసిరావచ్చు. ఆతర్వాత మతామతాలు" అన్నాడు.

ఈసమయంలోనే మరొకాయన నౌకరు తెచ్చిన కొన్ని వస్తువులు పెడ్తూ నవ్వుతూ "చూడరాదోయ్ రాయ్! ఎలాంటి వస్తువులు ఏరి తెచ్చుకొన్నానో! హాగ్ మార్కెట్ లేకపోతే కొంప మునుగును! చూడు ఎంతపెక్కువిధాలివన్నో! రోగులకయినా ఇలాంటి తాజావి ఇవ్వటం మంచిది. ఈ నిమ్మకాయలు పాతిక పది అణాలు—చూడు రసం ఎలాఉందో! నువ్వు స్నేహితుడివికనుక— కాని లేకపోతే నాకోసం తిరిగి కొనాలన్నా కొనను. అన్నీ అతి చౌక. ఈ అనాసపండు మూడురూపాయలిచ్చి తీసుకువచ్చాను. చూస్తున్నావా 'సీజన్'లో వచ్చేపండు" అన్నాడు.

ఆ కొత్తకుర్రవాడు అడ్డొచ్చి, "ఓ, ఉమేష్! నీగొప్ప చెప్పుకోవటం ఇప్పట్లో పూర్తయ్యేట్లులేదు; మార్కెట్‌నుంచి తీసుకువచ్చిన వస్తువులేగా దింపి—"

కొంతమందికి సిగ్గువుతున్నట్లు చొక్కాచేతులు పైకెత్తుకుంటూ "ఏమిటి? ఇంత అవమానమా నాకు? నేనేమీ తినేందుకులేక బజారుకు బేరాలు చేయటానికి వెళ్ళానా! ఇవ్వాళే చూపిస్తానుండు!" అన్నాడు ఉమేష్.

చంద్రబాబు మృదువైన తిరస్కారధోరణిలో "అదేమిటి చిన్నతనపు చేష్టలు ఉమేష్! రవీన్ అలా అన్నాడా! థియేటర్‌కు వెళ్ళాలనే ప్రసంగం వచ్చింది. ఇలాంటి సమయంలో నువ్వువచ్చిపడేసరికి అది అడుగునపడింది. ఆతడిమీద అంత ఉపోద్ఘాతం చదివితే కోపం తెచ్చుకోవటమేగా!" అన్నాడు.

"నిజమే! నిజమే! థియేటర్—ఎక్కడికి వెళ్లటం? నేను మీ అవ్యక్తతను ఆనందించేస్థితిలో లేను. ఆ మంచిమాటే, ఇరవైరూపాయలు ఇచ్చారు కిమా! అందులో ఖర్చుఅయినది—"

"డామ్—నీ ఖర్చా నువ్వూ! ఏమనుకుంటున్నావునువ్వు? రాయ్‌గారు నిన్నింత విశ్వసించకపోతాడా? పైగా నువ్వు ఆమాట ఎత్తగానే ఆయన లోపల్లోపల కోపంతెచ్చుకున్నాడు. చూశాగా! తిరిగివచ్చిందేదయినా ఉంటే ఆడ్రాయరులో పడేయ్. వచ్చిందేమీ లేకపోతే ఆప్రసక్తిలేదు. భేష్!"

ఇలాఅనేసి మిస్టర్ దాస్ తెలివికలవాడిలాగా ఇంటి యజమాని ముఖంకేసిచూసి నవ్వాడు. మిస్టర్ రాయ్ ప్రశాంతకంఠంతో "అంతకాక మరేమిటి? ఉమేష్‌దగ్గిర లెక్కతీసుకోవాలి— మీ అందరిదగ్గరాకూడా లెక్కలు తీసుకోవాలంటే—ఇంకప్రాణాలు దక్కవు. మిగిలిందా ఏమయినా?"

ఉమేశ్ "ఆ ఎక్కడనుంచి మిగులుతుంది? ఈ దానిమ్మ రూపాయిన్నర—"

అందరూ ఐక్యకంఠంతో "భేష్, భేష్! ఉండు, ఉండు. ఇప్పుడు ఏథియేటర్‌కో అదిచెప్పు. 'ఆర్ట్' థియేటరా? మినర్వాథియేటరా?" అన్నారు.

"అక్కడి అందరూ చచ్చునాటకసంఘానికిచెందినవారు. వెడితే 'నాట్యమందిరానికే' సరికొత్తదవటంవల్ల జోరుగా సాగుతోంది"

"కాని అక్కడ ఒక్క బహాదుర్‌తప్ప ఇంక యాక్టర్లు ఎవరూ లేరు."

"ఎక్కడమాత్రం ఎవరున్నారు! ఎక్కడకువెళ్ళినా అంతే! ఇక్కడకు వెడితే కాస్త మనస్సుకు హాయిగాఅన్నా ఉంటుంది. మరోచోటుకయితే ఏదో కాళ్ళూ చేతులూ కట్టేసినట్లుంటాయి"

"ఎంతఅవుతుంది?" అన్నాడు శోకభావంతో చంద్రబాబు.

"ఎంతఅవటమేమిటి—చూడరాదూ, రానూ పోనూ టాక్సీ—"

"అరేబాబూ! ఇంత లెక్క ఎవరేస్తారు? ఇవ్వరాదూ ఒక వందరూపాయలనోటు! అంతకన్న తక్కువలో దర్జాగా థియేటరుచూడటం కుదరదు. కాస్త త్యాగాలన్నా దేనికయినా మా స్వంతమే వాడుకుంటాం. ఏమంటారు?"

డబ్బు ఇచ్చేసి, నవ్వుముఖంతో అందరిదగ్గరా శెలవు తీసుకుంటున్నట్టు నమస్కరించి, చంద్రబాబు మెల్లిగా నిశీథ్ దగ్గిరకువచ్చి "ఎలాఉంది?" అని అడిగాడు.

ఆ మాటకు సమాధానం చెప్పకుండానే నిశీథ్ "ఈ ఇంటికి యజమాని అంటూ ఎప్పుడూ ఎవ్వరూ లేనేలేరా?" అంటూ ప్రారంభించాడు.

"ఎందుకో చెప్పు?"

"అలాఅయితే ఇలాంటి దొంగముఠా ఇలా ఆశ్రయాన్ని పొందుతుందా?"

చంద్రబాబు నవ్వుతూ "నువ్వు పొరపాటుగా ఆలోచించకు నిశీథ్! వాళ్లు నా స్నేహితులు" అన్నాడు.

నిశీథ్ కొంచెం ఉద్రిక్తుడై "వీళ్ళు స్నేహితులైతే—ఇహ మరి శత్రువులెవరవుతారో అది నేను తెలుసుకోవటం అవసరం" అన్నాడు.

చంద్రబాబు మళ్లీ ఒకసారి ప్రశాంతంగా నవ్వి, మధురస్వరంతో "నువ్వు పొరపాటు పడుతున్నావు నిశీథ్! నేను నీకు ముందేచెప్పా మిత్రబృందం గద్దల్లాగా నన్ను తన్నేసి ఏదైనా తీసుకుపోదామని మిషతో నా చుట్టూ తిరుగుతూ ఉంటారని! వాళ్లలో కొందరు వీళ్ళు!" అన్నాడు.

"ఇంట్లో గృహిణిఉంటే వీధిలోనుంచే వీరు వెనక్కితిరిగి పోవాల్సి వచ్చేది. ఇంత—"

"నాకయినా ఒక ప్రాపకం కావాలిగా బాబూ!"

"దీన్ని ప్రాపకం అంటారా మీరు?"

"అర్థమైంది. మీరు అయితే" అని మిసెస్ రాజన్ లేచి నిలబడిన చేతి గాజుల శబ్దంలో మునిగిపోయాడు. ఇలాటి కనిపెట్టుకుని ఒక్కసారి మా ఇంటికి. ఆడవాళ్ళు చాలు, గృహిణులు, సహచారిణి ఇలా విశేషణాలెన్ని ప్రయోగించినా అలక్షణాలున్న స్త్రీకి అలా ఉపయోగపడేందుకు గుణాలు లేవు. కాని స్త్రీని సంతోషపెట్టటం అనే వస్తువుతో సమానమైన దృశ్యవస్తువు ఈ పృథ్విలో లేదు. దానికి ప్రత్యక్షప్రమాణంగానే ఈ బూటకపు నాటకం జరిగింది. ఒక్క నిముషం పొరపాటుతో పన్నెండు సంవత్సరాలనుంచీ నెలకొన్న సంసారాన్ని సులభంగా వదిలేసి పరపురుషుని సంరక్షణలో ఉండటానికి కూడా ఆమె ఏమాత్రం వెనుకాడలేదు.

నిక్ ఒక్కొక్క విషయాన్నే ఆలోచించి చూసి "ఇలాగే జరిగినట్లయితే పొరపాటుకే ప్రాధాన్యం ఎక్కడుంది ఈ విషయంలో" అన్నాడు.

చంద్రరావు విస్మయవ్యాకులమైన నేత్రాలను పైకెత్తి "ఏమిటంటావు నువ్వు నిక్! కళ్ళారా చూసిన దృష్టాంతం పొరపాటా?" అని కాస్సేపు మాట్లాడకుండా ఊరుకుని "సాంసారిక విషయాలను ప్రస్తావించుకుని నీతో ఇవాళ ఇంతసేపు చర్చించటం మంచిదని ఎందుకనిపించిందో! బహుశా అది నా దౌర్బల్యం అయి ఉండవచ్చు. కాని, బహుశా దీనివల్ల నువ్వు బాగా కోపం తెచ్చుకుని ఉండవచ్చు. హృదయంలేని రాక్షసుడితో సరిపోల్చటానికి అసహ్యదృష్టితో చూడాలని వాంఛిస్తున్నావు నన్ను; కాని ఒక్కసంగతి మాత్రము ముందే చెప్పి ఉంచుతున్నా. నువ్వేకనుక ఆనాటి నా స్థితిలో పడి ఉన్నట్లయితే, సరిగ్గా నాలాగానే విశ్వసించగలిగేవాడివి" అన్నాడు.

నిక్ ఆమాటలన్నీ విన్నాడు ఓపికగా. మాటల మధ్యలో ప్రతివాక్యం ఏమీ లేవనెత్తలేదు. తర్వాత స్నిగ్ధకంఠంతో—"మీరు ఏమాలోచించిందీ బహుశా నేను చెప్పగలను. నే చెప్పేదాన్నికూడా వీలయితే అంగీకరించండి. ప్రత్యక్షప్రమాణం చాలా సందర్భాలలో భ్రమాత్మకం అవటం కూడాకద్దు. నేను స్వయంగా ఎరుగుదును. ప్రమాణంకూడా చూపించగలను. జీవితంలో ఇలాంటిసంఘటన ఒకటి జరిగింది. ప్రత్యక్షంగా జరిగినదే అయినా స్వప్నంలాగా మిథ్యాత్మకమైనది. భర్త ఆ రాత్రిపూట పరస్త్రీతో ఏకాంతంగా మాట్లాడటంచూసి భార్య ఎంత ఉత్తేజితురాలవుతుందో అంతా అయింది—కాని నిజానికి ఆ సంభాషణ రహస్యాలేం కావు.

చంద్రబాబు నవ్వుతో ఆకాశాన్ని ఎగాదిగాలని చూస్తూ "నీవేమయితే నాస్వప్నం అనే నిత్య. ఆమెకూడా అనిత్యనే ఆశ్రయించి సాధిస్తున్నది; నన్ను వంచించటమే ఆమె ఉద్దేశ్యం."

"అయి ఉండొచ్చు. కాని నేను దాన్ని ఒప్పుకోను. నేను నా ఈ అర చేతులకన్నకూడా ఆమెనే ఎక్కువ విశ్వసిస్తున్నా. ఏమయినా కానీండి ఈ విషయాన్ని ఒకసారి పర్యాలోచన చేసి చూడండి. త్యాగమే జీవితమె. ఆలోచనారహితమైన సంఘటనవల్ల కొంచెం గాబరాపడి ఉండవచ్చు, అందువల్ల ఆమె పరుగెత్తుకువచ్చి తన హక్కులను గుర్తించి, వాటిని సాధించి తీసుకున్నంత మాత్రాన అంత ఇదేమీలేదు. అయినా పొరబాటే జరిగిపోయింది. చాలా రోజులు పశ్చాత్తాపంలో గడుపుతూ, ఇతరులజీవితాలకి సంజాయిషీ ఇవ్వవలసిన బాధ్యత వహించటంవల్ల మీ పరువు ప్రతిష్ఠలు ఎక్కువకావని నేను స్పష్టంగా వ్రాసివ్వగలను. బహుశా ఈ నా నిశ్చయంతోపాటు అయినా ఆలోచించి చూడండి; ఆలా చెయ్యగలిగితే ఈ స్నేహితులను విడిచిపెట్టగలను."

చంద్రబాబు ఆలోచనా పూర్వకంగా "సరే, ఆలోచించిచూస్తాను. కాని వీరిని వదిలిపెట్టడం సంగతి ఎత్తకు. వీళ్లల్లో అందరూ భిక్షకులే. ఈ ఉమేష్ పాపం ఒకరిమీద ఆధారపడవాడే. తనకు వచ్చే కొద్ది ఆదాయంవల్ల భుక్తి కూడా గడవదు. పైగా బోలెడంత డబ్బున్నవాడిని నేను. ఈ డబ్బంతా ఏంచేస్తాను?" అన్నాడు.

నిరీష్ చేతులు జోడించి "పేదవాళ్ళనేభావంతో ఇస్తున్నట్లయితే ఇవ్వండి. కాని మోసానికిమాత్రం చోటివ్వకండి. దానివల్ల వాళ్ళకూ మీకూ, లోకులకూ అందరికీ నష్టమే. నైతికదృష్టితో కనుక చూస్తే ఈ దగుల్బాజీలకు చోటివ్వటంవల్ల మీరుకూడా అందులో భాగస్వాములైనట్లే" అన్నాడు.

"కోపపడకు నిరీష్; సరే, ఆలోచించి చూస్తా"

"అలాగే చూడనుగాని. స్పష్టంగా ప్రతినెలా కొంతడబ్బు సహాయం చెయ్యగలిగితే చెయ్యండి. దానివల్ల వాళ్ల అతిశయం అణిగి వస్తుందేమో అంటేమాత్రం ఒప్పిస్త."

23

ఆరోజున చంద్రకాంత్ బాబు తిరిగివచ్చి "ఇవాళ ఊళ్ళో ఓ పెద్ద పుకారు వ్యాపించింది. కార్మికసంఘనాయకుణ్ణి ఎవరో ఖూనీ చేశారట! దాని మూలంగా ఆసంఘీయులలో తీవ్రమైన సంచలనం కల్గిస్తోంది" అని చెప్పాడు నిశీథ్‌తో.

నిశీథ్ కాస్సేపు డాక్టరుగారి ముఖంకేసి రెప్పవాల్చకుండా చూస్తూ ఊరుకుని "ఆసంగతి స్పష్టంగా తెలుసుకున్నారా వారు?" అని ప్రశ్నించి; "సేవయే వారి పరమధర్మం, పరోపకారమే వారిజీవనవ్రతం; అలాంటివారిలో ఈనిరాధారమైన ఉత్తేజనం మంచిది కాదు"అన్నాడు.

ఆసంఘంలో అందరిఉద్దేశాన్ని తానుస్పష్టంగా తెలుసుకునిరాలేదు. అందుకనే ఈవిషయాన్ని విశ్వసించలేదని తెలియచేశాడు. ఇలాంటి సంఘాల వల్ల పనికన్నా, పనిజరగక పోవటానికే ఎక్కువఅవకాశం ఉండటంలో ఏమాత్రంసందేహంలేదు. ఎవరికివారు విడివిడిగా పనిచేయటమే అన్నిటికన్నా ఉత్తమపద్ధతి అని ఆయనఉద్దేశ్యం.

దానికిసమాధానంగా నిశీథ్ చెప్పినదానిలోని సారాంశంఇది. ఎవరైనా ఒక కార్యాన్ని సాధించారంటే, దాన్నిపదికాలాలపాటు నిలిచేట్లుచేయటానికి సంఘాన్ని స్థాపించాల్సిన అవసరంఉంటుంది. దేశంలోకొందరు ఉత్తములైనత్యాగధనులు ఒకచోట సమావేశం కాకపోతే ఏపనికీ ప్రాణప్రతిష్ట జరగదు. వ్యక్తి విశేషంయొక్క పట్టుదలఒక్కటే గొప్పకార్యాన్ని స్వతంత్రంగా నిర్వహించటంలో సామర్థ్యంలేనిదౌతుంది. ప్రత్యక్షప్రమాణాలు కావాలంటే అమెరికన్ రిపబ్లిక్, ఫ్రెంచిరివల్యూషన్ ఇలాంటివెన్నయినా ఉన్నాయి.

చంద్రబాబు వివాదంపెట్టుకుకూర్చున్నాడు. "కానివ్యక్తిత్వవిహీనమైన ఏసంస్థాపనఅయినా అసలుఅసంభవం. ఒక వ్యక్తియొక్క ఔదార్యంవల్లయే విశేషత్వంఅయితే ఆదర్శవంతంగా అందరిమీదా తనప్రభావాన్ని ప్రసరింప చేస్తుందో, ఆమోహం, సూదంటురాయిలాగా అందరిహృదయాలనీ ఆకర్షించి ఏకస్థంచేయటానికి సమర్థత కలదవుతుంది. లేకపోతే వెయ్యిమంది తలలు పగల కొట్టుకున్నా సంఘంతాలూకు కార్యకారిత్వం రవంతయినా అభివృద్ధి పొందజాలదు. దీనికి దృష్టాంతాలకోసం ఇతరదేశాల్లోని వెతకనవసరంలేదు. స్వదేశంలోనే వేలకువేలు దృష్టాంతాలున్నాయి. పూర్వులసంగతి వదిలేస్తున్నా;

సి. ఆర్. దాస్ సంగతే చెపుతున్నా, అంతగొప్ప వ్యక్తిత్వం ఉన్నది కనుకనే దేశవ్యాప్తమైన ఒక ఉద్యమాన్ని నిర్మించగలిగాడు. లేకపోతే అతన్నొక్కణ్ణీ మినహాయిస్తే దేశంలో చాలమంది ఉన్నారుగా!—కాని కార్యసాధన విషయంలో ఏదీ ఆ ఉద్దీపన?"

"కాని ఆయన నాయకత్వం వహించి ముందున్నాడు. ఆయన్ని అనుసరించటానికి వెనుక ఒక మహాసమూహం తయారు కాకపోయినట్లయితే ఈనాటివరకూ ఆయన స్థానం కౌన్సిల్ పదవీమర్యాదతోనే ఉండేది. ఆయన్ని ఇంతగొప్పవాడినిగా అందరూ గుర్తించగలిగేవారో లేదో సందేహమే. బహుశా వ్యక్తిత్వాన్ని బట్టి ఆయన న్యాయవాదివృత్తిలో ఒకమహామహుడు అయ్యేవాడేమో, కాని ఎన్నడూ దేశవిదేశాల్లో అందరికీ ఇంతటిప్రాణప్రదుడు అవగలిగేవాడు కాడు" అని నిశీథ మెల్లగా తెలియచెయ్యటానికి ప్రయత్నించాడు.

డాక్టరు నవ్వుతూ "అక్కడే ఆయన వ్యక్తిత్వం ఉన్నదనేది నేను. త్యాగమహిమ తేజోవంతంగా వెనుకనుండి ఆయన్ని ఎంత ప్రతిభావంతుణ్ణి చేసిందో – ఆ ప్రతిభముందర – కేవలం భారతదేశమే అన్నమాటేమిటి జగత్తు కూడా శిరస్సు వంచాల్సిందే" అన్నాడు.

"ఆయనకు సన్మానం ఆయన దేశీయులు అందుకే చేశారనుకుంటా–"

"మృతదేహం వెనుక నడిచా – ఇదేనా నువ్వు చెప్పతలచుకున్నది? కాని నేను దానిని గౌరవం అనను; అగౌరవమనే అంటాను. ఊరికే పైకి దుఃఖాన్ని వెలిబుచ్చకూడదు – అందువల్ల పైగా ఆయన్ని దూరంగా తోసి వదిలేసినట్లవుతుంది. చప్పున ఆయన్ని మరచిపోవాల్సిన అవసరం ఎవరికయితే కలిగిందో వారే ఒక్క క్షణం డంబాలుకొట్టి తామే ఆయనకెంత హితైషులమయినదీ కనపరచుకున్నారు. బుద్ధిమంతులైనవారు – ఆ బలహీనమైన విషయాన్ని ఆధారంగా చేసుకుని, హితైషులంటూ ఎన్నడూ లేరు, సరికదా వారు విద్వేషులనికూడా స్పష్టపరిచారు. ఎంతమంది జనమైతే ఆయనవెంట పరుగెత్తారో, వారికే డబ్బూ దస్త్రం సమకూడినట్లయితే మహాత్ముల వాగ్దానానికీనాడు ఇంత ఇంత అవమానం జరిగేది కాదు. మృతుని సద్గుణాలూ నాలోకి తెచ్చుకొని నేనెప్పుడయితే ఆయన్ని అనగలుగుతానో దాన్నే దుఃఖాన్ని వెలిబుచ్చటం అంటాను నేను. ఆయన త్యాగమూ, ఆయన కార్యసాధనా మూర్తీభవించి అందుకు ప్రత్యేక సంఘాలు ఏర్పడాలి: అహరహమూ మన

స్వతహ దుఃఖం కలిగినప్పుడే ఆయన నాకెంత ఆప్తుడుగా ఉండేవాడో లోకానికి తెలియచేయగలుగుతాను. లేకపోతే కేవలం కళ్లెంట నీళ్లు తెప్పించుకోవటం అనవసరం."

నిశీథ్ స్థిరంగా కూర్చుని వింటున్నవాడల్లా హఠాత్తుగా నిట్టూర్పు విడిచి "మీలాగా తెలుసుకోగలిగిన వారెంతమంది లోకంలో? కేవలం మనస్సులో ఆ భావానికి హృదయంలో స్థానం కల్పించుకోటానికి, ఎంత ఇదయినా ఎంతో సాధన అవసరం. అపరాధం అనుకుంటారేమో! అయినా చెప్పవలసిన బాధ్యత ఉందినాకు. ఈనాడు గృహిణిని వీరలా వదులుకోకపోయినట్లయితే, మీరైనా తెలుసుకునేవారా లేదా అన్నది సందేహమే. కేవలం అది తెలుసుకోవటానికే అయినా ఆదెబ్బ అనుభవము అయ్యుండాలేమో? లేకపోతే ఎలాగ్రహించగలిగేవారు?" అన్నాడు.

చంద్రబాబు ముఖంలోకి చిరునవ్వు తెచ్చుకుని, "ఆలోచనీయాంశమే నిజమే! గోశాలలో క్రీస్తు పుట్టుకను గ్రహించటానికి ఎంతమందికి అవకాశం కలిగింది? మన శ్రీకృష్ణుడు గొల్లపిల్లవాన్న సంగతి అందరూ ఎరుగుదురు. అల్లరి ఎదురుగా తీసుకువచ్చి నిలబెట్టటానికి ఎన్ని వేల హృదయమందిరాల్లో దీపాలు వెలగవలసి వచ్చాయి? ఫ్రెంచిదేశపు నెపోలియన్, యునైటెడ్ స్టేట్స్ నాయకుడు వాషింగ్టన్ సభ్యుల కరతాళ ధ్వనుల సాహాయ్యంతో తమ పదవిని కొనుక్కోవాల్సి వచ్చింది? ఇంకేమీ కాదు, ఒక్కటే సత్యమే. మనుష్యుడనేవాడు తన కాళ్ళమీద తాను నిలబడవలసిన అవసరముంటే, స్వశక్తిత్వాన్నే పోగొట్టుకుంటేనే సార్థకమవుతాడు. దానితోపాటు త్యాగంకూడా ఉండాలి— లోకాన్ని వంచించటానికి త్రాసు వేసుకుని దొంగవేషం వేసుకునటం కాదు. సంపూర్ణమైన త్యాగం కావాలి. అప్పుడు సంసారం ఎదుట నుంచుని గొంతు చించుకోవాల్సిన అవసరంలేదు. స్వేచ్ఛావాయువుల్లో పుష్పాల వాసనలాగా లోకమంతటా తానే కీర్తిగంధాన్ని వ్యాపింపచేసుకోగలదు" అన్నాడు.

నిశీథ్ ఈసారి చిరునవ్వు నవ్వుతూ, "మీ దృష్టిలో త్యాగానికేదో—"

ఇంతలో ఫోన్ మోగింది. చదువుతున్న పుస్తకాన్ని అసంపూర్ణంగా వదిలేసి, చంద్రబాబు గదిలో ఫోను దగ్గరకు వెళ్ళాడు. తర్వాత తిరిగొచ్చి వస్తూనే హఠాత్తుగా నవ్వుతూ "నీకు సమాధానం దొరికింది ఇస్తాను నిశీథ్! 'గ్రాంట్ కార్డ్' వచ్చింది. ప్రమోషనుకైన వార్త. దాన్ని వదిలిపెడితే ఎలాం

టివో చూశావా?" అని నవ్వుతూ బైటికి వెళ్ళిపోయేడు. మరుక్షణంలోనే మోటారు హారన్ధ్వని ఆయన ఇంట్లోంచి వెళ్ళిపోయినసంగతిని సూచించింది.

కొన్నిగంటలు గడిచాక చంద్రబాబు భార్యతోసహా ఇంటికివచ్చి, "ఇదిగో బాబూ, నువ్వు అడిగినదానికి సమాధానం. ఏమయితేనేం, గీత మంత్రం నేర్చుకున్నావు నువ్వు! ఇది నీ స్వాతంత్ర్యం కాకుండా సభలది అని అన్నా దాన్ని నేను అంగీకరించితీరాలి. చూస్తున్నావుగా__ఛీ! అదేమిటి? అతడిముందర అంత సిగ్గెందుకు? అతను మనింట్లో పిల్లవాడిలాంటి వాడు. ఇదిగో తీసుకో_నీ వంటఇంటితాళాలు ఆ డ్రాయరులో ఉన్నాయనుకుంటూ. ఇకనుంచి నిజంగానే దౌర్భాగ్యులకు ఈ ఇంట్లో గ్రాసం లభించదు. చప్పున ఒక కాగితం, పెన్సిలూ తీసుకో నిశీథ్, వాటిలో ఎవరికి ఎంతఇచ్చినా, మోసానికిమాత్రం తావుఇవ్వటానికి వీల్లేదు. యథాప్రకారంగా మర్యాదగానే చూస్తూఉండేవచ్చు—ఏమంటావు నిశీథ్? ఆఁ. దానికేంగాని ఇవాళకొంత చెయ్యకపోతే వీల్లేదు" అన్నాడు.

నిశీథ్ చటుక్కున లేచినిలబడి, "నమస్తే, నేను వెళుతున్నాను" అన్నాడు.

"వెళుతున్నావా! అదేమిటి? ఆమాటకు అర్థం? ఎవరైనా నిన్ను ఏమైనా అవమానంగా మాట్లాడారా? ఎవరు—"

నిశీథ్ ఆమాటకు అడ్డువచ్చి "ఎందుకంత కంగారు పడతారు! మీ ఇంట్లో ఈ ఒక్కరోజులో నేను పొందిన ఆదరానురాగాలు, నాఇంట్లో పొందిన వాటికన్న విలువైనవి; అయినా ఇంక ఉండలేను నేను. కార్యభారం నన్ను బైటికి రమ్మని పిలుస్తోంది. ఇన్నాళ్ళూ స్వతంత్ర్యప్రదేశంగాఉన్న మీ ఇల్లు నేను ఉండటానికి కారణమయింది. కాకపోతే కార్మికసంఘస్థాపకుడు నిశీథ్‌మహారాజులాంటి జల్సాలలోపడి రోజులు గడిపేటంత గొప్పవాడు కాను" అన్నాడు.

"నువ్వు, నువ్వా!"

"ఆఁ. నేనే. మహాసంఘం నేను లేకపోవటంమూలంగా ఎంత అవమానాన్ని సహిస్తున్నదో మీరే వచ్చి చెప్పారుగా? నేను లేకపోతే వాళ్ళను వెక్కి తిట్టగలిగినవాళ్ళెవరూ లేరు ఇక్కడ. అందుకనే వెళుతున్నా, నమస్తే!"

16

"కాదు, కాదు, నమస్కారాలు కాదు. రేపు లేదు ఎల్లుండి మా అమ్మాయి పెళ్ళి. నువ్వు లేకపోతే ఇక్కడ చేసేదెవరు? చూసేవెవరు?"

నిశీథ్ నవ్వాడు. కాని ఆ ప్రౌఢవయస్కుని మెత్తని మనస్సుకు బాధ కలిగించలేకపోయాడు. "వ్యక్తిత్వాన్ని ప్రకాశింపచెయ్యటానికి, ఇంత సదవకాశాన్ని జారవిడుచుకోలేను నేను. అంచేత నన్ను వెళ్ళనీయండి. ఈ రెండు రోజులూ ఎప్పుడెక్కడుంటానో చెప్పలేను. అయినా అవకాశం లభిస్తే పెళ్ళిరోజున ఏదో ఒక సమయానికి రాగలనని చెప్పటానికి ఒప్పుకుంటున్నాను. ఈమె నా అమ్మాయి అనుకుంటాను. నీ భర్తకు ప్రాణప్రియురాలివి కావాలని ఆశీర్వదిస్తున్నాను చెల్లీ! త్యాగులైన సంతానానికి జననివి కావాలనే కాంక్ష ఒక్కరోజుకూడా నిన్ను వీడిపోకుండా ఉండాలి. నువ్వు—"

"నేను వుంటాను"

నిశీథ్ స్నేహపూర్వకంగా నవ్వి అతణ్ణి పట్టుకుని దగ్గరకు తీసుకున్నాడు. మరుక్షణంలోనే ఏదో జ్ఞాపకం రావటంవల్ల చటుక్కున వణకిపోతూ "అయితే వస్తానిహ. నమస్తే" అన్నాడు.

చంద్రబాబు చటుక్కున అతడిచెయ్యి గట్టిగా పట్టుకుని—"నిన్ను ఈ చిక్కులోకి లాగటం లేదు, ఆనాడు నువ్వు ఆ స్త్రీతో మాట్లాడినదానికి దీనికీ సంబంధం లేదుకదా నిశీథ్?" అన్నాడు.

"ఈమాట ఎందుకు అడుగుతున్నారు?"

"ఏంలేదు. జ్ఞాపకంవచ్చిందికనుక అడుగుతున్నాను"

"ఏ కారణంవల్ల నయితేనేం కాని, నేను చెప్పేసమాధానం కూడా వినండి. నిశ్చయమైనదాన్ని పోగొట్టుకున్నానని చెప్పి అనిశ్చయాన్ని రెండు చేతులతోనూ తీసుకోవాలని జపంచేస్తూ కూర్చునే స్వభావం కాదు నాది. వెళుతున్నాను, నమస్తే! లేదు లేదు, జ్ఞాపకం చెయ్యనక్కర లేదు. పెళ్ళిరోజున వస్తానేను. నమస్తే!" అన్నాడు నిశీథ్.

24

వెలుతురు వెనుక దాక్కునే చీకటిలాగా మాధవి కూడా వివాహోత్సవానికివచ్చి హాజరయింది. ఆమె మనస్సులోని వ్యధను గ్రహించిన ధీర_ఈ ఆనంద సాగరంలోకి వచ్చిపడ్డానికి ఆమెను అభ్యంతరపెట్టినా రాయ్ గృహిణి స్నేహపాశం ఆమెను ఇంట్లో మూలకూర్చుని ఉండనీయలేదు; లాక్కుని తీసుకువెళ్ళింది. చంద్రబాబు మొదట అభ్యర్థనావాక్యాల్లోనే "ఇవాళ నస్టీ_గిస్టీ ఏమున్నా ఉండేట్లయితే దాన్ని మరో రోజుకు వాయిదా వెయ్యి. నీ కఠినశాసనంలో తలమీది బరువు దించేసుకుంటే కాని ప్రస్తుతం ఏమీ చెయ్యలేను" అని అభ్యర్థించాడు.

రాయ్ గృహిణి కఠినశాసనంతో ఈయన అవ్యక్తతను ఆక్షేపించుమని చెప్పింది; బాలక స్వభావంకల చంద్రబాబు మృదువైన హాస్యధోరణితో "ఆమె మా శుభకు అక్కకదూ! కుమార్తె దగ్గర హృదయంమీది బరువు కాస్సేపు లేక చేసుకోకపోతే, రోజంతా ఉపవాసముండిన శ్రీమతు ఎలా తట్టుకోవడం చెప్పు? విన్నావా అమ్మాయ్! ఆఁ. అల్లుడి చిరునామా ఏమో చెప్పు అమ్మా! ఆయన సంగతి గురుకు రాకపోయింది. చివరకు శిష్టుడులేని యజ్ఞం అవుతుందేమో! — బాప్ రే! ఈ ఇబ్బందికి అడ్డు పడేదెవరు?" అన్నాడు.

చటుక్కున ఆ ప్రసంగాన్ని ఆపివేయాలనే ఉద్దేశ్యంతో. మాధవి "సామానుల గది తాళాలు ఎవరికిచ్చావు అమ్మా! నేను అక్కడే కూర్చుని ఉండాలికదా! _ రా అమ్మా శుభా! ముఖం అంతా ఇలా చేసుకు కూర్చున్నావేం? పద అమ్మా! పద. అక్కడ ప్రయత్నాలన్నీ పూర్తిచెయ్యాలి ముందు. పాపం చిన్నబిడ్డ! ఎంతని ఓర్చుకుంటుంది? ఉండు! బట్టలు మార్చుకుని వస్తా" అని చంచలగమనంతో లోపలికి వెళ్ళింది.

ధీరచెప్పగా తాను విన్నసంగతంతా అనుపూర్వకంగా భర్తకు వినిపించింది విమల. "వీళ్ళిద్దరి మనస్సులూ కలపటంఅనేది మీరూ నేనూ చెయ్యాలి. నాబిడ్డ

అభిమానవంతురాలు. ఆపెద్దమనిషిబిడ్డమాత్రం ఎలాంటివాడని! పిల్లవాడు పుట్టాడన్నసంగతికూడా తెలుసుకుని కళ్ళారా చూస్తాడు!"

చంద్రబాబు ఆలోచనాపూర్వకంగా! "నిశీథ్! ఎవరీనిశీథ్!—నా నిశీథ్ కాదుకదా!" అన్నాడు.

"ఏంతెలుసు? నాకూ అదేసందేహం వచ్చింది. సరే, రానీండి. పిలుస్తాను మిమ్మల్నీఅప్పుడు. చాటునుంచుని చూడండి. ఒకవేళ అతడేఅయితే_అడ్డుపెట్టవచ్చు. మీఅదృష్టంమంచిదయితే ఇద్దరు అల్లుళ్ళకూ స్వాగతమీయవచ్చు"

"అసలు అగ్నిహోత్రుడిలాగా ఉద్రేకస్వభావంకల అతడు వస్తాడా"

"కాని అతడువస్తాడని నాగట్టినమ్మకం. ఒకవేళరాకపోతే యథార్థమనే వస్తువు ఈప్రపంచంనుంచి లుప్తమైపోయిందనే చెప్పవచ్చు. నేనుగ్రహించాను గృహిణీ! అచ్చగా బంగారంలాంటివాడు, పాపమనేది ఏకోశానా లేదతడిలో"

తర్వాత బైటనుంచివచ్చిన బంధువులను సాదరంగా అభ్యర్థనచేసి ఒక్కరోజులో ఆంతరంగికులనుగా చేసుకునే హడావుడిలో ఈసంగతి ఇద్దరూ మరచిపోయారు. ఒక్క వ్యక్తి మాత్రం మరచిపోలేదు. ఎన్నిపనుల్లోఉన్నా ఆవేదన మూర్తీభవించి అంతరాంతరాలలో అభియోగాన్ని వ్యక్తపరచింది. ఇంత ఆనందకలరవమూ, హృదయాలను ఏకస్థంచేసే ఇంతటిఉల్లాసోన్మత్తతా ఒక్క వ్యక్తికిమాత్రం వృథాగాతోస్తున్నాయి.

నిర్ణీతలగ్నానికి చాలాముందుగానే వచ్చాడు మనీష్. అతడి ఈ సంసారమార్గ ప్రవేశానికిముందు—భవిష్యత్తులో సాక్ష్యస్వరూపుల హాజరు పట్టికలో వారు చాలామంది ఇవాళ అతడివెంట వచ్చారు. అందరి ఉద్దేశ్యాల్లోనూ ఇవాళితడు సుందరుడూ_సాటిలేనివాడు—కనుకనే ఏరిఏరి వరుడని నామకరణం చేశారతడికి. ఈసుందరత్వం దేనికోసమో_అది మాత్రం ఎవరూ చెప్పలేరు. ఈ నాడు సుందరులలో తమను పోగొట్టుకోవాలనే కోరికే అతణ్ని సుందరునిగా చేసిందని_మగవాళ్ళను అడిగి తెలుసుకున్నాను. మా స్వజాతి తాలూకు సమస్తమైన తృప్తికీ హేతుభూతమైన ప్రతిజ్ఞను తీసుకుని నుంచున్నప్పుడు అతడికి సుందరుడని పేరు పెట్టక ఏంచేస్తాం_అని ఆడవాళ్ళనోట వెంట విన్నాను. బ్రహ్మచారుల గుంపులోంచి దారితప్పిన మనిషిని మా మా స్థానికి తీసుకవచ్చాంకనుక వరుడని అన్నాం_అని గృహస్థులు చెప్పగా తెలుసుకున్నాను. భావుకుల భావోద్రేకంలో—నూత్నదంపతుల సమాగమంలోని

నూత్నమైన ప్రేమచేష్టలెంత సుందరమైనవో నాటితో సమానమైనవని ప్రపంచంలో ఇంకేమీ లేవు—అన్న సంగతి బైటపడింది. ఇహ త్యాగుల ముఖతః—ఇలా సర్వస్వమూ వదలుకుని, ఇతరులకు తాను లోబడిపోవటం ప్రపంచంలో ఎక్కడా చూడలేను, అందుచేత ఇది తప్ప అతడికేం పేరుపెట్టాలో ఎంత ఆలోచించినా దొరకటంలేదు—అని విన్నాను.

మంత్రాలవల్ల ఏర్పడే బంధనంకన్న మనస్సులకేర్పడే బంధనం ఎక్కువ దృఢమయినది; అయితే దాన్నే యథార్థంగా వివాహమని అనాలి. అయినా ఇన్నాళ్ళూ ఉభయులూ పరస్పరం నిస్సంకోచంగా ఆత్మీయులమే అని అనుకున్నారు. బంధనరహితంగా కలుసుకోవటం గౌరవంగా భావించేవారు ఏమంటారో తెలియదు—అయినా ఈసంగతిమాత్రం చెప్పగలను:

స్త్రీపురుషులు ఎంత సన్నిహితులైనా కానీ, హృదయవికాసం ఎంతైనా ఏకముఖం కానీ, సమాజ బంధనలవల్ల కలిగేత్యాగం ఏదైతేఉందో దాని అవధిలో నివసించటానికి వీల్లేనప్పుడు మనస్సులో రహస్యంగా ఎంతటి పరభావంకలిగినా కలగనీగాక—దేవుళ్లకూడా ఇంత నిర్భరత రానేరాదు.

అన్నిపనులూ సక్రమంగా జరిగిపోయాక విజయలక్ష్మిని జౌదల ధరించి విశ్రాంతికోసమని మనీష్ లేవగానే సరీగ్గా సమయానికి నిశీథ్ తుఫానులా రివ్వునవచ్చి "ఇదిగో సరీగ్గా సమయానికే వచ్చానయితే; ఏకీ మనీష్! ఓ, నువ్వే—సుఖవంతుడివి కావాలి అని ఆశీర్వదిస్తున్నాను!" అని మరుక్షణంలోనే వెళ్ళిపోదామని వెనక్కు తిరిగాడు.

చంద్రబాబు అతడి చేతిని గట్టిగాపట్టుకుని, "ఇప్పుడు వెళ్ళటానికి వీల్లేదు నిశీథ్—" అన్నాడు.

నిశీథ్ ఖంగారుపడుతూ—"కాని సత్యాన్ని నిలబెట్టటానికే నేను ఈ రావటం; లేకపోతే—విడిచిపెట్టండి. ఇప్పుడే వెంటనే తిరిగివస్తానని ప్రతిజ్ఞ తీసుకుని వచ్చాను నేను. బైట పోలీసులు నుంచుని ఉన్నారు. ఒక పెద్ద అపరాధంలో దోషిని నేనుఇప్పుడు. బహుశా జైలో, లేదా ద్వీపాంతరమో ఏదైనాకాని ఒక ఆహ్వానం నన్ను ఇప్పుడు ఆహ్వానిస్తోంది. ఎంతో ప్రశాంతంగానే ఆ ఆహ్వానానికి సమాధానం ఇవ్వటానికి వెడుతున్నాను. ధన్యవాదాలు భగవంతుడికి! ఆ వెళ్లటానికి అడ్డుపడి నుంచునేవారు ఎవ్వరూ లేరు నాకిప్పుడు" అని సమాధానం ఇచ్చాడు.

"నేను ఉన్నాను" అన్న కంఠస్వరానికి వెనక్కి తిరిగి చూశాడు సిక్. తర్వాత ఉన్మత్తుడిలాగా కేకలువేస్తూ "నువ్వు. నువ్వా, మార్గరీ!" అన్నాడు.

"ఆఁ నేనే. క్షమించండి నన్ను"

"ఏమిటేమిటి! మళ్లీ ఇంకోసారి అను"

"ఒక్కసారి కాదు. వందసార్లు అంటాను. మీరు క్షమించండి నన్ను!"

"నిజంగానే అంటున్నావా మార్గరీ? కాదు. అలా జరగటానికి వీల్లేదు. క్షమ అనే మాట ఆనోటి నుంచి రావటానికి వీల్లేదు. ఆమె అభిమానిని కావచ్చు. దారుణమైన ప్రతీకారవాంఛతో ఉన్మత్తురాలై ఇల్లోంచి నన్ను వెళ్ళగొట్టింది, కాంక్షరూ—కాను, కాను. ఆమె అది ఎన్నటికీ కోరదు. ఎవరు నువ్వు?"

అయితే మీరు నన్ను ఒకవైపునుంచే చూశారన్నమాట – ఆ చూడటంలో కూడా హృదయాన్ని పెద్దరాయి చేసుకొని నాకు శిక్ష విధించాలని చూస్తున్నారు. ఇదిగో మీ పాదాలు స్పృశించి చెబుతాను. నన్ను క్షమించండి. స్త్రీ అభిమానానికి ప్రతీకారంగా అభిమానం చూపించి మీరిలా వెళ్ళిపోవద్దు"

"చాలా ఆలస్యమయింది మార్గరీ, చాలా ఆలస్యం చేశావు—లేదు లేదు నేనింతగా ఆశించలేను. కాని నువ్వు ఒకవేళ లొంగిపోతలచుకుంటే—కొన్నాళ్ళముందే ఎందుకు చెయ్యలేదు అసలు? ఇప్పుడిక గత్యంతరం లేదు. ఉపాయహస్తము నన్ను తన హృదయం మీద ఉంచుకుని తీసుకవెళ్లటానికి తొందర పడుతోంది—నేను విడిచిపెట్టినా అది విడిచిపెట్టదు. నేను వెళ్లితీరాలి. ఆఁ పదండి నేను సిద్ధంగా ఉన్నాను"

కొంతమంది సాయుధులతో ఒక యూరపియన్ వ్యక్తి గుమ్మం ముందర ఎదురుచూస్తూ ఉండటం చూసి ఆ చివరి మాట అన్నాడు. తర్వాత మెల్లిగా గుమ్మంలోంచి బైటికి వెళ్ళాడు. విమల పరుగెత్తుకుంటూ వచ్చి, "ఏమండీ! ఏమి కాబోతుందో, కొంచెం ముందుకు వెళ్ళి చూడండి. ఇవాళ్టి రోజున అవన్నాయి కంట తడిపెట్టడం చూసి సహించలేను నేను" అన్నది.

"పిచ్చితనం చూపకు గృహిణీ! నన్ను ఆలోచించనీ! ఆఁ ఏమిటన్నావ్? సహించలేవూ?—అదే—అయితే నేనేనా సహించగలిగేది?

ఈ హృదయంలో అది ఎంత గడ్డకట్టుకుపోయిందో తెలుసా? లేదు. నువ్వు అది ఎలా తెలుసుకుంటావ్? ఆగు, ఆగు. కవిశేఖర్ నాకు స్నేహితుడు. స్నేహ ధర్మం వాళ్ళ నిలబెట్టటానికి వీల్లేదన్న సంగతి నాకు తెలుసుననుకో. అయినా మాస్తాను ఏమయినా చేయగలనేమో! ఈ ఉత్సవపు రాత్రి ఏడుపులతో పూర్తి అవటమా! కాదు, కాదు. నేను అలా కానీయను. స్వాస్థ్యమయినా ఇచ్చి అతడ్ని వెనక్కు తీసుకురావటానికి ప్రయత్నిస్తాను."

చటుక్కున కుముదినీ కాంత్ పక్కగదిలోంచి, "ఆ స్వాస్థ్యంతో పాటు నేను ఇచ్చే స్వల్పాన్ని కూడా కలపటానికి ఆజ్ఞ ఇవ్వండి. పదండి నేనూ వస్తా" అన్నాడు.

శుభ పమిటిచెంగుతో వేసివున్న బ్రహ్మముడి విప్పుకుని బైటకువచ్చి "నేను కూడా" అన్నాడు మనీష్.

మాధవి అడ్డువచ్చి, "వద్దు వద్దు. మీరెవ్వరూ వెళ్ళనవసరంలేదు. పగలంతా గడిపి రాత్రిఅంతా వాసకసజ్జికనై పుష్పహారంచేత పుచ్చుకుని నేను ప్రతీక్షిస్తూ ఉండాలి. వచ్చేట్లయితే వారంతట వారే వస్తారు. — లేకపోతే తెల్లవారుఝామున కన్నీళ్ళతో ఆపూలు అన్నీ తడిసిపోయాక — మళ్ళీ జీవితంలోని చివరి వెలుగురేఖలు సన్నగిల్లకుండా వచ్చేంతవరకూ ప్రతీక్షిస్తూ నేనుండాలి. ఇదే నాకు శిక్ష. ఇదే నా అదృష్టంలో రాసిపెట్టి ఉంది. నన్ను అనుభవించనీయండి" అన్నది.

కాని ఆమె మాటలు అంతగా ఎవరి చెవినీ పడ్డట్టు కన్పించలా. ముగ్గురూ పథభ్రష్టుడైన పథికుని అన్వేషించటానికి బైటికి వచ్చేశారు.

132

సుప్రసిద్ధ బెంగాలీ నవలల అనువాదాలు

★ కృష్ణకాంత్

శ్రీ బంకించంద్ర చట్టోపాధ్యాయ్

★ ధర్మవిప్లవం

శ్రీ రమేశచంద్రదత్తు

★ ?

శ్రీ శరచ్చంద్ర చట్టోపాధ్యాయ్

★ ?

శ్రీ ప్రభాత కుమార ముఖోపాధ్యాయ్



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA130B197
పుస్తకం పేరు	ధ్రువజ్యోతి
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	133
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	munisha
పేజీలు విడదీసినది	munisha
స్కాన్ చేసినది	Hema
పరీక్ష చేసినది	HASEEMA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	GOOD